


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

ఆదివారం 30-11-2025 పేజీలు : 24


## కేజీహెచ్‌కు

➩ వరుస ప్రమాదాల కు నిలయంగా పెద్ద ఆస్పత్రి ➩ సూపరింటెండెంట్ నిర్లక్ష్యం తో రోగులు ఆందోళన ➩ తూతూ మంత్రంగా నివారణ చర్యలు ➩ తాజాగా కార్డియాలజీ విభాగంలో షార్ట్ సర్క్యూట్ ➩ చెలరేగిన మంటలు ➩ కార్డియాలజీ విభాగం నుంచి రోగుల తరలింపు ➩ తప్పిన పెద్ద ప్రమాదం!

# ప్రమాదాల గండం..!




2వ పేజీలో

## అక్రమ గోమాంసం కేసులో

# డీసీపీ దూకుడు

➢ కస్టడీలో ఉన్న మహమ్మద్ ఫర్హాన్ ను విచారించిన డిసిపి ➢ ముగిసిన మూడు రోజుల కస్టడీ ➢ విచారణలో కీలక విషయాలు వెల్లడి..! ➢ డిసిపి మణికంఠ సమగ్ర విచారణ ➢ పరారీలో ఉన్న నిందితులు కోసం వేట ➢ ఇప్పటికే యూపీ, హైదరాబాద్ వెళ్లిన ప్రత్యేక పోలీసు బృందం ➢ ఇంకా జాడలేని ఆచూకీ



3వ పేజీలో

## సర్గమ్-2025లో

# డిప్యూటీ సీఎం

● డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా 'సర్గమ్ 2025 కు హాజరు ● కార్యక్రమంలో డిప్యూటీ సీఎం తనయుడు అకీరా నందన్ సందడి



3 లో

## తుఫాన్ల సుడిగుండంలో

# ఆంధ్రప్రదేశ్

➩ మొన్న మొంతా... నేడు దిత్వా తుఫాన్

➩ దిత్వా ప్రభావంతో చలిగాలులు

వార్త 3వ పేజీలో

## క్రైం రివ్యూ లో

# సీపీ..అధికారులకు దిశ నిర్దేశం..

■ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి ■ అవినీతి పాల్పడితే ఉపేక్షించేది లేదు ■ ప్రజా సేవే మన బాధ్యత

సిపి డా.శంఖబ్రత బాగ్చి



3 లో

# మల్కాపురంలో దారుణం..!



● భార్యపై కత్తితో దాడి చేసిన భర్త ● అనుమానంతోనే దాడికి పాల్పడ్డ భర్త ●పోలీసుల అదుపులో నిందితుడు ●క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టిన సీఐ గోలాగని అప్పారావు

వార్త 6వ పేజీలో

# కేజీహెచ్ లో ప్రమాదాల గండం..!

- వరుస ఘటనల పై మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి సీరియస్
- కేజీహెచ్ యాజమాన్యం నిర్లక్ష్యం అంటూ ప్రతిపక్షాల ఎదురుదాడి

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

విశాఖ కేజీహెచ్ లో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సరే ఇక్కడ పరిస్థితులు మారడం లేదు.అన్నిటా నిర్లక్ష్యం, అలసత్వం, అవినీతి పెరిగిపోవడంతో కేజీహెచ్ కు చెడ్డ పేరు వస్తుంది. ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రధాయినిగా గుర్తింపు ఉన్న కేజీహెచ్



సమస్యలతో సతమతమవుతుంది. ఇటీవలే కేజీహెచ్ లో సుమారు 12 గంటల పాటు కరెంట్ లేక అంధకారం అలుముకోవడంతో రోగులు పలు అవస్థలు పడ్డారు. మధ్యాహ్నం విద్యుత్ నిలిచిపోతే అర్ధరాత్రికి దానిని పునరుద్ధరించడం జరిగింది.విద్యుత్తు లేని ఈ 12 గంటల పాటు కేజీహెచ్ లోని వివిధ విభాగాలలో వైద్యం తీసుకుంటున్న రోగులు చాలా ఇబ్బందులు పడ్డారు.ఇప్పుడు తాజాగా కేజీహెచ్ లో మరో ఘటన చోటు చేసుకుంది. కార్డియాలజీ డిపార్ట్మెంట్లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం తొమ్మిదిన్నర గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ జరగడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు నిర్ధారించారు.అయితే సకాలంలో స్పందించి అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో అక్కడ పరిస్థితి సద్దుమణిగింది.శనివారం ఉదయం కార్డియాలజీ బ్లాక్, కింగ్ జార్జి ఆసుపత్రి లో ఉన్న డా.యన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు ఆఫీసు రూమ్ నుండి పొగలు రావడం గమనించడం జరిగింది. వెనువెంటనే కింగ్ జార్జి ఆసుపత్రి సిబ్బంది, కార్డియాలజీ బ్లాకు నకు చేరుకుని పొగలు దట్టంగా ఉండటంతో మొదటిగా విద్యుత్ సరఫరా నిలిపి వేసి, ఈ బ్లాకు లో ఉన్న 43 మంది పేషంట్లను, కార్డియాలజీ బ్లాకు ఎదురుగా ఉన్న గైనిక్ బ్లాకు, ఫ్యామిలీ ప్లానింగ్ వార్డు, సీమాంక్ వార్డులకు తరలించడం జరిగింది.వెంటనే ఫైర్ సర్వీస్ డిపార్టుమెంట్ వారికి సమాచారం అందించారు. వెంటనే ఐదు నిమిషాలలో వారు కూడా స్పందించి అక్కడకు రావడం జరిగింది. 5-10 నిమిషాలలో సోర్సు ను గుర్తించి, అదుపు చేయడం జరిగింది. కె.జి.హెచ్ , ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించి నందు వలన పెను ప్రమాదం తప్పి, పేషంట్లు అందరూ సురక్షితంగా ఉన్నారని, ఎటువంటి ప్రాణ నష్టము లేదా కార్డియాలజీ నష్టం జరుగలేదని, సుమారు 2 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని, ప్రస్తుతం పరిస్థితి అంతా బాగుందని కే జి హెచ్ సూపరింటెండెండ్ తెలిపారు.



### పరిస్థితిని సమీక్షించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్..

సంఘటన జరిగిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సూపర్డెంట్ ను నేరుగా సంప్రదించి సంఘటనపై ఆరా తీశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా స్థానిక సిబ్బంది, కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణి తో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్డియాలజీ డిపార్ట్మెంట్లో పేషెంట్లో వేరే వార్డు తరలించారు. వార్డులో ఎవరికి ఏటువంటి ప్రమాదం జరగలేదని తెలియజేశారు.

### కేజీహెచ్ లో వరుస ఘటనలు కూటమి వైఫల్యమే – మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

ఉత్తరాంధ్ర ఆరోగ్యప్రదాయని కింగ్ జార్జ్ ఆసుపత్రిలో 12 గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉదాంతం మరిచిపోక ముందే కార్డియాలజీ విభాగంలో షార్ట్ సర్క్యూట్ అయి అగ్నిప్రమాదం జరగడం కూటమి ప్రభుత్వం వైఫల్యమేనని దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం కేజీహెచ్ కార్డియాలజీ లో జరిగిన ఘటన స్థలాన్ని దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. వైద్య సిబ్బంది రోగుల బంధువులతో జరిగిన ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయంలో 500 కోట్ల రూపాయలతో కేజీహెచ్ అన్ని విభాగాలు అభివృద్ధి చేశామన్నారు. గత రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న విడుదల రజిని పేరుతో ఉన్న శంకుస్థాపన శిలాఫలకాలే దీనికి నిదర్శనం అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించి కేజీహెచ్ ఆసుపత్రి మోడరన్ గా తీర్చిదిద్దారని అన్నారు. నాణ్యమైన అధునాతన పరికరాలు కూడా వైసిపి ప్రభుత్వంలో కేటాయించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి కేజీహెచ్ ను పట్టించుకునే నాధుడే లేరన్నారు.

ఫైర్ సేఫ్టీ యూనిట్స్ ఉన్న పనిచేయకపోవడం దారుణం అన్నారు. కేజీహెచ్ లో ఫైర్ ఇంజన్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, కేజీహెచ్ సూపరిండెండెంట్ ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మధ్య సమన్వయం లేదన్నారు. కేజీహెచ్ పై నిర్లక్ష్యం వరుస ఘటనలతో తేటతెల్లమవుతుందన్నారు. కలెక్టర్ తక్షణమే దృష్టి సారించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. రోగులకు అసౌకర్యం కలిగితే వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని కేజీహెచ్ లో ఎలాంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. కనకమహాలక్ష్మి అమ్మవారే కేజీహెచ్ ను , రోగులను కాపాడిందని అన్నారు.

# అక్రమ గో మాంసం కేసు లో డిసిపి దూకుడు..!

## చర్చనీయాంశంగా మారిన సిపి- డిప్యూటీ సీఎం సమావేశం.!!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

గో మాంసం నిల్వ కేసులో పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడు మహమ్మద్ ఫర్హాన్ ను డిసిపి మణికంఠ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో విచారించడం జరిగింది.సెంట్రల్ జైల్లో ఉన్న నిందితుడిని తదుపరి విచారణ కోసం కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టును ఆశ్రయించడంతో నిందితుడిని మూడు రోజులకు కస్టడీకి ఇవ్వడం జరిగింది. శనివారంతో కస్టడీ పూర్తయింది.అయితే ఈ మూడు రోజుల విచారణలో నిందితుడు పలు విషయాలు తెలియజేసినట్లు తెలుస్తుంది.నిందితుడు వెల్లడించిన పలు విషయాలు స్టేట్మెంట్ రికార్డు చేసినట్లు సమాచారం. మూడు రోజుల కస్టడీలో డీసీపీ ప్రశ్నల వర్షం కురిపించడంతో నిందితుడు షాక్ అయినట్లు తెలుస్తుంది.డీసీపీ తన ప్రతి ప్రశ్నకు నిందితుడి నుంచి సమాధానం రప్పించినట్లు సమాచారం.ఈ వ్యవహారంలో అసలైన వ్యక్తుల పాత్ర పై డీసీపీ సమగ్ర అరా తీసినట్లు తెలుస్తుంది.నిందితుడు ఇచ్చిన స్టేట్మెంట్ తో మరింత దూకుడుగా విచారణ చేపట్టేందుకు డిసిపి టీం సన్నద్ధమైంది.ఇప్పటివరకు వరకు కోల్డ్ స్టోరేజ్ మేనేజర్ స్టేట్మెంట్ ఆధారంగా నిందితుడు స్టేట్మెంట్ తో ట్యాలి అయింది లేదో తేల్చి చూశారు.ఇప్పటికే ఈ కేసులో ఎఫ్ఐఆర్ లో యనిమాల్ యాక్ట్ తో పాటు ఫోర్జరీ చేసినట్లు మరో బిఎన్ఎస్ సెక్షన్ అల్ట్రాటేషన్ వేయడం జరిగింది.ఈకేసులో మరో ముద్దాయి అయినా ఉమర్ సమషీల్ కోసం ప్రత్యేక టీమ్ యూపీ వెళ్ళింది..మరో నిందితుడు కోసం హైదరాబాద్ ఇంకో బృందం వెళ్ళింది.వెళ్లిన బృందం రోజులు గడుస్తున్న ఇంకా ఎవరి ఆచూకీ కనుగొనలేదనేదే సమాచారం..

### ఈ కేసులో దూకుడుగా వ్యవహరిస్తున్న సిపి..

ఈ కేసులో సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి దూకుడుగా వ్యవహరిస్తున్నారు.అటు అధికార పక్షం నుంచి ఇటు ప్రతిపక్షాల నుంచి తీవ్ర ఒత్తిళ్లు ఉన్నప్పటికీ..తమదైన శైలిలో ఈ గో మాంసం కేసు విషయంలో సమగ్రమైన విచారణ జరిపిస్తున్నారు.సీపీ చొరవతో నిందితుడుని విచారణ కోసం కస్టడీ కి ఇవ్వడం జరిగింది.సీపీ ఆదేశాలతో శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్ వద్ద 24ఐ7 కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేశారు.దొరకని నిందితుల కోసం సిపి ఆరా తీస్తున్నారు.సీపీ,డిసిపి స్వయంగా పరిశీలించడంతో నేడో రేపో ఈ కేసు పురోగతి ఉత్కంఠకు తెర పడుతుందని పలువురు భావిస్తున్నారు.

### ఆనందపురం పోలీసులపై విమర్శలు..!!

గత కొన్ని నెలలుగా ఆనందపురం కోల్డ్ స్టోరేజ్ నుంచి ఈ వ్యవహారం నడుస్తున్నట్లు బహిరంగంగా అందరికీ తెలిసినప్పటికీ కూడా పోలీసుల వరకు ఈ విషయం వెళ్లకపోవడం ఆశ్చర్యంగా ఉందని పలువురంటున్నారు.తామ బీఫ్ మీట్ కోసమే అనుమతి తీసుకున్నట్లు నిర్వాహకులు చెబుతున్నప్పటికీ కూడా,వారు తీసుకున్న అనుమతులను మీరే ఎద్దు మాంసం,ఆవు మాంసం ఇతర దేశాలకు సరఫరా చేస్తుండడం పెద్ద చర్చనీయాంసమైంది. ఆనందపురం పోలీసులు ముందే గుర్తిస్తే ఇలాంటి సమస్య వచ్చేది కాదని,దేశ వ్యాప్తంగా ఇంత పెద్ద చర్చ జరిగేది కాదని కమిషనరేట్ అధికారులు చెబుతున్నట్లు తెలుస్తుంది.మరోపక్క అనందపురం స్టేషన్ అధికారి పనితీరు పై కూటమినేతలు సైతం మండిపడుతున్నారు. క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ కేసు విచారణలో జాప్యం జరుగుతుందని హిందూ ధార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఇప్పుడు నేరుగా సీపీ ఆదేశాలతో డిసిపి మణికంఠ రంగంలోకి దిగడంతో ఈ కేసులో పురోగతి వస్తుందని సంఘాలు భావిస్తున్నాయి

### చర్చనీయాంశంగా మారిన సిపి – డిప్యూటీ సీఎం సమావేశం..

ఒక్కరోజు పర్యటన నిమిత్తం విశాఖ వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి కలిసి సమావేశం కావడం జరిగింది. వీరిద్దరి మధ్య గోమాంసం కేసు విషయం చర్చకు వచ్చినట్లు సమాచారం.ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపడంతో బీజేపీ నాయకులు తీవ్రంగా స్పందించారు అలాగే విశ్వహిందూ పరిషత్, హిందూ ధార్మిక సంఘాలు కూడా అలాగే స్పందించాలి. దేవతగా పూజించే గోమాతను ఆ స్టోరేజ్ నిర్వాహకులు ఇంత దారుణానికి పాల్పడతారా అంటూ వాళ్లు కూడా ప్రశ్నిస్తున్నారు.మరోపక్క కూటమి ప్రభుత్వం కూడా పూర్తిస్థాయి విచారణకు ఆదేశించడం జరిగింది.ఇక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేరుగా సిపి తో మాట్లాడి ఈ కేసు వ్యవహారం తెలుసుకోవడం జరిగింది. సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ విశాఖ రావడంతో అతనిని సిపి నేరుగా కలిసి సమావేశం అయ్యారు. వీరిద్దరి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా గోమాంసం కేసు విషయంపై కూడా చర్చించినట్లు సమాచారం.అసలు మొదటి నుండి ఈ గో మాంసం నిల్వ విషయంలో బయటకు రాకుండా నిర్లక్ష్యం గా ఉన్న అధికారులు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని చెప్పినట్లు తెలుస్తోంది..!

# క్రైం రివ్యూ లో సీపీ అధికారుల కు దిశ నిర్దేశం..

(క్రైం బ్యూరో :మేజర్ న్యూస్)

ప్రతీ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి తెలిపారు.శనివారం నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన ఈ నెల రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలని, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియజేయాలని తెలిపారు.నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్ గా ఉన్న రౌడీ షీటర్లు,వారిపై పెడుతున్న నిఘా చర్యలను పటిష్టం చేయాలన్నారు. నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్ డి పి ఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఎటువంటి ఎన్డిపిఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు. ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించిన ఈ నెల రివ్యూ మీటింగ్ నందు ఆయా విభాగాల పనితీరును సీపీ పూర్తిగా సమీక్షించారు.నగరంలో పోలీస్ స్టేషన్లో లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు.కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. సిపి ఇచ్చిన నంబరుకు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను సిపి తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసేలా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు. ఉమెన్ సేఫ్టీ కు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు,పోక్సో కేసుల పైన ఆరా తీశారు.లోక్ ఆధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చించి, పోలీసు అధికారులు పలు న్యాయ సంబంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ను అడిగి నివృత్తి చేసుకున్నారు.వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు.నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పూర్తి పారదర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో డి.సి.పి-1(ఎల్అండ్ ఓ) వి.ఎన్. మణికంఠ చందోలు, డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) డి.మేరీ ప్రశాంతి, డి.సి.పి(క్రైమ్స్) లతా మాధురి, నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్గమ్ - 2025 లో డిప్యూటీ సీఎం..



(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

విశాఖ లో డిసెంబర్ 4వ తేదీన జరగబోయే నేవీ డే ఉత్సవాలకు ముందస్తుగా భాగంగా తూర్పు ప్రాంత నావికాదళ కమాండ్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన సర్గం 2025 - ఇండియన్ నేవల్ సింఫనిక్ ఆర్కెస్ట్రా కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శనివారం సాయంత్రం సముద్రిక ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ విశాఖ విమానాశ్రయంలో నేవల్ అధికారులు రజనీష్ శర్మ, శ్రీ కిషోర్, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ,వంశీ కృష్ణ యాదవ్, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా ఈస్టర్న్ నావల్ కమాండ్ లోని శౌర్య అతిథి గృహం చేరుకున్నారు. డిప్యూటీ సీఎం తో విశాఖ పోలీస్ కమిషనర్ శ్రీ శంఖబ్రత బాగ్చి సమావేశమయ్యారు. అనంతరం డిప్యూటీ సీఎం సముద్రిక చేరుకుని చీఫ్ అడ్మిరల్ సంజయ్ భల్లా, ఆయన సతీమణి ప్రియా భల్లా స్వాగతం పలికారు.అనంతరం నేవీ బ్యాండ్ సర్గం 2025లో భాగంగా తూర్పు ప్రాంత నావికాదళ సింఫనీక్ బ్యాండ్ లయబద్దంగా చేసిన సంగీత విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మ్యూజిక్ కంపోజర్, ఈస్టన్ నావెల్ కమాండ్ బ్యాండ్ డైరెక్టర్ సతీష్ ఛాంపియన్, ఈస్టన్ నావెల్ బ్యాండ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ లు లయబద్ధంగా సంగీతానికి దర్శకత్వం వహించగా, దేశభక్తి గీతాలు, హిందీ పాటలతో పాటు ఎన్విరాన్మెంట్ సంబంధిత అంశాలపై కూడా ఈస్టన్ నేవీ బ్యాండ్ చేసిన సంగీతం అందరిని ఆకట్టుకుంది.సుమారు గంటకు పైగా చేసిన ఈ సంగీత విన్యాసాలు అందరిని సమ్మోహితం చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా లయన్ కింగ్ మ్యూజిక్ మెమొంటోను శరత్ కుమార్ సింగ్ బాబుకి అందజేశారు.తూర్పు ప్రాంత నావికాదళ కమాండ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా చేతుల మీదుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు టోకెన్ ఆఫ్ రెమెంబెన్స్ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ గారి కుమారుడు అకీరా నందన్ పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కారానికి ఏడువాక కృషి



**ఆరిలోవ, నవంబర్ 29, మేజర్న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు లో వార్డు టిడిపి అధ్యక్షులు, కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు , తురకపూడి బాలస్వామి సమస్యలపై కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ మేరకు13వ వార్డు ఆపరేషన్ కాలనీలో ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను స్థానిక ప్రజలు తెలియజేసిన కొద్ది రోజుల్లోనే పరిష్కరించామన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు మాట్లాడుతూ ఆపరేషన్ కాలనీలో ఒక పెద్ద వృక్షం నివాసాల మధ్య ఉండడం వల్ల ఎప్పుడు తుఫాన్, అకాల వర్షాలకు కూలిపోతుందని భయంతో అక్కడ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవించేవారు. ఈ సమస్యను మాకు తెలియజేయడంతో ఈ విషయాన్ని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకి తీసుకు వెళ్లిన వెంటనే సంబంధిత అధికారులకు పంపించి ఆ చెట్టు కొమ్మలను తొలగించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం, స్థానిక ఎలక్ట్రికల్ సిబ్బంది, టీడీపి మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రి మణి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రంగంలో 'అపోలో ఫార్మసీ' ముందంజ



**ఆరిలోవ, నవంబర్ 29, మేజర్న్యూస్:** ఆరోగ్య సేవలో నిబద్ధతకు నిదర్శనం 'అపోలో ఫార్మసీ'. దేశ నలుమూలలా విస్తరిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన అపోలో సరికొత్త మైలురాయికి చేరుకుని ముందంజలో నిలిచింది. అపోలో ఫార్మసీ నెట్వర్క్ ఇప్పుడు ఏడువేల దుకాణాలతో కొత్త అధ్యాయాన్ని సాధించింది. ఉత్తరప్రదేశ్లోని అయోధ్యలో ఏడు వేలవ దుకాణాన్ని ప్రారంభించడంతో ఇది సాకారం అయింది. ఈ సందర్భంగా అపోలో హెల్త్కో ఎగ్జిక్యూటివ్ చైర్పర్సన్ శోభనా కామినేని, అపోలో ఫార్మసీ సీఈఓ పీ. జయకుమార్ మాట్లాడుతూ... భారతీయులలో ఎనభై శాతం మంది అపోలో ఫార్మసీకి నలభై నిమిషాల దూరంలోనే ఉంటున్నారని, రోజుకు పది లక్షలకు పైగా ఆర్డర్లు ఇస్తున్నామన్నారు. ఈ ఏడు వేలవ దుకాణం మైలురాయి ప్రజలు మా మీద ఉంచిన నమ్మకానికి ప్రతీక అన్నారు. యాక్సెస్ను మరింతగా పెంచడం, ఫార్మసీ నెట్వర్క్ను బలోపేతం చేయడంపై దృష్టి పెడతామన్నారు. అపోలోను మొదటి, అత్యంత నమ్మకమైన ఆరోగ్య భాగస్వామిగా నిలబెట్టడం మా లక్ష్యమన్నారు. అపోలో ఫార్మసీ దేశమంతటా 7,000 ఫార్మసీలతో అతిపెద్ద నెట్వర్క్ గా ఉందన్నారు. 50వేల పైగా ఉద్యోగులు, కోటికి పైగా 'అపోలో సర్కిల్' సభ్యులతో కూడి ఉందని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో మా కస్టమర్లను వంద మిలియన్లకు పెంచుతామన్నారు. అత్యుత్తమ నాణ్యత గల మందులు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూడటం మా లక్ష్యమన్నారు.

# తుఫాన్ల సుడిగుండంలో ఆంధ్రప్రదేశ

**విశాఖ సిటీ, నవంబర్ 29, మేజర్ న్యూస్:** తూర్పున బంగాళా ఖాతంకు ఆనుకొని ఉన్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా రాష్ట్రాలు నిరంతరం వాతావరణ సుడిగుండంలో చిక్కుకున్నాయి. భారత్ లో వచ్చిన అత్యధిక తుఫాన్లు పై మూడు రాష్ట్రాల్లోనే తీరం దాటుతున్నందున తుపాన్ల విజయానికి విలవిల్లాడుతున్నాయి. కొన్ని తుఫాన్లు ప్రజలకు కట్టుబట్టలేకుండా... నిలువ నీడలేకుండా మిగిల్చి పోతున్నాయి. ఇలా మిగిలిన ప్రజలు, కుటుంబాలు దాతలు, ప్రభుత్వాల సాయంపై కొద్ది రోజులు బ్రతుకిడుస్తున్నారు. 2025 అక్టోబర్ 25న వచ్చిన మోంతా తుఫాన్ 760 మిలియన్ డాలర్ల నష్టాన్ని ఇచ్చి పోయింది. 2014లో వచ్చిన హుదూద్ విశాఖపట్నంలో ప్రళయం సృష్టించింది. అనేక రాష్ట్రాలు వివిధ రకాలుగా చెయ్యందిస్తే తప్ప లేవలేకపోయింది. అంతకముందు కోనసీమలో 1996 నవంబరు 4 నెలలో అతి పెద్ద తుఫాను. కోనసీమ చరిత్రలో చీకటి అధ్యాయంగా చెప్పుకోవచ్చు. 215 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులకు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి చెట్లు నేలకొరిగాయి.1077మంది ప్రజలు మరణించారు.పశు పక్షాదుల లెక్కలేదు. 1977లో ఆంధ్ర ప్రదేశ్ తుఫాను దివిసీమ ఉప్పెనలా మీద పడింది. ఊహించలేనంత విధ్వంసాన్ని సృష్టించిన అతి భయంకరమైన తుఫాను అది. అధికారికంగా 14,204 మంది, అనధికారికంగా సుమారు 50,000 మంది ప్రాణాలు కోల్పోయారు. దీని వలన సుమారు రూ .498.5 మిలియన్లు ఆస్తి నష్టం జరిగినట్లు అప్పుడు అంచనా వేశారు. ప్రస్తుతం రెండు రాష్ట్రాలను దిత్వా తుఫాన్ ప్రభావంతో ఏపిలో చలిగాలు మొదలయ్యాయి. తెలంగాణలో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. చలిగాలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు జారీచేసింది. శ్రీలంకలో భారీ విధ్వంసాన్ని సృష్టించిన దిత్వా తుఫాన్ తమిళనాడు , ఏపిలో ఏమేరకు ప్రభవం ఉంటుందో చూడాలి. ఏపిలో కొన్ని ప్రాంతాల్లో తప్ప రాష్ట్రమంతా ఉండకపోయినా దాని ప్రభావంతో మిగిలిన ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దిత్వా తుఫాన్ తమిళనాడు,ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాలవైపు దూసుకొస్తోంది. గంటకు 8 కి.మీ. వేగంతో వస్తున్న దిత్వా.. ప్రస్తుతం పుదుచ్చేరికి 300 కిమీ., చెన్నైకి దక్షిణాన 400 కి.మీ. దూరంలో ఉంది. ఆదివారం ఉదయం ఉత్తర తమిళనాడును తాకనున్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. నవంబర్ 27న గంటకు 6 కిమీ వేగంతో కదిలిన దిత్వా.. ప్రస్తుతం వేగం పెంచి గంటకు 8 కి.మీ స్పీడ్ తో తమిళనాడు దిశగా కదులుతోంది. తమిళనాడు దక్షిణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో ఎమర్జెన్సీ టీమ్స్ ముందస్తు చర్యలు చేపట్టాయి.ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించారు. ముఖ్యంగా కుడలూర్, విల్లుపరం,చెంగల్పట్టు, పుదుచ్చేరి ప్రాంతాలను వర్షాలు ముంచెత్తే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దీంతో మొత్తం 12 వేల 7 వందల మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. విల్లుపరంలోని స్కూల్స్, కాలేజీలకు శనివారం సెలవు ప్రకటించారు. దిత్వా ప్రభావంతో 54 విమానాలను రద్దు చేసినట్లు చెన్నై ఎయిర్ పోర్ట్ అధికారులు ప్రకటించారు. దిత్వా తుఫాన్ శ్రీలంకపై కోలుకోలేని దెబ్బకొట్టింది. తుఫాన్ ధాటికి శ్రీలంక లో చాలా ప్రాంతాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఇండ్లు, రోడ్లు, బ్రిడ్జీలు పూర్తిగా నేలమట్టమయ్యాయి.భారీ వర్షాలు, వరదలకు ఇప్పటి వరకు 130 మంది మిస్సైనట్లు శ్రీలంక డిజాస్టర్ మేనేజ్మెంట్ టీమ్ ప్రకటించింది. తుఫాన్ ధాటికి లంకలో 123 మంది చనిపోవడం బాధిస్తుంది. శ్రీలంకలో ప్రళయ తాండవం చేసిన దిత్వా ధాటికి 12 లక్షల 88 వేల కుటుంబాలలో 3 లక్షల 73 వేల మంది ప్రభావితం అయ్యారు.

**మూడు తుఫాన్లను ఎదుర్కొన్న చంద్రబాబు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మూడు తుఫాన్లను ఏదుర్కొన్నారు. 1996లో దివిసీమ తుఫాన్ ను ఎదుర్కొన్నారు. నాటి తుఫాన్ అనుభవం 2014లో ఉత్తరాంధ్రలో విలయం సృష్టించిన హుదుద్ తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేట్లు చేసింది. చంద్రబాబే దగ్గరుండి రాత్రి పగలు పర్యవేక్షిస్తూ ప్రజలపట్ల, బాదితులపట్ల సకాలంలో సహాయక చర్యలు అందించేందుకు ఉపయోగపడింది. విశాఖపట్నం జిల్లాను త్వరితగతిన పునర్నిర్మాణం చేయడంలో ప్రజల నుండి ప్రాంశంశలు అందుకున్నారు.




## ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ




**చీపురుపల్లి నవంబర్ 29 మేజర్ న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఏపీఎస్ఎస్ ఎ, డిఏపిసియు ఆదేశాల మేరకు చైతన్య భారతి ప్రవహిన్స్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ, సదస్సు శనివారం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నుండి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్య భారతి ఎన్జీవో యూనిట్ ప్రాజెక్టు మేనేజర్ ఓ ఉపేంద్ర, ఐసిటిసి కన్వీనర్ ఎస్.శ్రీనివాస రావు, ఏఎన్ఎం లక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన




**నెల్లిమర్ల, నవంబరు 29, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతుందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని కొండవెలగాడలో అన్నదాత సుఖీభవ-రైతన్నా మీకోసం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని సూచించారు. రైతు పండించిన ప్రతిగింజను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేస్తామని చెప్పారు. వ్యవసాయంపై జీవనం సాగిస్తున్న కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ంరైతులు విన్నవించిన సమస్యలను పరిష్కారం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, నాయకులు దంతులూరి అజయ్ బాబు, శ్రీను ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు కాళ్ల రాజశేఖర్, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీలో మెరిసిన విద్యార్థికు ఎమ్మెల్యే బేబీ నాయన సత్కారం



**బాడంగి, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** అమరావతిలో జరిగిన పాఠశాల మాక్ అసెంబ్లీ లో మండలంలోని పాల్తేరు హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి లవుడు షణ్ముఖ్ కుమార్ ప్రతిభ కనబరిచాడు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఉత్తమ ప్రతిభ చూపినందుకు బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) శనివారం షణ్ముఖ్‌ను సత్కరించారు. దీనివలన విద్యార్థి దశ నుండే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ప్రజా సేవాభావాలు పెంపొందించబడతాయని ప్రభుత్వం దూర దృష్టితో ఈ కార్యక్రమం విజయవంతం చేసిందని ఎమ్మెల్యే అన్నారు.

## శానిటేషన్ అధ్వాన్నంగా ఉంది

### - అదికార పార్టీ కౌన్సిలర్ శ్రీదేవి అసంతృప్తి
### - మల్లంపేట సచివాలయంలో రెడ్ బుక్ రాజ్యాంగం



**బొబ్బిలి, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** పట్టణం లోని మల్లంపేట సచివాలయం లో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతున్నారని కౌన్సిలర్ ఇంటి గోవింద తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ కుమార్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమాచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇంటి గోవింద మాట్లాడుతూ వైసిపి కి చెందిన వారు ఎవ్వరూ వచ్చిన పనిచేయ వద్దని కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది ని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం పై పలుమార్లు మున్సిపల్ కమిషనర్ మరియు డిఇ కి తెలిపిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. అలాగే బొబ్బిలి పట్టణం లో పారిశుధ్యం బాగోలేదని అధికార పార్టీ కౌన్సిలర్ శ్రీదేవి చైర్మన్ శరత్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. మాజీ వైస్ చైర్మన్ గొలగాని రమాదేవి మాట్లాడుతూ వార్డుల లో ఎక్కడ చూసినా కంపు కొడుతోందని ఆరోపించారు. మార్కెట్లో ఇష్టారాజ్యంగా ఆక్రమణలు ఉన్నప్పటికీ సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కాలువలు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తారక రామ కాదనీ వరకు సెంట్రల్ డివైడర్ పై గరం ఎలక్ట్రిక్ స్తంభాలకు రోఫ్ లైటింగ్ ఏర్పాటు కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సుమారు 5 లక్షల రూపాయలతో లైటింగ్ పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి, కౌన్సిలర్‌లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### - రామభద్రపురంలో భారీ ర్యాలీ, అవగాహనా సదస్సు




**రామభద్రపురం, నవంబరు 29 (మేజర్ న్యూస్) :** మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు హెచ్చరించారు. మండల కేంద్రంలో శనివారం ఈగల్ టీం సభ్యులు అభ్యుదయం పేరుతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. డ్రగ్స్ బారినపడడం వలన యువత బంగారు భవిష్యత్తు పాడుచేసుకోవడమే కాకుండా కుటుంబాలను కూడా పాడుచేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూళనకు ఎంతో కృషి చేస్తుందని, ఇందులో భాగంగా కళాశాలలు, పాఠశాలల్లో అవగాహనా సదస్సు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగానే విశాఖ డీఐజీ గోపినాథ్ జెట్టీ ఆదేశాల మేరకు 27 మంది ఈగల్ టీము సభ్యులు పాయకరావుపేట నుంచి ఇచ్చాపురం వరకు సైకిల్ ర్యాలి నిర్వహించి మత్తు పదార్థాలపై యువతను అప్రమత్తం చేస్తు ఒదని అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారినపడకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మత్తు పదార్థాలపై కూటమి ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేస్తుందని అన్నారు. ప్రపంచంలో 21 కోట్ల మంది మాదకద్రవ్యాలను వినియోగిస్తుండగా ఒక్క భారతదేశంలో 10 కోట్ల మంది గం జాయి, మత్తు పదార్థాలకు అలవాటుపడడం ఆందోళన కలిగిస్తుందన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు గ్రామాల్లో కూడా ఏర్పాటు చేయడం ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువతను దూరంచేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజుర ఫీజాన్, ఎంపీడీవో రత్నం, మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమల ప్రసాద్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగపండు గోపాలనాయుడు, రామభద్రపురం, బాడంగి ఎస్ఐలు వెలమల ప్రసాద్, తారకేశ్వరరావు, ఏఎస్ఐ ఆర్. అప్పారావు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధే పార్టీకి శ్రీరామరక్ష



**గుర్ల,నవంబర్ 29, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి ఫలాలే పార్టీకి శ్రీరామరక్ష అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు పేర్కొన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో ఎన్నికల పోలింగ్ బూత్ పరిశీలకునిగా గుర్ల మండలం పాలవలస గ్రామంలో ఉన్న బూత్ కన్వీనర్లు గ్రామ పెద్దలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమం కోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబు చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలే పార్టీ భవిష్యత్తుకు శ్రీరామరక్షఅని అన్నారు. రానున్న స్తానిక ఎన్నికల్లో గ్రామ, మండల స్థాయి జిల్లా స్థాయి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించబోతుందని జోస్యం చెప్పారు. గుర్ల మండలపార్టీ అధ్యక్షులు చెనమల్లు మహేష్ మాట్లాడుతూ మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్న కార్యకర్తలకు యువతకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ 1980 దశకం నాటి నుండి రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, బడుగు బలహీన వర్గాలు, కూడు, గుడ్డ, నీడ అందజేయడమే అజెండగా పార్టీ పుట్టిందని, ప్రతి కార్యకర్త సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు.

## ఏకగ్రీవంగా మండల బడ్జెట్ ఆమోదం



**పూసపాటిరేగ, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ బడ్జెట్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మండల పరిషత్ బడ్జెట్ సమావేశం ఎంపీపీ మహంతి కళ్యాణి అధ్యక్షతన మండల సమావేశం మందిరంలో శనివారం జరిగింది. 2025-26 ఏడాదికి సంబంధించిన సవరణ బడ్జెట్ తో పాటు 2026బి27 సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్ ను కూడా రూపొందించి సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రతులను మండల జూనియర్ సహాయకులు శేఖర్ సభలో చదివి వినిపించారు. 2025బి26 సంబంధించి ప్రారంభ నిల్వ రూ.1,00, 66,178 లుగా పేర్కొనగా, రాబడులు కింద రూ.763 601500గా పేర్కొన్నారు. మొత్తం రూ.7736676 78గా చూపించగా, ఖర్చులు కింద రూ.766817000 గాను అంత్య నిల్వ కింద రూ.6850678 లుగా చూపించారు. 2026-27 అంచనా బడ్జెట్ కింద ప్రారంభం నిల్వను రూ.6850678 గా చూపించగా, రాబడులు కింద రూ.783916000 గాను, మొత్తం రూ.790766678 లు గా పేర్కొన్నారు.

ఖర్చుల కింద రూ.785338500 గాను. అంత్య నిల్వ కింద రూ.54,28,178 ల గా చూపించారు. ఈ బడ్జెట్ సమావేశానికి తెదేపాకు చెందిన సభ్యులు హాజరు కాకపోవడంతో వైకాపాకు చెందిన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

# కూటమితోనే అభివృద్ధి

: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** డబుల్ ఇంజన్ సర్కారు తోడ్పాటుతో రాష్ట్రం రెట్టింపు వేగంతో మరింత అభివృద్ధి వైపు పయనిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం నాడు శ్రీకాకుళం జిల్లా గార మండలంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత వమరవల్లి డైట్ పాఠశాలలో అదనపు భవనాలకు 2.4 కోట్లు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తయిన అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ తో కలసి ఆయన ప్రారంభించారు. నూతన భవనాల్లో ఏర్పాటు చేసిన వసతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది విద్యార్థులకు సేవలు అందే విధంగా పలు సూచనలు చేశారు. అదనపు తరగతి గదుల్లో బోధనా గదులు 2, స్మార్ట్ క్లాస్ గదులు 2, కంప్యూటర్ ల్యాబ్ కమ్ ఐటి ల్యాబ్, సైన్స్ ల్యాబ్, మ్యాథ్స్ ల్యాబ్ లాంగ్వేజ్ ల్యాబ్, సోషల్ సైన్సెస్ ల్యాబ్, వర్క్ ఎక్స్‌పీరియన్స్ కు ల్యాబ్, ఫిజికల్ లిటరసీ ల్యాబ్, గర్ల్స్ వాల్టింగ్ హాల్ లతో కలిపి ఈ భవనాలను 2.40 కోట్ల రూపాయలతో నిర్మించారు. భవనంలోని గదులు పరిశీలించిన కేంద్ర మంత్రి.. అందించిన వసతులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇదే ప్రాంగణంలో ఆడిటోరియం, రెండు డార్మిటరీలు గ్రౌండ్ ఫ్లోర్ లో అన్ని వసతులతో కూడిన 4 గదులు, మొదటి అంతస్తులో 4 గదుల డిజైన్ తో 6.06 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న భవన సముదాయానికి కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు 40 లక్షలతో గార మండల కేంద్రంలో నిర్మించిన సచివాలయ భవనాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. గదులను పరిశీలించి సౌకర్యంగా ఉన్నాయని కితాబిచ్చారు. శ్రీకాకుళం రూరల్ మండలంలోని చాపురం, పాత్రునివలస గ్రామాల్లో రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొనడంతో పాటు డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీకాకుళం నగరంలోని పిఎస్ఎన్ఎం పాఠశాల ఎదురుగా రోడ్డుతో పాటు, స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు పేరుతో నిర్మించిన పార్క్ ను రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. పార్క్ పరిసరాలను కలియతిరిగి నిర్మాణం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో నియోజవర్గ కూటమి శ్రేణులు ఎక్కడికక్కడ ఘన స్వాగతాలు పలికారు. ఈ సందర్భంగా పలు చోట్ల ఆలయాలను కేంద్ర మంత్రి సందర్శించారు.

# సర్కిల్ కార్యాలయం నుండి పరారైన దొంగ...!

➪ ఆ స్టేషన్లో ఏం జరుగుతుంది? ➪ విఆర్ కు వెళ్లిన ఎస్సై
➪ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య ➪ పోలీసుల తీరుపై సర్వత్ర నిరసన

**నరసన్నపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని జామియా మసీద్ ఎదురుగా ఉన్న సిమెంట్ ఐరన్ షాప్ లో నవంబర్ 20వ తేదీన దొంగతనానికి పాల్పడిన యువకుడిని షాప్ యజమాని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాడు. ఆ యువకుడు విచారించగా గతంలో నాలుగు సార్లు దొంగతనానికి పాల్పడినట్లు షాప్ యజమానితో ఒప్పుకున్నాడు. దొంగతనం చేసిన సొత్తును తిరిగి ఇచ్చేందుకు ఇందిరానగర్ ప్రాంతానికి ఆ దొంగను యజమాని తీసుకువెళ్లాడు.వెళ్తున్న సమయంలో స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ పేరుతో నరసన్నపేట సర్కిల్ కార్యాలయంలో ఉంచినట్లు సమాచారం. అతనిపై ఎటువంటి కేసు నమోదు చేయకుండా విచారణ సాగించినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ దొంగతనానికి పాల్పడ్డ యువకుడు రెండు రోజుల క్రితం వేకువజామున పోలీసులు కళ్ళుగప్పి సర్కిల్ కార్యాలయంలోని ద్విచక్ర వాహనంతో పరారయ్యాడు. సర్కిల్ కార్యాలయంలోని ముద్దాయి పరారీ కావడం చర్చనీయ అంశంగా మారింది. పోలీసులు దొంగతనం పాల్పడ్డ వ్యక్తిని నిర్బంధించడంలో విఫలం చెందారని స్థానికులు అంటున్నారు. ఇంత జరిగినా పోలీసులు అధికారులు ఏమీ జరగనట్టు వ్యవహరిస్తున్నారని, పట్టుకున్న దొంగ తప్పించుకు పారిపోవడం పట్ల స్థానికుల నుండి నిరసన వ్యక్తం అవుతుంది. నరసన్నపేట పోలీస్ స్టేషన్లో జరుగుతున్న ఘటనలపై పట్టణ ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా పనిచేసిన ఎస్సై ను గత కొద్ది రోజుల క్రితం జిల్లా ఎస్పీ వి ఆర్ కు తరలించారు. ప్రస్తుతం నరసన్నపేట పోలీస్ స్టేషన్ కు సబ్ ఇన్స్పెక్టర్ కూడా లేకపోవడం గమనార్హం.





నరసన్నపేట మండలం పట్టణం ప్రాంతంలో అధికంగా పెరిగిన క్రైమ్ రేటు, పోలీసులకు పని ఒత్తిడి కలిగిస్తుంది.

### – ట్రాఫిక్ పై దృష్టి సారించని పోలీసులు

నరసన్నపేట పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు కనీస స్పందన లేకపోవడం పట్ల పట్టణ ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా రోడ్లపై విచ్చలవిడి వాహన సంచారం పెరిగింది. ప్రధాన రహదారి వెంబడి ఇరువైపులా రోడ్డున ఆక్రమించుకొని తోపుడుబండ్ల వ్యాపారం కూడా పెరిగింది. రోడ్లపై రద్దీ పెరగడం ట్రాఫిక్ సమస్య ఉత్పన్న కావడం, ప్రజలు ఇబ్బందులు కోరుకోవడం ప్రతినిత్యము జరుగుతుంది. ట్రాఫిక్ సమస్యపై పలుమార్లు పోలీసులకు విజ్ఞప్తులు చేసినా స్పందన కరువైందని పట్టణ ప్రజలు అంటున్నారు. నరసన్నపేట పట్టణంలో ఉన్న ట్రాఫిక్, క్రైమ్ సమస్యపై పోలీసు అధికారులు దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలులో గందరగోళం

### – తేమ పేరిట 3 నుండి 6 కేజీల దోపిడి – మిల్లర్లతో కుమ్మక్కైన అధికారులు – లబోదిబోమంటున్న రైతులు

నరసన్నపేట నవంబర్ 29 మేజర్ న్యూస్: నరసన్నపేట మండలంలోని రైతుల వద్ద నుండి ధాన్యం కొనేందుకు అధికారులు చొరవ చూపడం లేదని, మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న కరగాం గ్రామానికి చెందిన పాగోటి వెంకటరమణ శనివారం తాను పండించిన సుమారు 100 బస్తాల ధాన్యం అమ్మేందుకు వారం రోజుల నుండి ప్రయత్నించగా నేటికీ అమలేకపోయానని, శనివారం జిపి రాలేదని నెపంతో మళ్ళీ తిరిగి పంపించారని కళాశీల ఖర్చులు, ట్రాక్టర్ల అద్దెలు వారం రోజుల నుండి భరించవలసి వస్తుందని, అహర్నిశలు పండించేందుకు కష్టం చేసి నేడు ధాన్యాన్ని అమ్మేందుకు అందుకు భిన్నంగా కష్టపడవలసి వస్తుందని ఆయన అన్నారు. మిల్లర్లు తేమ పేరుతో రైతుల నుండి అదనంగా మూడు కేజీల నుండి ఆరు కేజీల వరకు ఒక్కొక్క బస్తా పై అడుగుతున్నారని, అధికారులు మిల్లర్లతో కుమ్మక్కయ్యారని, రైతులకు మరెప్పుడు మంచి జరుగుతుందని ప్రశ్నించాడు. నాడు విత్తనాలు, ఎరువులు కోసం అనేక రకాల కష్టాలు అనుభవించామని, నేడు పండిన పంటను అమ్ముకునేందుకు ఇంకా ఎక్కువ కష్టపడుతున్నామని, ఓట్ల కోసం పరితపించే రాజకీయ నాయకులు, రైతు కష్టాలు ఇబ్బందులు పట్టించుకోవడంలేదని అన్నారు.






# అన్నదాతల సంక్షేమమే కూటమి లక్ష్యం

### – అన్నదాత సుఖీభవ" కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి



**రణస్థలం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు శనివారం రణస్థలం మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలిసి కొండములగాం గ్రామంలో " అన్నదాత సుఖీభవ" పథకంలో భాగంగా లబ్ధి పొందన రైతన్నల వద్దకు వెళ్లి అన్నదాతల కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యకలాపల గురించి వారికి కరపత్రాలు ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా గౌరవ సీఎం నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో " సూపర్ 6 " పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తూ, ముఖ్యంగా అన్నదాతల సంక్షేమానికై, అభ్యున్నతకై కూటమి ప్రభుత్వం ఈరోజు సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకం కింద రైతన్నకు ఏడాదికి రూ. 20 వేలు రూపాయలు ఇస్తామని చెప్పి మొదటి విడత కింద రూ. 3,174 కోట్లు సొమ్మును ఆగస్టులో జమచేసి, రెండో విడత కింద ఈరోజు 46,85,838 మంది అన్నదాతలకు రూ. 3,135 కోట్లను రైతుల ఖాతాలోనికి జమ చేసి, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఈ ఏడాదిలో రెండు విడతలకు కలిపి ప్రతి రైతన్నకు మొత్తం రూ.14000 చొప్పన రూ.6,310 కోట్లు అన్నదాతకు ఇచ్చి అలాగే మరో 6000 రూపాయలు మూడో విడత కింద అందిస్తామని చెప్పి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వానికి రైతులు పై గల చిత్తశుద్ధికి అన్నదాత సుఖీభవ పథకం నిదర్శనమని, అలాగే ఆధునీకర పద్ధతిలో సేంద్రియ వ్యవసాయం చేసే విధంగా రైతన్నలకు సబ్సిడీ రూపంలో వ్యవసాయానికి సంబంధించి డ్రోన్లు, ట్రాక్టర్లు, మోటార్స్, బోర్ వెల్స్ పై తదితర వాటిపై సబ్సిడీ ఇచ్చి రైతన్నల సంక్షేమం పట్ల ప్రభుత్వం చేస్తున్న కృషి హర్షనీయమని అన్నదాతల తరఫున గౌరవ పీఎంకి, గౌరవ సీఎంకి, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారికి, రాష్ట్ర మంత్రివర్యులు లోకేష కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు దన్నాన సత్తిబాబు, దన్నాన సోమినాయుడు, మండపాక కనకారావు, కలిశెట్టి సూర్యనారాయణ, పిన్నింటి బానోజి నాయుడు, ముక్కు ఆదినారాయణ, మైలపల్లి పోలీసు, దుమ్ము అశోక్, దన్నాన మహేష్, సూరడా రాముడు, మాతాలు, మజ్జి వెంకట్రావు,రత్నరాజు, బాలి శ్రీను, బాలి రాము నాయుడు, బాలి సత్యనారాయణ, ధన్నాన సత్యం, సందీప్, రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి



**సరుబుజ్జిలి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం రోడ్డు (ఆమదాలవలస) రైల్వే స్టేషన్ సమీపంలో సుగర్ ఫ్యాక్టరీ రైల్వే గేటు వద్ద రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు జిఆర్పి ఎస్ఐ ఎం.మధుసూదనరావు శనివారం తెలిపారు. మృతుని వయస్సు సుమారు 55 సంవత్సరాలు కలిగి టీ షర్టు, లుంగీ, తవ్వాలు ధరించినట్లు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ కు తరలించినట్లు చెప్పారు. ఆచూకీ తెలిసినవారు 9493474582 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## జిందాల్ భూసేకరణ వివరాలు బయటపెట్టండి



**విశాఖపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** భీశెట్టి విజయనగరం జిల్లా ఎస్.కోట మండల పరిధిలోని బొడ్డవర ప్రాంతంలో జిందాల్ అల్యూమినా కర్మాగారం కోసం 1128 ఎకరాలను 2008 లో భూ సేకరణ చేసి ప్రభుత్వం జిందాల్ కర్మాగారం కి అప్పచెప్పిందని వీటి వివరాలు జిల్లా అదికారులు ప్రజలకు,రైతులకు వివరాలతో తెలియచెప్పాలని లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కె.ఆర్.సిసి స్పెషల్ డెప్యూటీ కలెక్టర్,జిందాల్ భూ సమస్యల పరిస్కార ప్రత్యేక అధికారి ఈ. మురళి ని కోరారు శనివారం వినతిపత్రం అందచేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మూలబొడ్డవర, దెప్పురు, ముషిడిపల్లి, అడ్డతీగ, అమ్మపాలెంతో పాటుగా అనేక గ్రామాల్లోని భూములు మావే అని జిందాల్ యజమానులు బెదిరిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారని రైతులు,జిందాల్ యజమానుల మధ్య అపోహలు తొలగిపోవాలంటే జిందాల్ కర్మాగారం కోసం ప్రభుత్వం రైతుల నుండి సేకరించిన భూముల వివరాలు రైతు పేరు, సర్వే నెంబర్,గ్రామం,హద్దులతో పాటు వివరాలు తెలిపే మ్యాప్ ని ప్రతి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చెయ్యాలని రైతుల సమస్యలను పరిష్కరించే అధికారులు వివరాలు కూడా తెలపాలని ప్రత్యేక డెప్యూటీ కలెక్టర్ ని కోరామని భీశెట్టి తెలిపారు కర్మాగారం కోసం భూ సేకరణ చేసినప్పటినుండి అనేక సమస్యలు రైతులు ఎదుర్కొంటున్నారని నేటికీ పరిహారం అందక కొంతమంది,రాజకీయ దళారుల వలన కొంతమంది,రెవెన్యూ రికార్డుల్లో తప్పులు పడి కొంతమంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని,కొంతమంది రైతులు చనిపోయారని, కొంతమంది కర్మాగారం లో పని చేయకుండానే రిటైర్మెంట్ అయ్యారని, కొంతమంది కి నేటికీ హక్కుదారుల ధ్రువీకరణ పత్రాలు(అర్.కార్డు)ఇవ్వలేదని సమస్యలు వెంటనే పరిష్కరించాలని భీశెట్టి కోరారు.

## దేవి మెట్ట ప్రాంతంలో వివాహిత ఉరివేసుకుని మృతి



**మధురవాడ, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** కొమ్మాది దేవి మెట్ట ప్రాంతంలో వివాహిత మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. మృతిచెందిన మహిళ చెరుకూరు శశికళ వయస్సు(38) గా పీఎంపాలెం పోలీసులు గుర్తించారు. ఆమె భర్త ఇద్దరు పిల్లలతో కలిసి ఆ ప్రాంతంలో నివాసముంటుంది. శనివారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో తన నివాసముంటున్న ఇంటి బాల్కనీ ఐరన్ గ్రిల్స్ కు సింథటిక్ బెల్ట్ తో మెడకు ఉరివేసుకొని మృతి చెందినట్లు పీఎంపాలెం పోలీసులు తెలిపారు. కర్ణాటకలో ఉంటున్న ఆమె తల్లిదండ్రులకు పోలీసులు సమాచారం అందచేశారు. ఆమె మృతి కి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎండాడ జాతీయ రహదారిపై
## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**మధురవాడ, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు శనివారం ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు పీ.ఎం.పాలెం, ఆర్.హెచ్ కాలనీ కి చెందిన గొంప. జస్వంత్ (20)గా పోలీసులు గుర్తించారు. శుక్రవారం అర్ధరాత్రి సుమారు 12:30 గంటల సమయంలో జస్వంత్ విశాఖ నుంచి పీ.ఎం.పాలెం వైపు జస్వంత్ ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. ఈక్రమంలో ఎండాడ దాటి మహిళా పోలీస్ స్టేషన్ ఎదురుగా ద్విచక్ర వాహనం పై వస్తున్న జస్వంత్ ను వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితిలో ఉన్న జస్వంత్‌ను స్థానికులు హుటాహుటిన కేజీహెచ్ ఆసుపత్రి కి తరలించారు. కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం అతడు మరణించాడు. జస్వంత్ తండ్రి దేవుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ జి. బాలకృష్ణ ఆదేశాలతో ఏఎస్ఐ జె.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మల్కాపురంలో దారుణం..!

**మల్కాపురం, నవంబర్ 29 , మేజర్‌న్యూస్:** అనుమానం పెనుభూతంగా మారింది.ఆ అనుమానంతోనే తన భార్యను హత్య చేయాలని భావించాడు భర్త. అందుకోసం సరైన సమయం కోసం ఎదురు చూడ సాగాడు.ఆ సమయం రానే వచ్చింది ఇక ఆలస్యం చేయకుండా ఆమెపై కత్తితో దాడి చేశాడు.ఈ ఘటన మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది.జ్యోతి,దాడి బాబుకి 15 ఏళ్ళ క్రితం వివాహం కాగా వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.వీరు మల్కాపురంలో నివాసం ఉంటున్నారు. అతని భార్య అంబికా స్వీట్ షాప్ లో పనిచేస్తుంది.అయితే భార్య నడవడికలో, మాట తీరులో మార్పు వచ్చిందని భర్త భావించాడు.ఆమెపై అనుమానం పెంచుకున్నాడు.పలుసార్లు ఇదే విషయంపై ఆమెతో గొడవ పడ్డాడు. గొడవ జరిగిన అప్పటికప్పుడు గొడవ సద్దుమణిగేది.అయితే తన భార్య తప్పుడు మార్గంలో వెళుతుందని సందేహించిన భర్త ఆమెపై నిఘా పెట్టాడు.తన భార్య తన మాట వినడం లేదని ఆగ్రహం చెందాడు. ఆమెను హతమార్చాలని ఆవేశంలో నిర్ణయం తీసుకున్నాడు అనుకున్నదే తడవుగా ఆమె పనిచేస్తున్న షాప్ కి వెళ్లి ఆమె మెడ పై కత్తితో దాడి చేశాడు. మెడపై తీవ్ర గాయం కావడంతో ఆమెను కుటుంబ సభ్యులు సెయింటెన్స్ హాస్పిటల్ కి తరలించారు.సంఘటన స్థలానికి చేరుకున్న మల్కాపురం పోలీసులు భర్త నిర్ధన దాడి బాబు ను అదుపులోకి తీసుకున్నారు. ఘటన పై సీఐ గోలాగని అప్పారావు క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు.

## ఫార్మసీ భవన గ్యాలరీలో ఒక రోజు అంతర్జాతీయ సదస్సు



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలు, ఏయూ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాల సందర్భంగా, ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ సహకారంతో ఫార్మసీ పాత భవనం గ్యాలరీలో ఒక రోజు అంతర్జాతీయ సదస్సు జరిగింది.ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. గిరిజశంకర్ ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ కె. ఈశ్వర కుమార్ సదస్సు ప్రాముఖ్యతను వివరించారు. సదస్సు ముఖ్య అతిథి శ్రీ కె.వి.వి. రాజు, మేనేజింగ్ డైరెక్టర్, అజినోమోటో బయోఫార్మా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం సమాజానికి ప్రతిభావంతమైన ఆరోగ్య సంరక్షణ నిపుణుడిగా ఎదగడానికి జ్ఞానం, నైపుణ్యం అభివృద్ధి, సామర్థ్యాన్ని ఎలా సమగ్రపరచాలనే దానిపై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రొఫెసర్ డి.ఆర్. కృష్ణ, అసోసియేట్ ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆఫ్ పసిఫిక్, కాలిఫోర్నియా, సదస్సు అంశంపై ప్రధానోపన్యాసం చేశారు. డాక్టర్ మనోజ్ పి. జాదవ్, సిఇఒ, ఇషా థెరప్యూటిక్స్, న్యూజెర్సీ, ఔషధ అభివృద్ధిలో అనువాద క్లినికల్ ఫార్మకాలజీ పాత్రపై ప్రసంగించారు. డ్రగ్ సేఫ్టీ.. ఫార్మాకోవిజిలెన్స్ కాన్సెప్ట్ లెక్చర్ డాక్టర్ ఎస్. డి. రాజేంద్రన్, డైరెక్టర్.. హెడ్ ఆపరేషన్స్, ఎస్ సి ఐ టి యు ఎస్ ఫార్మా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై అందించారు. నాల్గవ వక్త మణిపల్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, మణిపల్ ప్రొఫెసర్ సురులివేల్ రాజన్, “ఫార్మాకోమెట్రిక్స్ కాన్సెప్ట్ – డ్రగ్ డిస్కవరీ టు క్లినికల్ ప్రాక్టీస్” పై ఉపన్యాసం ఇచ్చారు. ఏ యు సి ఓ పి ఎస్ మరియు ఇతర ఫార్మసీ కళాశాలల నుండి 350 మంది ఈ సదస్సులో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో, 10 మంది సభ్యులు మధ్యాహ్నం సెషన్ లో ఇ–పోస్టర్ల రూపంలో శాస్త్రీయ పత్రాలను సమర్పించారు మరియు మూడు ఇ–పోస్టర్లకు బహుమతులు ఇచ్చారు. సాయంత్రం జరిగిన సదస్సు విందు సభలో ప్రధాన అతిథిగా ప్రొఫెసర్ టి.వి. నారాయణ, అధ్యక్షుడు – ఎస్ఇఎఆర్ ఫార్మ్ ఫోరమ్ హాజరయ్యారు. ప్రొఫెసర్లు, విశ్రాంత ఏ యూ ఫార్మసీ ఫ్యాకల్టీ, పూర్వ విద్యార్థులు మరియు ఇతర ప్రముఖులు, విద్యార్థులు, పరిశోధకులు మొదలైన వారు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో 11 మంది ఉద్యోగ విరమణ

- ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి
- జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి



**విశాఖపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ ,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో తన కుటుంబము కంటే అధిక కాలాన్ని సంస్థ కొరకు పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న జోనల్ కమిషనర్ కె.కనక మహాలక్ష్మి, మజ్దూర్ బి.పైడిరాజు, పి.హెచ్ వర్కరు బి.అప్పారావు, 8 మంది పొరుగు సేవ పీహెచ్ వర్కర్లు తో కలిపి మొత్తం 11 మంది ఉద్యోగ విరమణ పొందారని, వారందరి శేష జీవితాలు ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్లు చేతుల మీదుగా ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ సుమారు రూ.12 లక్షల 87 వేల రూపాయలను అందించి పూలమాలలతో సత్కరించి, నూతన వస్త్రాలను, జ్ఞాపికలతో అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి సూపరింటెండెంట్ లు రియాజ్ ,ఈటి శ్రీనివాసరావు,జెమ్స్ యూనియన్ నాయకులు, జివిఎంసి ఉద్యోగులతో పాటు మాజీ ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 13 వ వార్డు దారపాలెంలో ప్రభుత్వ భూములు కబ్జా

- చక్రం తిప్పుతున్న వీఆర్వో

సూర్య ఎఫెక్ట్



**ఆరిలోవ, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలోగల దారపాలెం సర్వేనెంబర్ 15/12 లో కొండ పోరంబోకు ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి. గతంలో దారపాలెం ప్రభుత్వ స్థలాల్లో విశాఖ జిల్లా కలెక్టర్ 19 ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళ్తే చినగదిలి మండలం విఆర్ఓ, ఓ రౌడీ షీటర్ వరం, ఓ ఎస్సై స్థానిక కార్పొరేటర్ కెల్లా అండతో కబ్జాదారులు 400 గజాలు, నాలుగు కోట్ల విలువైన స్థలంలో షెడ్లు నిర్మాణం చేపట్టి వాటికి కరెంట్ మీటర్ వేసి అమ్మకానికి సిద్ధం చేశారు. అనే కథనాన్ని సూర్య దినపత్రికలో ప్రచురించడంతో విశేష స్పందన లభించింది. చినగదిలి మండలం రూరల్ తహసిల్దార్ పాల్ కిరణ్ వెంటనే స్పందించి ఆక్రమించిన 400 గజాల స్థలం ప్రభుత్వ కొండ పోరంబోకు స్థలమని నిర్ధారించారు. కబ్జాదారులకు విఆర్ఓ తో నోటీసులు పంపించగా తిరస్కరించారని అందువలన ఆ షెడ్ల లకు నోటీసులు అంటించినట్లు తెలిపారు. వాటిపై ఎటువంటి హక్కులు లేవని ఈ కట్టడాలపై విచారణ జరిపి ఆ స్థలంలో ప్రభుత్వ బోర్డు ను తొలగించి షెడ్డులు నిర్మాణం చేపట్టిన కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హెచ్చరించారు.




## ఇకపై జీఎస్ డ బ్ల్యూఎస్ లో మూడంచెల విధానం

### – నూతన డిప్యూటీ ఎంపీడీవోలకు ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ విజయకృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో గ్రామ సచివాలయాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా గ్రామ వార్డు సచివాలయాల శాఖలో మూడు అంచల విధానాన్ని ప్రవేశపెట్టారు. దీనికి అనుగుణంగా మండల స్థాయిలో జి ఎస్ డబ్ల్యూఎస్ విధులకు సంబంధించి నూతనంగా డిప్యూటీ ఎంపీడీవోల పోస్టులను కొత్తగా ఏర్పరచుగా అనకాపల్లి జిల్లాకు సంబంధించి 24 మండలాలు 24 మంది డిప్యూటీ ఎంపీడీవోలు మరియు జీవీఎంసీ, మున్సిపాలిటీలకు సంబంధించి 3 యు ఎల్ బి పోస్టుల్లో 3 అధికారులను నియమించారని జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారిని మంజుల వాణి తెలిపారు. శనివారం నూతనంగా నియామకమైన డిప్యూటీ ఎంపీడీవోలకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ జాహ్నవి లు నియామక పత్రాలు అందించి వారి విధులు సక్రమంగా నిర్వహించాలని జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేయాలని ఆదేశించారని గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారిని మంజులవాణి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్ ఆర్ కాలనీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలు

### – హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

**అచ్చుతాపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** గురువారం 27 నవంబర్ రాత్రి సుమారు 8 గంటల సమయంలో పూడి ఆర్ ఆర్ కాలనీ సమీపంలో ఒక మతిస్థిమితం లేని వ్యక్తి ని ఎలమంచిలి వైపు వెళుతున్న కారు ఢీకొనడంతో తనను వెంటనే అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్న సంఘటన జరిగింది తాను చికిత్స పొందుతూ మరణించినాడు . దీనిపై వెదురువాడ వీఆర్వో నుండి రిపోర్ట్ తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది కానీ ఈ వ్యక్తి



యొక్క వివరాలు తెలియడం లేదు కావున ఈ ఫోటో మీడియా ద్వారా తెలియపరుచుతున్నాం ఈ వ్యక్తికి సంబంధించిన బంధువులు ఎవరైనా ఉంటే అచ్చుతాపురం పోలీసు వారికి కాంటాక్ట్ చేయమని అచ్చుతాపురం సి ఐ చంద్ర శేఖర్ రావు ఎస్ ఐ లు సుధాకర్ వెంకట్రావు తెలియపరిచారు

# రైతుకు తక్కువ పెట్టుబడి- అధిక దిగుబడులు

**మునగపాక, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మునగపాక గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ( ఆత్మ ) వ్యవసాయ శాఖ నానోయూరియా ప్రదర్శన కేత్రమూ మరియు జీవన ఎరువులు ప్రదర్శన కేస్త్రం పరిశీలించడానికి గాను ఆత్మ పథక సంచాలకులు పిడి అప్పలస్వామి , మునంపాక, వాడ్రపల్లి గ్రామంలో నానో యూరియా ప్రదర్శన క్షేత్రము పరిశీలించారు , ఆయన రైతులతో మాట్లాడుతూ.. నానో యూరియా స్ప్రే చేయడం ఉపయోగాలు గురించి రైతులకు తెలిపారు , ఒక ఎకరాకు 500 మి.లీ చొప్పున నానో యూరియా స్ప్రే చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రైతులు ఈ నానో యూరియా స్ప్రే చేసుకోవడం వలన వరి పొలం పైరు పచ్చగా ఉంటుందని తెలిపారు, ఈ నానో యూరియా స్ప్రే చేయడం వలన వరి పొలం వేపుగా పెరుగుతుందని ఈ నానో యూరియా 500మి.లీ ఖరీదు 225 రూపాయలని తెలిపారు, ఈ నానో యూరియా ని అన్ని రకాల పంటలకు వాడుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ నానో యూరియా పశుగ్రాసం మరియు గడ్డి కి స్ప్రే చేయడం వలన గడ్డి పచ్చగా వేపుగా పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా చూచుకొండ గ్రామంలో జీవన ఎరువులు ప్రదర్శన క్షేత్రం యొక్క ఉపయోగాలు గురించి రైతులకు వివరించారు, ఈ జీవన ఎరువులు అయినటువంటి, అజిటో బ్యాక్టీరియా,



పాస్ఫ బ్యాక్టీరియా, అజో స్పైరిలం ఒంటి జీవన ఎరువులు వాడడం వలన భూమి సారం పెరుగుతుందని ఈ ప్రదర్శన క్షేత్రం యొక్క ముఖ్య ఉద్దేశం అని చూచుకొండ రైతులకు తెలిపారు, పతి రైతు కూడా జీవన ఎరువులు అయినటువంటి కె.ఆర్.బి, పి.ఎస్.పి. వంటి జీవన ఎరువులుని వాడాలని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ అప్పలస్వామి రైతులకు వివరించారు. ఒక ఎకరాకు 500 మి.లీ చొప్పున పొడిగత్తంలో కలుపుకొని పొలంలో జల్లు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జోష్ణ కుమారి, ఆత్మ ఏటీఎం పి.రామకృష్ణ, రైతులు వాడ్రాపల్లి మల్ల శేషు, చూచుకొండ గ్రామం రైతు లు పెంటకోటి శివ, పెంటకోట హరే రామ్ రైతులు పాల్గొన్నారు.

# శారదానది ప్రాంతంలో ఇసుక ట్రాక్టర్ల జాతర

### – పేరుకే ఉచితం..అంతా అక్రమం

### – ప్రభుత్వ అధికారులు కనుసన్నల్లో ఇసుక రీచ్‌లు

### – అనుమతులు లేని ఇసుక వేలం పాటలు

**దేవరాపల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలోని శారదా నది పరివాహక ప్రాంతాలలో ఇసుక ట్రాక్టర్ల జాతర జరుగుతుంది. ఉచిత ఇసుక పేరుతో అక్రమార్కులు లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ జేబులో నింపు కుంటున్న సంఘటన అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలంలో చోటు చేసుకుంది. దేవరాపల్లి మండలంలోని రాజకీయ నేతల అండ దండలతో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి పూట ఇసుకను జేసిబిలతో తీసి పగట పూట ట్రాక్టర్లు ద్వారా దర్జాగా తరలించకు పోయి విక్రయిస్తూన్నారు. మండలంలోని తెనుగుబూడి, తామరబ్బ, వెంకటరాజుపురం, తిమిరాం, వేచలం, బోయిల కింతాడతో పాటు మరి కొన్ని గ్రామాలు శారదా నది పరివాహక ప్రాంతంలో ఉండటం వల్ల తరచూ ఇక్కడ ఇసుక లభిస్తుందన్నారు. మొంథా తుపాను వల్ల రైవాడ గేట్లు తెరవడంతో శారదా నదిలో ఇసుక కుప్పలు తెప్పలుగా వచ్చి చేరింది. ఇదే అదునుగా కొంత మంది ఇటువంటి అనుమతులు లేకుండా లక్షలాది రూపాయలకు వేలం పాటలు నిర్వహించి ప్రభుత్వానికి రావలసిన సొమ్మును ఇసుక అక్ర మార్కులు కాజేస్తున్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా వ్యాపారం సాగిస్తున్న, పోలీసు రెవిన్యూ అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు వదిలేస్తుండడంతో అక్రమార్కులకు జంకు బొంకు లేకుండా దర్జాగా ర్యాంపులను వేసి మరి ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలించి పోతున్నారు.కొన్ని ట్రాక్టర్లుకు కావలసిన కాగితాలు లేకపోయినా, కనీసం డ్రైవర్లుకు లైసెన్సులు లేక పోయిన విచ్చల విడిగా ఇసుక తరలింపు చేపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసి వాగులు, వంకలు నదీ ప్రాంతాల్లో భారీ గుంతలు ఏర్పాటు, నదులపై బ్రిడ్జిలు కూలిపోతున్న పరిస్థితులు ప్రమాద భరితంగా ఉన్నప్పటికీ అధికారులు స్పందించక పోవడం అన్యాయమన్నారు. కొన్ని చోట్ల నదుల ఒడ్డున ఉన్న పెద్ద పెద్ద చెట్లను సైతం తొలగించి జెసిబితో రహదారులు ఏర్పాటు చేసి ఇసుకను రోజు పదుల కొద్ది ట్రాక్టర్ల ద్వారా తరలించకపోయి విక్రయి స్తున్నారు. నదులు నుండి ఇసుక ఒడ్డుకు తీసుకు వచ్చి కుప్పలు కుప్పలుగా వేసి రాత్రి పూట లారీతో సైతం విక్రయిస్తు న్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ లోడ్ కు



రూ.2500 లు వరకు నది పరివాహక ప్రాంతంలో విక్రయిస్తున్నారని, అది ఇతర ప్రాంతాలకు తరలించి మూడు వేల నుండి 4 వేల వరకు టాక్టర్ లోడ్ విక్రయిస్తున్నారు. సామాన్యుడికి ఉచితంగా ఇసుక అందించాలని ప్రభుత్వం చెబుతుంటే అదే సామాన్యుడు ఇసుకను కొనుక్కోలేని పరిస్థితి ప్రస్తుతం దేవరాపల్లి మండలం చుట్టు ప్రక్కల మండలంలో నెల కుంది.

### – పట్ట పగలు ఇసుక ట్రాక్టర్లు బహిరంగంగా దోపిడీ

దేవరాపల్లి నాలుగు రోడ్లు మధ్య నుండి బహిరంగంగా ట్రాక్టర్లు



ద్వారా ఇసుకను తరలించుకుపోతున్న పట్టించు కోకపోవడం చూస్తుంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు అక్రమార్కులకు ఏ విధంగా సహకరిస్తున్నారో ఇట్టే అర్థమవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి.వెంకన్న తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేదంటే సోమవారం జిల్లా కలెక్టర్ వారికి పిజిఆర్ఎస్ లో పిర్యాదు చేసి విజిలెన్స్ అధికారులకు ప్రత్యేకమైన ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను కోరుతామని వెంకన్న స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

### - డిఐపిఆర్ఓ ఎస్.వి. రమణ

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు నవంబర్ 30తో ముగియనున్న నేపథ్యంలో, పాత్రికేయుల పని నిరంతరంగా సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పొడిగించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె విశ్వనాథన్ ఉత్తర్వులు జారీ చేశారు.డిసెంబర్ 01, 2025 నుండి జనవరి 31, 2026 వరకు లేదా కొత్త కార్డులు జారీ చేసే ప్రక్రియ ముందుగా పూర్తయ్యేవరకు ఈ పొడిగింపు అమల్లో ఉంటుందని డిఐపిఆర్ఓఎస్ వి రమణ తెలిపారు. ప్రస్తుతం నవంబర్ 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి విధుల్లో కొనసాగుతున్న పాత్రికేయులకు మాత్రమే ఈ గడువు పొడిగింపు వర్తిస్తుందని స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులు తమ పత్రికా యాజమాన్యాల సిఫార్సు లేఖలను డిసెంబర్ 01, 2025 నుంచి జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో సమర్పించి సంబంధిత రెన్యువల్ స్లిప్పులను పొందవచ్చని ఆయన సూచించారు. పాత్రికేయుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా డిఐపిఆర్ఓ ఎస్.వి. రమణ తెలిపారు.

## భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలి

**నక్కపల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలంలో ఏర్పాటు కానున్న ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం భూములు ఇచ్చిన రైతుల పిల్లలు పెళ్లి అయిన ఆడపిల్లలకు ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు. ఇళ్లు, భూములు ఇచ్చిన రైతులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక నిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు.






## మద్యం సేవించి వాహనాలను నడిపే వారిని తనిఖీ



**సీతంపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడుపున్న వారిని పెదరామ జంక్షన్ వద్ద శనివారం సీతంపేట ఎస్ ఐ అమ్మన్న రావు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని యువతకు హితవు పలికారు. సీతంపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసమే అభ్యుదయ సైకిల్ యాత్ర

### – డ్రగ్స్ నివారిస్తే నవ సమాజం ఏర్పాటు – ఏఎస్పీ వెంకటేశ్వరరావు హితవు



**పాచిపెంట, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాల నియంత్రణకు కొరకు 'అభ్యుదయం సైకిల్ యాత్ర' ద్వార అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏఎస్పీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం పాచిపెంట పోలీసు శాఖ ఆధ్వర్యంలో పాంచాలి గ్రామంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ప్రారంభించారు. మాదక ద్రవ్యాలు నివారణ నినాదంతో ప్రజలకు, యువతకు, విద్యార్ధులలో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్న సైకిల్ యాత్ర అని పేర్కొన్నారు. విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాధ్ జట్టీ ఐ.పి.ఎస్ మార్గదర్శకత్వంలో, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఈ రోజు పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాంచాలి గ్రామనికి చేరుకోగా, 'అభ్యుదయం సైకిల్ యాత్ర' సిబ్బందిని పార్వతీపురం మన్యం జిల్లా అదనపు ఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు, ప్రజానాయకులు, యువత, విద్యార్ధులు వారిని ఆహ్వానిస్తూ, అభ్యుదయం సైకిల్ యాత్రని కోలాటాలు, వాయిద్యాలు, డిజె, తప్పెటగుళ్ళు, గిరిజన సాంప్రదాయ నృత్యం దింసాతో అసేస జనసమూహం నడుమ వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పంచాలి గ్రామంలో ర్యాలీ గా కోలాటాలు, వాయిద్యాలు, డిజె, తప్పెటగుళ్ళు తో విశేష జన సందోహంతో కలిసి మార్గ మధ్యలో కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నో డ్రగ్స్ బ్రదర్ అను నినాదాలు చేస్తూ, మత్తు పదార్ధాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిపిస్తూ సుమారు 500 మంది పైగా విద్యార్ధులు, ప్రజలు, యువతతో ముందుకు సాగుతూ పాంచాలి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్దులతో మమేకమై వారికి మత్తుపదార్ధాల వలన కలిగే అనర్ధాలు, వాటిని అరికట్టడానికి చేపట్టే చర్యలు గురిండి జిల్లా అదనపు ఎస్పీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. దృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని తెలిపారు. అలాగే యువత భవిష్యత్తును కాపాడేందుకు విద్యాసంస్థలను మత్తు రహిత ప్రాంతాలుగా మార్చడం అవసరం అన్నారు. దేశానికి యువతే వెన్నుముక అని అలాంటి యువత మత్తు పదార్ధాలకు బానిసలు అయ్యి జీవితాలను నాశనం చేసుకోకూడదని తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడిన వారిని శిక్షించడం మాత్రమే సరిపోదని, వారిని తిరిగి సమాజంలో నిలబెట్టేందుకు పునరావాస చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. యువత భవిష్యత్తును రక్షిస్తూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుటలో అందరు తమవంతు బాధ్యతగా ముందుగు రావాలని పిలుపునిచ్చారు. గంజాయి అమ్మినా, కలిగివున్న, తరలించినా నేరమేనని తెలిపారు. ప్రజలు గంజాయి మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1972కు, 100/112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. అనతరం డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాలు చేసారు. అదేవిధంగా పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ సమావేశమైన అందరితో ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి కోలాటాలు, వాయిద్యాలు, డిజె, తప్పెటగుళ్ళు, దిమ్సా నృత్యంతో , 'అభ్యుదయం సైకిల్ యాత్ర' సిబ్బంది విశేష జన సందోహంతో కలిసి మార్గ మధ్యలో కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ, మత్తు పదార్ధాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిపిస్తూ సుమారు విద్యార్ధులు,ప్రజలు, యువతతో గురువునాయుడు పేట గ్రామం మీదుగా ముందుకు సాగుతూ పాచిపెంట గ్రామానికి చేరుకున్నారు. విద్యార్థులు, యువత ర్యాలీతో పాటు నడుస్తూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సంఘీభావం తెలిపారు. ఈ రోజు ఈ కార్యక్రమంలో సాలూరు రూరల్ సిఐ రామకృష్ణ, కొటియ సిఐ క్రాంతి కుమార్, సాలూరు పట్టణ సిఐ అప్పలనాయుడు, పాచిపెంట ఎస్సై వెంకట సురేష్, మక్కువ ఎస్సై వెంకట రమణ, , ఈగల్ సిబ్బంది, ఏ ఎం సీ చైర్మన్ ఎం.సూర్యనారాయణ, పాంచాలి సర్పెంచ్ జి.యుగంధర్, జి ఎన్ పేట పీహెచ్ సీ డాక్టర్, ప్రజా నాయకులు, యువత, విద్యార్ధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం, నవంబర్ 28, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామంలో నిరుపేదలకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్దిదారులతో మాట్లాడుతూ పట్టాలు పొందిన లబ్దిదారులంతా సత్వరమే ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు, గృహ లబ్దిదారులు పాల్గొన్నారు.

## వీగిన పాలకొండ మండల పరిషత్ బడ్జెట్ తీర్మానం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండల కార్యాలయంలో శనివారం ఎంపీపీ భాను అధ్యక్షతన ప్రవేశపెట్టిన బడ్జెట్ తీర్మానం తిరస్కరించబడింది. 12 మంది సభ్యులకు 8 మంది ఎంపీటీసీలు హాజరయ్యారు. బడ్జెట్కు అనుకూలంగా ఇద్దరు.. వ్యతిరేకంగా ఆరుగురు ఓటు వేయడంతో తీర్మానం వీగినట్టు, సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు ఎంపీడీవో విజయరంగారావు తెలిపారు. వాస్తవానికి 12 మందిలో 9 వైసీపీ, 3 టీడీపీ గెలుచుకుంది. తాజాగా ముగ్గురు జనసేనలో చేరారు.

## మావుడి సోదరులను పరామర్శించిన రాజకీయ ప్రముఖులు

### మాజీ ఎమ్మెల్యే జోగారావు , ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పరామర్శ



**మక్కువ, నవంబర్ 29, (మేజర్ న్యూస్) :** మాతృవియోగం చెందిన సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ వైఎస్ఆర్సిపి నాయకులు మావుడి శ్రీనువాసరావు, మావుడి రంగునాయుడు, మావుడి తిరుపతి రావుల మాతృమూర్తి స్వర్గీయ మావుడి అరుణమ్మ ఇటీవల పరలోక ప్రాప్తి పొందారు. మాతృ వియోగం చెందిన మావుడి సోదరులను శనివారము నాడు పార్వతీపురం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు , ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మక్కువ లో మావుడి వారి స్వగృహ మందు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట పలువురు నాయకులు కూడా ఉన్నారు.



## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### సీతారాంపురంలో వైద్య శిబిరం నిర్వహణ : తనిఖీలు నిర్వహించిన డాక్టర్ తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ఎటు వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ముందు జాగ్రత్త చర్యగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ వెల్లడించారు. మండలంలోని కొంకడివరం పంచాయతీ సీతారాంపురం గ్రామంలో శనివారం గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం104 ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరు మలప్రసాద్ తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్యాధికారి డాక్టర్ తిరుమల ప్రసాద్ తగు సూచనలు, సలహాలను అందజేశారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, వృద్ధుల కు అవసర మైన మందులను104 ద్వారా అందజేయడంతో పాటు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్ తిరుమల ప్రసాద్ తెలియ జేశారు. అదే విధంగా ఈవైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులను అందజే శారు. వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ మాట్లాడు తూ గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా వైద్య సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్ లలో పూర్తి స్థాయిలో మందులు కొరత లేకుండా చూడాలని వైద్య సిబ్బందికి తెలియజేశారు. అదే విధంగా 104 వాహనాల్లో దీర్ఘ కాలిక వ్యాధులకు సంబంధించిన తనిఖీలు నెలవారీ నిర్వహించాలని బిపి, మధుమేహం తదితర మందులను పూర్తి స్థాయిలో అందించాలని వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గరుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ విజిటర్ చింతాడ ఉదయ కుమారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేనలోకి 60 కుటుంబాలు చేరిక

– కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాధవి




**నెల్లిమర్ల, నవంబరు 29, మేజర్ న్యూస్ :** మండలంలోని తంగుడిబిల్లి గ్రామానికి చెందిన 60 కుటుంబాలు వైసిపిని వీడి జనసేన పార్టీలో చేరాయి. భోగాపురం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వారికి జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో జనసేన పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తుందని చెప్పారు. జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ విలువలతో కూడిన నాయకత్వం చేస్తున్నారని తెలిపారు. తంగుడిబిల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున పార్టీలో చేరడం మా బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. గ్రామంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. రెడ్డి నారాయణరావు, చందక అప్పలనాయుడు, పల్లి శ్రీను, రెడ్డి సత్యం, రెడ్డి రామారావు, చందక అప్పలనాయుడు, మురళి, బొబ్బాది పైడినాయుడు తదితర కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని చెప్పారు. ఎమ్మెల్యేతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని చెప్పారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంబంగి



**తెర్లాం, నవంబరు 29, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జగన్నాధవలస గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన బాధిత కుటుంబాలను బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే వెంకటచనాపల్లి నాయుడు శనివారం పరామర్శించారు గ్రామానికి చెందిన దేవరపు సత్యం మరియు పీ సా శ్రీనివాస రావులు మరణం వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు వారి కుటుంబాలను ఓదార్చి పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు .అదే విధంగా ఆ రెండు కుటుంబాలకు మనో ధైర్యాన్ని నింపారు. మృతి చెందిన ఆ ఇరువురు ఆత్మలు శాంతించాలని వారి ఆశీస్సులు నిండుగా మీకు ఉండాలని భగవంతున్ని కోరుకున్నారు .ఈ సందర్భంగా ఆయన తో పాటు జడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు మండల వైస్ చైర్మన్ చేపేన సత్యనారాయణ ప్రతినిధి పి అప్పలరాజు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు తెంటు సత్యం నాయుడు పలు గ్రామాల వైఎస్ఆర్సిపి సర్పంచులు నాయకులు కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

## విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి మృతి



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** ఆరితోట గ్రామానికి చెందిన విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి కుప్పిలి రామారావు శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. గ్రామ కరణంగా ఉద్యోగజీవితాన్ని ఆరంభించిన ఈయన విఆర్వో, నుంచి సీనియర్ అసిస్టెంట్ గా మండలములో సుదీర్ఘ కాలం పనిచేసి మెంటాడలో పదవీ విరమణ పొందారు.ఇతని భార్య రాజేశ్వరమ్మ హెచ్ఎం గా రిటైర్ కాగా పెద్ద కుమారుడు అమెరికాలో స్థిర పడ్డాడు. ఇంకా ఇద్దరు కుమారులు వివిధ కార్పోరేట్ సంస్థల్లో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. వీరి అకాల మరణానికి చింతిస్తూ సర్పంచ్ పెంకి పుష్పమ్మ, మాజీ సర్పంచ్ భీమయ్య, శిష్ట కరణం మండల అధ్యక్షులు పీవీ సత్యారావు,విశ్రాంత ప్రొఫెసర్ ఆరికతోట కనకరాజు,సత్యసాయి భజన మండలి సభ్యులు, విశ్రాంత ఎంఈవో జార్జ్ ఎబినిజర్, గ్రామస్థులు కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.

# ఎంపీడీవోగారు తీరు మార్చుకోండి

– ఏకపక్షంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు – ప్రజా ప్రతినిధుల ప్రోటోకాల్ ఉల్లంఘించడంపై సభ్యుల మండిపాటు

– మండల బడ్జెట్ సమావేశంలో ఎంపీడీవోను నిలదీసిన సభ్యులు



**పూసపాటిరేగ, నవంబరు 29, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యక్రమాలకు పక్ష పాతంగా వ్యవహరిస్తూ, ప్రోటోకాల్ ను అమలు చేయకపోవడంపై ఎంపీడీవో రాధిక పై వైకాపా సభ్యులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మండల బడ్జెట్ సమావేశం సమావేశ మందిరంలో మండల అధ్యక్షు రాలు మహంతి కళ్యాణి అధ్యక్షతన ఎంపీడీవో రాధిక ఆధ్వర్యంలో శనివారం జరిగింది. సభ ప్రారంభం కాగానే ఎంపీడీవో రాధిక తీరుపై వైకాపా పతివాడ అప్పలనాయుడు, తల్లాడ రమేష్ మండిపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాల విషయంలో నిరంకుశ వైఖరిని అవలం బించడమే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాల విషయంలో ప్రోటోకాల్ ను విస్మరించడం ఎంతవరకు సమంజసం అంటూ వేదిక ఉన్న ఎంపీడీవో రాధిక తీరును తప్పుపట్టారు. పిఎం కిసాన్,, అన్నదాత సుఖీభవ పథకాల సదస్సును కుములి గ్రామంలో నిర్వహించగా ప్రోటోకాల్ ప్రకారం ఎంపీపీ, జడ్పిటిసి లను ఎందుకు పక్కన పెట్టేసారు అంటూ ఎంపీడీవో తీరుపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల బ్యానర్లో ప్రోటోకాల్ ప్రకారం ఎంపీపీ, జడ్పిటిసి లను ఎందుకు చేర్చలేదు అంటూ ఎంపీడీవో ఏకపక్ష వైఖరిపై సభ్యులు పతివాడ అప్పలనాయుడు, రమేష్ ఆక్షేపన వ్యక్తం చేశారు. అదే విధంగా అల్లాడ పాలెం లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా తమకు అన్యాయమే జరిగిందంటూ మండిపడ్డారు.

ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధించి సమాచారాన్ని ముందుగా అధికారులకు తెలియజేయాల్సి ఉన్నప్పటికీ తన సొంత గ్రామం అయినప్పటికీ ముందుగా అధికారులు తనకు ఎందుకు తెలియజేయలేదు అంటూ మండల ఉపాధ్యక్షులు అల్లాడ రమేష్ అధికారుల తీరుపై అక్రోసాన్ని వెళ్ళగక్కారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ జనసేన పార్టీ జెండాలు కట్టడంలో ఆంతర్యం ఏమిటంటూ ఎంపీడీవో రాధికను ప్రశ్నించారు. దీనితో ఎంపీడీవో రాధిక కల్పించుకొని ధాన్యం కొనుగోలు కేంద్రం వ్యవసాయ శాఖ చూస్తోందని, ఈ విషయమై మండల వ్యవసాయ అధికారినితో చర్చిస్తానని చెప్పినప్పటికీ సభ్యులు శాంతించలేదు. మండలంలో ముగ్గురు అధికారుల పరిస్థితి చాలా ఘోరంగా వ్యవహరిస్తున్నారని అందులో మీరు ఒకరంటూ ఎంపీడీవో రాధికను సభ్యుడు అప్పలనాయుడు నిందించడమే కాకుండా పద్ధతి మార్చుకోకుంటే వైసీపీ తరఫున తాము రోడ్లు ఎక్కి నిరసన తెలియజేయాల్సి ఉంటుందని సభ్యులు ఘాటుగానే హెచ్చరించాల్సి వచ్చింది.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపే వరకు పోరాటం చేస్తాం



**గుర్ల, నవంబర్29, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ఆగేవరకు పోరాటం చేస్తామని విపక్ష నేత బొత్స సత్యనారాయణ కుమార్తె అనూష స్పష్టం చేశారు.శనివారం గుర్ల,గోషాడ, గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో బొత్స అనూష పాల్గొన్నారు. విద్యార్థులు,షాపు యజమానులు తో మాట్లాడి సంతకాలు సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బొత్స అనూష మాట్లాడుతూ రాష్ట్రంలోని వైద్య విద్యా రంగం ప్రైవేట్ బంధువుల హస్తగతం కానీయాలన్న ఉద్దేశ్యంతో ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పి.పి.పి(పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్) విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించి,లాభదాయక రంగంగా మార్చేయత్నం చేస్తోంద అన్నారు.పులి రాజు మాట్లాడుతూ వైసిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా గ్రామాల పార్టీ కమిటీలు, అనుబంధ విభాగాల,మహిళా కమిటీ,యువజన విభాగం విద్యార్థి విభాగం, రైతు విభాగం,బిసి విభాగం, ఎస్ సి విభాగం,సోషల్ మీడియా విభాగం నియామకం పూర్తి చేయాలని అన్నారు.మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ లాభాల దిశగా నడిపిస్తే, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల వైపు నిలబడి ప్రజా హక్కులను కాపాడే దిశగా పోరాటం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శీర అప్పలనాయుడు,బెల్లాన బంగారునాయుడు,వైస్ ఎంపిపి తోట తిరుపతరావు, రాష్ట్ర ఆర్టిఐ వింగ్ కార్యదర్శి కెంగువ మధుసూదన రావు,బోళ్ల సుబ్రహ్మణ్యం,జమ్ము స్వామినాయుడు, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులుకెల్ల సురేష్ ఆయా గ్రామాల సర్పంచులు,వైస్ సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,రెండు గ్రామాల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయ శాఖలు ప్రభుత్వ సర్వేల అమలుపై ఎంపీడీవో సమీక్ష



**బాడంగి, నవంబర్29, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ఎస్. రామకృష్ణ అధ్యక్షతన మండలంలోని అన్ని సచివాలయ శాఖలకు చెందిన నోడల్ సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ సేవలు మరియు పథకాలు ఈకేవైసీ, బయోమెట్రిక్ అటెండెన్స్, బయోమెట్రిక్ అప్డేషన్, కౌశలం, రైతన్న–మీ కోసం పిజిఆర్ఎస్, పెన్షన్ క్యాష్ విత్డ్రా, పెన్షన్ పంపిణీ కార్యక్రమాల విధి విధానాలు అమలు పై ఎంపీడీవో సమీక్ష సమావేశం నిర్వహించారు సమయపాలన పాటించాలని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు చేరవేయాలని ప్రభుత్వ విధివిధానాలు తెలియపరచాలని సకాలంలో ప్రజలందరికీ సేవలను అందించాలని ఆయన అన్నారు. పనితీరును మెరుగుపర్చేందుకు తగిన సూచనలు సలహాలు ఆయన ఇచ్చారు.

## గొల్లాదిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బాడంగి నవంబర్ 29 మేజర్ న్యూస్ :** మండలంలోని గొల్లాది రైతు సేవా కేంద్రములో శనివారం వెలుగు ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు వెలుగు ఏపిఎం ఏ.రత్నకుమార్, ఏ ఈ స్రవంతి, సి సి లు, వివో ఏ లు రైతులు తదితరులు పాల్గొన్నారు. నాణ్యత ప్రమాణాలతో రైతుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని ఏపిఎం రత్నకుమార్ తెలిపారు.

# కర్లాం గ్రామంలో వైసీపీ సంతకాల సేకరణ



**చీపురుపల్లి నవంబర్ 29 మేజర్ న్యూస్ :** ఏది మంచి ప్రభుత్వమో, ఏది ముంచే ప్రభుత్వమో ఇప్పటికైనా ప్రజలు గ్రహించి కోటి సంతకాల సేకరణలో పాల్గొని కూటమికి బుద్ధి చెప్పాలని వైసీపీ నాయకురాలు బొత్స అనూష అన్నారు. మండలంలోని కర్లాం గ్రామంలో కోటి సంతకాల సేకరణలో భాగంగా ఇంటి వద్దకు వెళ్లి సంతకాల సేకరణ శనివారం చేపట్టారు. ఆమెతో పాటు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, బెల్లాన త్రినాధ్, స్థానిక సర్పంచ్ బాణన భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, ఎంపీటీసీ బాణాన రామరత్నం, రమణ వైస్సార్సీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరించి ప్రజలకు అర్థమయ్యే లా కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ అరాచక పాలనను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏది మంచి ప్రభుత్వమో, ఏది ముంచే ప్రభుత్వమో ఇప్పటికైనా గ్రహించాలని వివరించారు. కార్యక్రమంలో రామరత్నం, ప్రభాత్, కర్రోతు ప్రసాద్, ఈశ్వరావు, కొయ్యన రమణ, లక్ష్మీనారాయణ, దాలినాయుడు పాల్గొన్నారు.

# భాషా ఉద్యమాలకు ఊపిరిపోసిన ఉత్తరాంధ్ర

## సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెలకపల్లి రవి



**నెల్లిమర్ల, నవంబరు 29, మేజర్ న్యూస్ :** భాషా ఉద్యమాలకు ఊపిరి పోసింది ఉత్తరాంధ్ర అని సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి అన్నారు. నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం నిర్వహణలో ప్రిన్సిపాల్ కందుల రేఖ అధ్యక్షతన శనివారం గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తెలకలపల్లి రవి మాట్లాడుతూ భాషా ఉద్యమాలకు ఊపిరి పోసింది ఉత్తరాంధ్రేన ని, ఇది ఉత్తి ఆంధ్ర కాదని ఉత్తమాంధ్ర అని కీర్తించారు. నాటి సామాజిక పరిస్థితుల్లో స్త్రీ పక్షాన నిలిచిన వారు గురజాడ అని చెప్పారు. గురజాడ ఆనాడే ఆధునిక మహిళ చరిత్ర తిరగరాస్తుందని చెప్పారని గుర్తుచేశారు.

కన్యాశుల్కానికి నిజమైన నాయక మధురవాణి అని కీర్తించారు. చీకటి దివాకర్ మాట్లాడుతూ రేపు జరగబోయే గురుజాడ చైతన్య ఉత్సవానికి విద్యార్థులు, అధ్యాపకులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. న్యాయవాది ఎస్ ఎస్ ఎస్ ఎస్ రాజు మాట్లాడుతూ గురజాడ స్త్రీ అభ్యుదయవాదని, స్త్రీని గౌరవించాలని, స్త్రీల పట్ల, తల్లిదండ్రుల పట్ల, అభిమానం చూపించాలని చెప్పారు. అనంతరం సాగి శివ సీతారామరాజు కళా పీఠం తరపున 50 పుస్తకాలను కళాశాల విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు ఎం.రమా గీతా దేవి, ఐక్యూఎసి కోఆర్డినేటర్ జీవీఎస్ జయపాల రావు, వైస్ ప్రిన్సిపల్ డి.అప్పారావు, పి.జయలక్ష్మి, బి.శుభ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో 'దేవుడు' సేవలు భేష్ : ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి



**భోగాపురం, నవంబర్ 29: మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో తన కంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించిన వ్యక్తుల్లో రొంగలి దేవుడు ఒకరిని ఎంపిపి ఉప్పాడ అనూషారెడ్డి అన్నారు. శనివారం భోగాపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బోర్ మెకానిక్ గా పదవీ విరమణ చేపట్టిన దేవుడిని జిల్లా ఉన్నతాధికారులతో పాటు సిబ్బంది ఘనంగా సత్కరించారు. వృత్తిపరంగా విశిష్టమైన సేవలు అందించిన వ్యక్తిగా ముద్ర వేసుకున్న వారిలో తనకు తానే సాటిగా పేరుగాంచిన వారిలో దేవుడు ఒకరన్నారు. సమయపాలన, సేవాగుణం కలిగి ఉండాలంటే ఎంతో నేర్పు, ఓర్పు అవసరమని అనుకున్న మాట ప్రకారం కట్టుబడి ఉన్న వ్యక్తిగా ఆయన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని అతిథులంతా కొనియాడారు. అనంతరం పదవీ విరమణ పొందిన దేవుడు అతని సతీమణికి పుష్ప మాలలు వేసి మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారుడు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, రిటైర్డ్ సిఈ రాజేశ్వరరావు, రిటైర్డ్ ఈఈ వెంకటరావు, రిటైర్డ్ ఈఈ మాధవరావు, బొబ్బిలి డిఈ ఢిల్లేశ్వరరావు, డీఈఈ వైకుంఠంనాయుడు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రావివలసలో అక్రమ లేఅవుట్

## – నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు

**చీపురుపల్లి నవంబర్ 29 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి మండలంలో అక్రమ లేఅవుట్ లు వెలుస్తున్నాయి. అధికారికంగా ఎటువంటి అనుమతులు లేకుండా వేస్తున్న లేఅవుట్లు పట్ల అధికారులు కూడా నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నతీరుపై స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని రావివలస రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 164 లో 10 నుండి 27 వరకు, సర్వే నెంబరు 166 లో ఒకటి, రెండు, మూడు నాలుగు పార్టలో సుమారు 12 ఎకరాలలో శ్రీ కనకమహాలక్ష్మి టౌన్షిప్ పేరుతో అధికారిక అనుమతులు లేకుండా లేఅవుట్ వేసారు. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో గల రావివలస రెవెన్యూ పరిధిలో నిర్మాణం జరిపిన అనుమతులు లేని లేఅవుటుపై సంబంధిత తహాసిల్దార్ డి ధర్మరాజు ను వివరణ కోరగా తమ కార్యాలయం నుండి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. అలాగే చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్ ని సంప్రదించగా పంచాయతీ నుండి సదరు లేఅవుట్ కు సంబంధించి ఎటువంటి అనుమతులను ఇవ్వలేదని వివరణ ఇచ్చారు. తమ సిబ్బందితో విచారణ జరిపి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు.





# ఎమ్మెల్యే బేబీనాయనని కలిసిన యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు విజయగౌరి



**బొబ్బిలి, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ అమలు చేస్తామని 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రకటించింది. మరి ఏ కారణంతోనో అది అమలు కాలేదని యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు విజయగౌరి ఆధ్వర్యంలో కేజీబీవీ ఉపాధ్యాయులు బొబ్బిలి కోటలో గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన)ని కలిసి, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బేబీనాయన తన తరుపున సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

# ఆర్ఎస్కేలు, రైస్‌మిల్లును పరిశీలించిన ఆర్డీవో రామ్మోహనరావు



**బొబ్బిలి, నవంబర్ 28 మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో ఆర్డీవో రామ్మోహనరావు పలు రైస్ మిల్లులను ఇటీవల పరిశీలించారు. ఈ మేరకు పిరడి గ్రామంలో ఉన్న శ్రీరామా ఆగ్రో రైస్ మిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లులో జరుగుతున్న ధాన్యం కొనుగోలు, శుద్ధీకరణ, నిల్వ ప్రక్రియలను మరలా పరిశీలించి సేవల నాణ్యతపై దృష్టి పెట్టాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తహసీల్దార్ ఎం.శ్రీను, సివిస్ డిటి రెడ్డి సాయి కృష్ణ వీఆర్వోలు, ఆర్‌బికె సిబ్బంది రైస్ మిల్లు యజమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లులో జరుగుతున్న ధాన్యం కొనుగోలు, శుద్ధీకరణ, నిల్వ ప్రక్రియలను మరలా పరిశీలించి సేవల నాణ్యతపై దృష్టి పెట్టాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తహసీల్దార్ ఎం.శ్రీను, సివిస్ డిటి రెడ్డి సాయి కృష్ణ వీఆర్వోలు, ఆర్‌బికె సిబ్బంది రైస్ మిల్లు యజమానులు,రైతులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి కుళాయిలు చుట్టూ మురుగు నీరు లేకుండా చర్యలు తీసుకోవాలి : ఎంపిడిఓ రవికుమార్



బొబ్బిలి, నవంబర్ 28, మేజర్ న్యూస్ : గ్రామాల్లో ఉన్న త్రాగు నీటి కుళాయిలు చుట్టూ మురుగు నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ పి.రవికుమార్ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు డిప్యూటీ ఎంపిడిఓ అల్లు భాస్కరరావు తో కలిసి పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ మేరకు బొబ్బిలి మండలంలో జగన్నాధపురం గ్రామంలో తాగునీటి కుళాయిలు తనిఖీ చేసారు. అనంతరం జగన్నాధపురం గ్రామంలో హౌస్ టాక్స్ స్వర్ణ పంచాయతీ సర్వే తనిఖీ చేసినట్టు తెలిపారు. అలాగే బొబ్బిలి మండలంలో కోమటిపల్లి గ్రామంలో స్వర్ణ పంచాయితీ మరియు స్వమిత్వ సర్వేలు తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. బొబ్బిలి మండలంలో చింతాడ గ్రామంలో సచివాలయం తనిఖీ చేసి సిబ్బంది హాజరు ను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. బొబ్బిలి మండలంలో కోమటిపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం సందర్శించడం జరిగింది. బొబ్బిలి మండలం కలవరాయి గ్రామంలో సచివాలయంలో స్వమిత్వ మరియు స్వర్ణ పంచాయతీ తనిఖీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ బీపీఎస్‌పై అవగాహన కల్పించండి

### ప్రజల్లో చైతన్యం తీసుకురండి
### ప్లానింగ్ సెక్రెటరీలకు కమిషనర్ నల్లనయ్య దిశానిర్దేశం





**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 29: మేజర్ న్యూస్ :** నగరంలో అక్రమ నిర్మాణాలు, లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్, బిపిఎస్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ఎక్కువ మంది సద్వినియోగం చేసుకొనేలా ప్రజల్లో చైతన్యం తీసుకురాలని శనివారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ప్లానింగ్ సెక్రటరీలకు ఆయన దిశానిర్దేశం చేశారు. అనధికార భవన నిర్మాణాలకు, లేఅవుట్లకు ఎల్ఆర్ఎస్ బీపీఎస్ ఒక వరం వంటిదని చెప్పారు. అందువల్ల వీటిపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా చైతన్యం తీసుకురాలని తెలిపారు. దీన్ని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కొన్ని పాటలు కూడా రాయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, టిపిఓ అప్పలరాజు, టీపీఎస్ అనిత పాల్గొన్నారు.

## అభ్యుదయ వాది-తెలుగు సాహిత్య సారధి

### – గురజాడ అప్పారావు



**విజయనగరం టౌన్, నవంబరు 29, మేజర్ న్యూస్ :** తెలుగు సాహిత్య సారధి, అభ్యుదయవాది గురజాడ అప్పారావు చిరస్మరణీయుడని వాగ్దేవి సమారాధనమ్ అధ్యక్షురాలు డాక్టర్ స్వప్నహైందవి పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని గురజాడ స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా గురజాడ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. గురుప్రసాద్ మాట్లాడుతూ కన్యాశుల్కం పేరుతో జరగుతున్న సాంఘిక దురాచారపు వికృత రక్కసి కోరల నుండి ఆడవారిని కాపాడి సంఘంపై సమర శంఖాన్ని పూరించగా చీకటి తెరలు తొలగిపోయి జ్ఞానకిరణాలు ఉత్తేజితమయ్యాయని, గురజాడ పేరు తలచుకున్నప్పుడల్లా నరనరాల్లో మానవత్వం పొంగి మానవతా వాదాన్ని మనసు నినదిస్తుందని అన్నారు. ఒట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేల్ తలపెట్టమని ఆయన చెప్పిన మాటలను పాటించాలని తెలుగు జాతికి వెలుగు జాడ గురజాడ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన కె.లహరి, టి.మేథా మాన్వితలకు పుస్తకాలను పతకాలను ప్రదానం చేసారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి, వాగ్దేవి సమారాధనమ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి డాక్టర్ జక్కు రామకృష్ణ, కాగుపాటి నారాయణమూర్తి, ముళ్లపూడి సుభద్రాదేవి, భోగరాజు సూర్యలక్ష్మి, గురజాడ వారసులు వెంకటేశ్వప్రసాద్, ఇందిర, దంపతులు, ప్రముఖ న్యాయవాది దాసరిపద్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల టీచర్లు సమయపాలన పాటించరా

### – రామభద్రపురం మండల సర్వసభ్య సమావేశం సభ్యుల ధ్వజం



**రామభద్రపురం, నవంబరు 29(మేజర్. న్యూస్) :** మండలంలోని చాలా గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించడం లేదని మండల సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రొంపల్లి ఎంపీటీసీ భవిరెడ్డి శంకరరావు మాట్లాడుతూ రొంపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉదయం 11 గంటలైనా కేంద్రాలు తెరవకపోవడంతో పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎందుకు పట్టించుకోలేదని ఐసీడీఎస్ అధికారులను నిలదీశారు. దీనిపై ఐసీడీఎస్ పీవో వరహాలమ్మ మాట్లాడుతూ ఉదయం 9 గంటలకే అంగన్వాడీ కేంద్రాలు తెరవాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని, నిర్లక్ష్యం చూపినవారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో ఉన్న గొల్లవీధిలో తాగునీటి సమస్య ఉందని, ఈ సమస్య పరిష్కరించాలని ఎంపిటీసీ సభ్యులు భవిరెడ్డి చంద్ర సభ దృష్టికి తెచ్చారు. మండల కేంద్రంలోని చినమ్మతల్లి గుడివద్ద విద్యుత్ వైర్లు కిందకు వేలాడడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, దీనిని సరిచేయాలని ఎంపిటీసీ సభ్యులు వసంతుల తిరుపతిరావు కోరారు. సీఎస్ఓటీ సాయికృష్ణ మాట్లాడుతూ మం డలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, వీటిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ట్రసీట్ ఇచ్చిన కొద్ది గంటల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం బిల్లులు జమవుత న్నాయని తెలిపారు. మండలంలో 97 శాతం స్మార్ట్ కార్డులు అందించామన్నారు. రొంపల్లిలో ఉన్న డీలర్లు రేషన్ సరుకులు సరిగా ఇవ్వడంలేదని 20 కేజీలకు 15 కేజీలే ఇస్తున్నారని ఈ అవకతవకలపై ఎన్నో ఫిర్యాదు చేసినా అధికారులు సరిగా స్పందించడం లేదని ఎంపీటీసీ సభ్యులు భవిరెడ్డి చంద్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వీటిపై విచారణ జరుపుతామని తహసీల్దార్ అజా రఫీ జాన్ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో ఆశా వర్కర్ల పనితీరు బాగాలేదని పాతరేగ ఎంపీటీసీ సభ్యులు మడక తిరుపతినాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. డయేరియాపై ప్రజలను అప్రమత్తం చేయడంలో వైద్య సిబ్బంది విఫలమయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో వైద్య సిబ్బంది ముందంజలో ఉండాలని సూచించారు. మం డలంలో మోడల్ చెరువుల ఆధునీకరణకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ఉపాధిహామీ అధికారులను నిలదీశారు. అటువంటప్పుడు ఎమ్మెల్యేతో ఎందుకు శంకుస్థాపన చేయిం చారని ప్రశ్నించారు. మండలంలో సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. రొంపల్లిలో సుమారు 2 ఇళ్లు నిర్మాణాలు లేకపోయి ఎనప్పటికీ వారి అకౌంట్లలో డబ్బులు ఎలా పడ్డాయని ఎంపీటీసీ సభ్యులు భవిరెడ్డి చంద్ర ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఎగువ హరిజన విధిలో పాఠశాల మరమ్మతులకు గురికావడం తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీటీసీ సభ్యులు భవిరెడ్డి చంద్ర విద్యాశాఖాధికారుల దృష్టికి తెచ్చారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరంనకు మండల బడ్జెట్ను సభ్యులు హర్షధ్వానాల మధ్య ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు అప్పికొండ సరస్వతి, ఎంపీడీవో రత్నం, హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్, మండల వ్యవసాయాధికారి అమరా శివ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ చొక్కావు శ్రీరాములునాయుడు, సర్పంచ్లు, ఎంపిటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పండి : వైకాపా నాయకులు



**పూసపాటిరేగ, నవంబరు 29, మేజర్ న్యూస్ :** వైకాపా నాయకులను టార్గెట్ గా చేసి ఆ గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని అసత్య ప్రచారం చేయడం కాదు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 17 నెలల కాలవ్యవధిలో ఎమ్మెల్యేగా నెల్లిమర్ల నియోజకవర్గం మీరు చేసిన అభివృద్ధి ఏమిటో స్పష్టం చేయాలని వైకాపా నాయకులు ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి ప్రశ్నల వర్షం కురిపించారు. పూసపాటిరేగ వైకాపా పార్టీ ప్రధాన కార్యాలయంలో మండల వైకాపా అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు వైస్ ఎంపీపీలు చంటి రాజు, అల్లాడ రమేష్, మండల యువజన నాయకుడు మహంతి శ్రీనివాసరావు, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు మహంతి జనార్ధన రావులతో కలిసి విలేకరుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు అప్పలనాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే గ్రామాలను పర్యటించేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. తామేదో కూటమి మిత్రపక్షమైన తెదేపాను జనసేనకు దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అన్న అపవాదును ఎమ్మెల్యే మాధవి అసత్యలను ప్రచారం చేయడం సరికాదన్నారు. మిత్ర పక్షమైన తెదేపా ఓటు బ్యాంకుతో నిల్లిమర్ల నియోజకవర్గంలో గెలిపించిన తెదేపా నాయకులను దూరం చేసుకున్నది ఎవరో తెలియని విషయం కాదని ఎమ్మెల్యేకు పరోక్షంగా విమర్శనాస్త్రాలను సంధించారు. ఎంపీపీ ప్రాతినిధ్యం వహిస్తున్న పుష్ప ఎంపిటీసీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఎరుకొండ పంచాయితీలో ఎమ్మెల్యే మాధవి పర్యటించి ఆ పంచాయతీలో వీధి దీపాలు, కాలువలను చేయకుండా ఎంపీపీ పట్టించుకోలేదన్న విమర్శలు ఎంతవరకు వాస్తవం అన్నారు. వీధి దీపాలు, కాలువలు పంచాయతీ చేయాలా, లేక ఎంపీపీ చేయిస్తారా అన్న విషయం ఎమ్మెల్యే తెలుసుకోవాలన్నారు. అధికారులు కూడా ప్రోటోకాల్ ను అమలు చేయడంలో పక్షపాతి వైఖరిని అవలంబిస్తున్నారని, మండలంలో ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న వారిలో ముగ్గురు అధికారులు అలా వ్యవహరిస్తున్నారని, వారు తీరు మారకుంటే వైకాపా కూడా రోడ్లెక్కి నిరసన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. మండల వైస్ ఎంపీపీ అల్లాడ రమేష్ మాట్లాడుతూ తన పంచాయతీ అయినా అల్లాడ పాలెంలో తన భార్య సత్యవతి సర్పంచ్‌గా వ్యవహరిస్తున్నారని, ఇదే పంచాయతీ పరిధిలో ఎంపిటీసీ గాను, మండల ఉపాధ్యక్షులుగా అధికారులు ప్రభుత్వ కార్యక్రమమైన ధాన్యం కొనుగోలు కేంద్రంలో జనసేన పార్టీ జెండాలు కట్టడమేమిటంటే అధికారులు తీరును రమేష్ తప్పుపట్టారు. అల్లాడ పాలెం పక్కనే కంది వలస గడ్డ ఉందని, ఆ గడ్డను ఆనుకొని భీమవరం పరిశ్రమ వ్యర్థాలు వలన అల్లాడి పాలెం గ్రామంలో తాగునీరు కలుషితం కావడంతో మాధవి ఎమ్మెల్యే కాకముందు 2009లో జనసేన పార్టీ నాయకులకులతో కోర్టులో కేసులు వేయించారని, తేరా అధికారంలోకి వచ్చేక కోర్ట్ నుంచి స్టే తేవడం ఎంతవరకు సమంజసం అంటూ రమేష్ ఎమ్మెల్యే తీరును ప్రశ్నించారు. ఇప్పుడు అల్లాడి పాలెం అభివృద్ధికి నోచుకోలేదని సర్పంచ్ పట్టించుకోలేదని అవాస్తవాలు మాట్లాడడం ఎమ్మెల్యే మాధవికి తగదు అన్నారు. ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చేక 50 అడుగుల సిసి రోడ్డు మినహా పంచాయతీకి చేసిందేమీ లేదన్నారు. మండల వైకాపా యువజన నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో పార్టీలకతీతంగా 28 పంచాయతీల్లో కూడా ఉపాధి హామీ పథకం కి సంబంధించిన తీర్మానాలను ఇవ్వడం జరిగిందని, వైకాపా నాయకులు వాళ్లనే ఉపాధి హామీ అభివృద్ధి నిలిచిపోయాయి అన్న విషయం వాస్తవం లేదన్నారు.

## గురజాడ స్వగృహాన్ని సందర్శించిన జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్

**విజయనగరం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మహాకవి గురజాడ అప్పారావు స్వగృహాన్ని జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్ రాయ్ శనివారం సందర్శించారు. గురజాడ చిత్రపటాలను, ఆయన వాడిన వస్తువులను రచనలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ గృహాన్ని సందర్శించడం తన అదృష్టమని పేర్కొన్నారు. తన చిన్ననాటి నుంచి గురజాడ రచనలను అధ్యయనం చేశానని చెప్పారు. మహాకవి నివసించిన గృహాన్ని సందర్శించి కొత్త అనుభూతి పొందానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురజాడ వారసులు వెంకటేశ్వర ప్రసాద్, ఇందిర, గురజాడ సంస్కృతిక సమాఖ్య ప్రతినిధులు డాక్టర్ వెంకటేశ్వరరావు, కాపుగంటి ప్రకాష్, డాక్టర్ ఏ గోపాలరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీ ప్రారంభం

### హెచ్.ఐ.వి. అవగాహన ఆవశ్యకతను చాటిచెప్పిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి





**పార్వతీపురం, నవంబర్ 29 (మేజర్ న్యూస్) :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్వతీపురం పట్టణంలోని ఆర్.సి.ఎం.లోని ప్రభుత్వ కార్యాలయ సముదాయంలో ప్రత్యేకంగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పోటీలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన వారికీ హెచ్.ఐ.వి./ఎయిడ్స్ నివారణ, అవగాహన వంటి అంశాలను తెలియజేస్తూ వేసిన వివిధ రకాల ముగ్గులను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఇటువంటి సృజనాత్మక పోటీలు యువతలో మరియు ప్రజలలో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహనను బలోపేతం చేస్తాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, సబ్ కలెక్టర్ వైశాలి, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేసిన పిఏసిఎస్ చైర్మను, డైరెక్టర్లు



**సీతానగరంలో నవంబర్ 29 మేజర్ న్యూస్ :** ఇటీవల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గా నియమితులైన చింతాడ సత్యం, డైరెక్టర్లులు శనివారం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్వతీపురం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను నూతన అధ్యక్షులు, డైరెక్టర్లు కలుసుకొని పూల మాలతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయచంద్ర సహకారంతో తమకు పదవులు వచ్చాయని వాటిని రైతుల కోసం ఉపయోగించి ప్రభుత్వానికి ముఖ్యంగా ఎమ్మెల్యే విజయచంద్రకు మంచి పేరు తీసు కొస్తామని స్పష్టం చేశారు. పిఏసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు గా ఎంపికైన నాయకులకు ఎమ్మెల్యే విజయ చంద్ర శుభాకాంక్షలు తెలియజేసి, వారికి పుష్పగుచ్ఛం, శాలువలతో సత్కరించారు. రైతులకు మంచి సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే వారికీ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపు కోసమే ఎఫ్ఎల్ఎన్ పరీక్షలు

### డైట్ లెక్చరర్లు దత్తి అప్పలనాయుడు, శ్రీనివాసరావు, శశిభూషణ రావులు



**గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా పునాది అక్షరాస్యత మరియు సంఖ్య శాస్త్రం (ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని డైట్ లెక్చరర్లు దత్తి అప్పలనాయుడు, డి.శ్రీనివాస రావు, ఏ.శశి భూషణరావులు అన్నారు. ఈమేరకు గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర, జి.ఎం.వలస తదితర మండలాల్లో జరుగుతున్న బేస్ లైన్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. అనంతరం డైట్ లెక్చరర్లు దత్తి అప్పలనాయుడు, డి.శ్రీనివాసరావు ఏ శశిభూషణరావులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో తెలుగు, ఇంగ్లీషు మరి యు గణితములలో కనీస అభ్యసన సామర్థ్యాలను తెలుసుకొనేందుకు నిర్వహిస్తున్న బేస్ లైన్ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈమేరకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, అసెస్మెంట్ చేసేందుకు వచ్చిన డైట్ విద్యార్థులు మరియు మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లకు సహకరించాలని ఈ సందర్భంగా డైట్ లెక్చరర్లు దత్తి అప్పలనాయుడు, డి.శ్రీనివాసరావు, ఏ శశి భూషణరావులు కోరారు. విద్యార్థులకు అక్షరాలు, పదాలు, అంకెలు చూపించి వారి సామర్థ్యాన్ని గుర్తిస్తారని దీని ద్వారా విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకుని వారు వెనుకబడి ఉంటే తగిన ప్రణా ళికలతో వారి విద్యా ప్రమాణాలను పెంచడానికి కృషి చేయడం జరుగు తుందని డైట్ లెక్చరర్ దత్తి అప్పల నాయుడు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మిరియాల మురళీధరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం



**గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** అన్నదాతల సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని...ఈనేపథ్యం లో రైతులకు ప్రభుత్వం అండగా ఉండేందుకు పంచ సూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతన్నా...మీకోసం కార్యక్రమమును నిర్వహించడం జరుగుతోందని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)అన్నారు.రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం రైతుల కోసం "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని మండల పరిధిలోని చిలకాం గ్రామంలో శనివారం నిర్వహించారు.ఈసంద ర్భంగాఅరకు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ(సత్తి బాబు)తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏగిరెడ్డి నారాయణ రావు తదితరులు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి రైతులకు కరప త్రాలను అందజేయడంతో పాటు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను వివరించారు.

అనంతరం జరిగిన సమావేశంలో నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయంలో పంచ సూత్రాలపై రైతన్నా... మీ కోసం కార్యక్రమంను వారం రోజులు పాటు గ్రామ పంచాయతీల వారీగా ఆయా శాఖల అధి కారుల సమన్వ యంతో నిర్వహించడం జరుగుతుం దన్నారు.అదే విధంగా వ్యవసాయం లో పంచ సూత్రాలు అమలు ద్వారా రైతులకు కలిగే మేలుపై వారి ఇళ్లకు వెళ్లి ప్రజా ప్రతినిధులు, అధికారులు వివరిం చడం జరుగుతుందని సత్తిబాబు తెలిపారు.పంచ సూత్రా లతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతన్న మీకోసం కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిం దన్నారు.ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఏగిరెడ్డి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండలో టీడీపీ బలోపేత వ్యూహంపై పరిశీలకులతో కీలక సమావేశం నిర్వహించిన కిడారి శ్రావణ్ కుమార్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న పాలకొండ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ ఆర్గనైజేషన్ బలోపేతంపై పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పడాల భూదేవి ఆధ్వర్యంలో పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ సాయి బాబా దర్శనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత పాలకొండ పరిశీలకులు, డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ గారితో సమావేశమై నియోజకవర్గ టీడీపీ కమిటీల పునర్వ్యవస్థీకరణ, గ్రామ-మండల స్థాయి నాయకత్వ బలోపేతం, బూత్ కమిటీల పటిష్టీకరణపై విస్తృత చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అప్పల నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు సుమంత్ నాయుడు, సీనియర్ నాయకులు కొండబాబు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కును లబ్ధిదారుకు పంపిణీ





**పార్వతీపురం, నవంబర్ 28, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో పంపిణీ చేసిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర లబ్ధిదారుడు వివరాలు పార్వతీపురం మండలం తాళ్లబురిడి గ్రామానికి చెందిన సిరిపురపు వెంకటరమణ కు 92,188 రూ,,చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర గారు అందజేశారు.ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్ర గారిని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి,ఎమ్మెల్యే విజయచంద్ర గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్యాన్స్ మాస్టర్ కృష్ణకు సత్కారం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని షిర్డీసాయి మందిరంలో డాన్స్ మాస్టర్ భార్గవ్ కృష్ణ ఎంతో మంది విద్యార్థులకు డాన్స్ కళా నైపుణ్యంతో విద్యను అందించారు. ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం డ్యాన్మాస్టార్ భార్గవకృష్ణకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎం. వెంకటేశ్వర రావు, చంటి, యోగనాథ, చంద్రశేఖర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైకుంఠను సస్పెండ్ చెయ్యడం అన్యాయం




**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ డిపో (ఏపీ పిటిడి) నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండోవ రోజు ఉద్యోగులు గేట్ మీటింగ్ పెట్టి ధర్నా చేయడం జరిగింది. ఎం వైకుంఠం ఓడి ఏడిసి ని ఆక్రమణంగా సస్పెండ్ చేయడం అన్యాయమని జిల్లా ఉపాధ్యక్షుడు పిఎల్ రావు ఆందోళన చెందారు. బ్రీత్ అనలైజర్ మిషన్లపై తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. డిపోలో సమస్యలను యాజమాన్యం పట్టించుకోవడం లేదని డిపో కార్యదర్శి వావిలపల్లి రాజేష్ తెలిపారు. యాజమాన్యం అధికారులు మా సభ్యులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. శ్రీ శక్తి పథకం వచ్చిన తర్వాత డ్రైవర్ కండక్టర్ పై దాడులు జరుగుతున్నప్పటికీ స్థానిక మేనేజ్మెంట్ ఉద్యోగులకు ఎటువంటి భరోసా ఇవ్వడంలేదని ఆక్షేపించారు. బస్సులకు బంపర్ లైట్లు. మెయిన్ గ్లాసులు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ మూర్తి. ఎంఐ నాయుడు. డిఆర్ రావు. ఎంఏ కుమార్ బుడ్డయ్య. జోసెఫ్. కృష్ణ దొర. ఎమ్మార్ బాబు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జానవాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నిమ్మక



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ తమ క్యాంపు కార్యాలయంలో జానవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, నియోజకవర్గ స్థానిక ప్రజల అభిప్రాయాలను స్వాగతిస్తూ, వారి సమస్యలు, అభ్యర్థనలు నేరుగా విన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల ఇబ్బందులు, అభ్యర్థనలను స్వీకరించి, వాటి సమగ్ర పరిష్కారానికి తగిన చర్యలను తక్షణమే చేపట్టేందుకు నిర్వాహక అధికారులతో సంప్రదింపులు జరిపారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానికులు తమ కష్టాలు, అభ్యర్థనలను అందించటంలో సౌకర్యాన్ని పొందినట్టు తెలుస్తోంది. అస్థిర పరిస్థితులను బట్టి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతిష్టాత్మక మార్గదర్శకాలు రూపొందించడంలో ఈ జనవాణి కార్యక్రమం కీలకమైంది. ఇలాంటి ప్రజాసేవా చర్యలు ప్రజాసాక్షరతను పెంపొందించి, పాలకొండ ప్రజల మధ్య సాధారణ బంధాన్ని మరింత ఘనంగా తీర్చిదిద్దుతున్నాయి. మొత్తం మీద, ఈ జనవాణి కార్యక్రమం ముఖ్యంగా ప్రజల సమస్యలను పరిష్కరించటానికి పాలకొండ చుట్టుపక్కల సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి బొమ్మాలి భాను కర్నెన అప్పలనాయుడు, అనిల్ వాకముడి పాల్గొన్నారు.

## శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని అరదలి గ్రామంలో గ్రామ సచివాలయ ఆవరణలో శనివారం శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకొండ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భాను సుధాకర్ హాజరై మెడికల్ క్యాంప్ ను ప్రారంభించడం జరిగింది. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పాలకొండ పరిసర ప్రాంతాల్లో పేదలైనటువంటి గ్రామీణ ప్రజలకు నిష్ణాతులైనటువంటి వైద్యుల ద్వారా ఓపి విభాగాన్ని నడిపి, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా అవసరమైన మందులను అందించి ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ వేలంగిని మార్కెటింగ్ మేనేజర్ బొమ్మాలి రవి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరంను వినియోగించాలి

### వైద్య శిబిరంను ప్రారంభించిన సర్పంచ్ కరణం రవీంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.దీప్తి





**గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** ఉచిత పశు వైద్య శిబిరమును రైతులు వినియోగించుకోవాలని మండల పరిధిలోని సుంకి గ్రామపంచాయతీ సర్పంచ్ కరణం రవీంద్ర అన్నారు. మండల పరిధిలోని సుంకి గ్రామంలో డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం మరియు ఉద్యాన కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమంలో భాగంగా శనివారం ఉచిత పశువైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత పశువైద్య శిబిరంలో ఉల్లిభద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ తనిఖీలు నిర్వ హించారు. పశు వైద్య శిబిరంలో పశువులకు తనిఖీలు నిర్వహించిన అనంతరం టీకాలను వేశారు నట్టల నివారణ మందులతో పాటు ఖనిజ లవణ మిశ్రమాలను రైతులకు అంద జేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ రవీంద్ర మాట్లాడుతూ ఉల్లిభద్ర సమీపంలోని డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం కార్యక్రమంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. జాతీయ సేవా పథకంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను విద్యార్థులు సందర్శించి ఆరోగ్యమైన ఆహారం గురించి వివరించారు. విద్యార్థులు పండ్లు కూరగాయలు, తృణధాన్యాలు మరియు ప్రోటీన్ కలిగిన ఆహారంను తినాలని కోరా రు. కుటుంబ సభ్యులందరూ కలిసి భోజనం చేయడం వలన ఆహారపు అలవాట్లను చూసే నేర్చుకుంటారని భోజనంలో ఒక కూరగాయ లేదా పండు తినాలని, చిరుతిళ్లు తగ్గించా లని అల్పాహారం తప్పనిసరిగా తినా లని వివరించారు. అనంతరం ఉద్యాన కళాశాల విద్యార్థులు గ్రామాల్లో నీటి కాలుష్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొక్కల పెంపకంపై ఉపయోగాలపై ప్లే కార్డులు ,పోస్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్ర మంలో ఎంపీటీసీ ప్రతినిధి వేమల శ్రీనివాసరావు,జాతీయ సేవా పథకం కార్య క్రమ అధికారి మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి దీప్తి,ఉద్యా న కళాశాల అధ్యాపకులు ఐ గీతాంజలి, రామక్రిష్ణ, మారుతి తదితరు లు పాల్గొన్నారు.

## శివ్వాంలో "రైతన్నా..మీకోసం"



**గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉండేందుకు పంచ సూత్రా లతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతన్నా...మీకోసం కార్యక్రమమును నిర్వహించడం జరుగుతోందని తోటపల్లి కుడి కాలువ పరిధిలోని కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపి నాయుడు అన్నారు. మండల పరిధి లోని శివ్వాం గ్రామంలో శనివారం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం రైతుల కోసం "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భం గా నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపినాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు గుంట్రెడ్డి అప్పలనాయు డు, ఎంపిటిసి ప్రతినిధి గుంట్రెడ్డి శంకర్రావు తదితరులు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి రైతులకు కరపత్రా లను అందజేయడంతో పాటు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో నీటి సంఘం అధ్య క్షులు పల్ల పాపినాయుడు మాట్లా డుతూ వ్యవసాయంలో పంచసూత్రా లపై రైతన్నా... మీకోసం కార్యక్రమం ను నిర్వహించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గుంట్రెడ్డి అప్పలనాయుడు మాట్లాడు తూ పంచ సూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతన్న మీకోసం కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగింద న్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి గుంట్రెడ్డి శంకర్రావు, పల్ల శివున్నాయుడు, తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వందరోజుల ప్రణాళిక పక్కాగా జరపాలి



**సీతంపేట నవంబర్ 29, మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ పరిధిలోని దోనుబాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాల స్థాయిని పరిశీలించారు. ఏపీవో మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే విధంగా విద్యార్థులకు వండి పెడుతున్న భోజనం యొక్క నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు సరిపడేంత భోజనం పెట్టాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల యొక్క వంద రోజుల ప్రణాళికను సక్రమంగా జరిగేలా చూడాలని హెచ్ ఎంకు సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఇ.సుకుమార్, ఉత్తర్రావ్, ఆర్సి రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేసిన పిఎసిఎస్ చైర్మను, డైరెక్టర్లు



**సీతానగరం, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** మండలం కాశయ్యపేటలో ఇటీవల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్‌గా నియమితులైన తేలు కామేశ్వరరావు, డైరెక్టర్లు వెన్నెల గుంపస్వామి, రామారావులు శనివారం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్వతీపురం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను నూతన అధ్యక్షులు, డైరెక్టర్లు కలుసుకొని పూలమాలతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే విజయచంద్ర సహకారంతో తమకు పదవులు వచ్చాయని వాటిని రైతుల కోసం ఉపయోగించి ప్రభుత్వానికి ముఖ్యంగా ఎమ్మెల్యే విజయ చంద్రకు మంచి పేరు తీసు కొస్తామని స్పష్టం చేశారు. పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లుగా ఎంపికైన నాయకులకు ఎమ్మెల్యే విజయ చంద్ర శుభాకాంక్షలు తెలియజేసి, వారికి పుష్పగుచ్ఛం, శాలువలతో సత్కరించారు. రైతులకు మంచి సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే వారికీ సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, తెంటు అప్పలనాయుడు, మరియు టిడిపి నాయకులు తేలు శేఖర్. టి.అప్పలనాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా విహార యాత్ర ఏర్పాటు చేసిన ఎంపీపీ గేదెల



**లక్కవరపుకోట, నవంబర్ 29 (మేజర్ న్యూస్) :** లక్కవరపుకోట మండల ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు శనివారం పార్టీ కార్యకర్తలు అభిమానులు సమక్షంలో ఘనంగా నిర్వహించుకున్నారు పుట్టినరోజు సందర్భంగా ముందు రోజే ఎంపీపీ వైసీపీ నాయకులను కార్యకర్తలను జగదల్పూర్ ప్రాంతానికి విహారయాత్రకు తీసుకువెళ్లగా అదే రోజు రాత్రి ఘనంగా పుట్టినరోజు వేడుకలు అక్కడే నిర్వహించుకున్నారు.

అనంతరం జరిగిన విహారయాత్రలో ఎంపీపీ తన అనుచరులను నాయకులను కార్యకర్తను జగదల్పూర్ పరిసర ప్రాంతాలు గల ఆలయాలు వాటర్ ఫాల్స్ ఇతర పర్యాటక ప్రదేశాలకు తీసుకొనివెళ్ళారు. ఈ విధంగా ఎంపీపీ తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకొని కార్యకర్తలు నాయకుల కల్లలో సంతోషాన్నింపి అయన సంతోషం పొందారు ఈ పుట్టినరోజు విహారయాత్రలో ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### "సుందర"మైన ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని..

# ఎమ్మెల్యే ఆదేశాలపై స్పందించిన జనసేన యువ నాయకులు



**భోగాపురం, నవంబర్ 29: మేజర్ న్యూస్ :** ఆసుపత్రి పరిసరాలను ఆహ్లాదకరంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ఆసుపత్రి కమిటీ సభ్యులు నడుం బిగించారు. భోగాపురం మండలం సుందరపేట సామజిక ఆసుపత్రి ప్రాంగణ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కమిటీ సభ్యులైన బొల్లు త్రినాథ్, కొండపు. రాధాకృష్ణారెడ్డి, మాత నవీన్ ప్రత్యేక చొరవతో జేసీబీ పెట్టి ఆసుపత్రి ఆవరణలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆదేశాల మేరకు ఆసుపత్రి ఆవరణలో రానున్న రోజుల్లో మంచి మొక్కలను పెంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

# విద్యార్థుల్ని అక్కట్టుకున్న బెహరా కాలేజీ సైన్స్ ఎగ్జిబిషన్





**లక్కవరపుకోట, నవంబర్ 29 (మేజర్ న్యూస్) :** మండలంలోని కొట్యాడ గ్రామలో గల బెహరా కాలేజీ లో శనివారం జరిగిన 2025 నెక్స్ట్ టెక్ ఎక్సపోజ్ అఫ్ జాయ్ పేరుతో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించిన వివిధ సైన్స్ ప్రయోగాల మోడల్స్ విద్యార్థులను అమితంగా అక్కట్టు కున్నాయి ప్రతి ఏడాది కళాశాల డైరెక్టర్ విజయ్ బెహరా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్లో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల విద్యార్డులు పాల్గొంటున్నారు. ఈ ఏడాది 12 పాఠశాలలకి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. అని కళాశాల ప్రతి నిధి సిద్దు తెలిపారు. ప్రదర్శన లో బయాలజీకి చెందిన డై జీస్టివ్ మోడల్ అలాగే టెక్నాలజీకి చెందిన మోడల్స్ వాటి పని తీరును విద్యార్థులు ఎగ్జిబిషన్కి వచ్చిన విద్యార్థుల కి విపులంగా వివరించారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొని ఎగ్జిబిషన్ని ప్రారంభించి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఇటువంటి ఎగ్జిబిషన్ ల ద్వారా విద్యార్థుల జ్ఞానం మరింత పెరుగుతుంది అని ఇంత చక్కగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం కళాశాల యాజమాన్యం పని తీరుకు నిదర్శనం గా ఆమె పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతం లో ఇంత పెద్ద కళాశాల అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేసి ఉన్నత టెక్నికల్ విద్య ను గ్రామీణ విద్యార్థులకి అందిస్తున్న బెహరా విద్యా సంస్థ ల యాజమాన్యం ని ఎమ్మెల్యే కోళ్ల ప్రశంశించారు ఇటువంటి కళాశాల ను గ్రామీణ ప్రాంత విద్యార్డులు వినియోగించు కోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విజయ్ బెహరా మాట్లాడుతూ అదునాతన ల్యాబ్ లు మంచి ఫాకల్టీ తోతక్కువ ఫీజులతో మంచి విద్యా బుద్దులు నేర్పించేందుకు తమ సంస్థ ద్వారా అందిస్తున్నాము అని ఐటీఐ పాలిటెక్నిక్ ఇంటర్ నర్సింగ్ మెరైన్ వంటి కోర్సులు అందిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బెహరా భాస్కరరావు ఉపాధ్యాయులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు మండల స్థాయి ఆటల పోటీలు



**తెర్లాం, నవంబరు 29 (మేజర్ న్యూస్) :** మండలం లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. శనివారం పెరు మాలి ఉన్నత పాఠశాల అవరణలో జరిగిన పోటీలలో పురుషులకు క్రికెట్ క్రీడా లో నైపుణ్యం గల వారిని ఒక టీం గా ఎంపిక చేయడం జరుగుతుందని మండల విద్యా శాఖాధికారి జె. త్రినాథ్ రావు ప్రకటించారు. అలాగే మహిళా ఉపాధ్యాయులకు త్రో బాల్ జట్టుకు 12 మందిని ఎంపిక చేయడం కోసం ఈ పోటీలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అలాగే పురుషుల ఉపాధ్యాయులు క్రికెట్ టీం కు 16 మందిని ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపించే విధంగా ఈ పోటీలను ఏర్పాటు చేసి నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంఈఓ 2 ఆర్.పాపారావు పెరు మాలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి తెర్లాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎం.ఎస్.రమేష్ నందిగాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గురజాడ ఎప్పటికీ వెలుగు జాడ




**బొబ్బిలి, నవంబర్ 29: మేజర్ న్యూస్ :** బొబ్బిలి రెసిడెన్షియల్ బాలురు పాఠశాల ఆవరణలో రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు, ఐటిడిఎ ఆశ్రమ పాఠశాల విద్యార్థినులతో ఆయన రచించిన దేశమును ప్రేమించుమన్నా... గేయం సామూహిక గేయాలాపన చేయించారు. జెవివి, గురజాడ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, యూటిఎఫ్ నాయకులు విజయగౌరి, ప్రసన్నకుమార్,జెవివి నాయకులు సుధాకర్,మహేష్, లక్ష్మి, ఐటిడిఎ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వరి ఉపాధ్యాయులు పాల్గొని గురజాడ రచనలు ప్రాముఖ్యతను వివరించారు.దేశమును ప్రేమించుమన్నా గేయం ఈ భూమి పై మానవుడు ఉన్నంత కాలం సజీవంగా ఉంటుందన్నారు.ఆ గేయాన్ని ఆలోచించడమే గురజాడ కు మనం ఇచ్చే గొప్ప నివాళి అన్నారు.సామూహిక గేయాలాపనలో 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

# మెంటాడ 2026-2027 సర్వసభ సమావేశం

**- మండల బడ్జెట్ ఏకగ్రీవ ఆమోదం..!**

**- బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు**




**మెంటాడ, నవంబర్ 28 మేజర్ న్యూస్ :** మెంటాడ మండల పరిషత్ 2025- 26 అంచనా బడ్జెట్ ను సభ్యులందరూకు ఎంపీడీవో పప్పు సుదర్శన్ ఆమోదించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్ష తన జరిగిన సమావేశంలో 2025-26 కు అంచనా బడ్జెట్ ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పప్పు సుదర్శన్ గణాంకాలతో సవివరముగా, సభ్యులకు వివరించారు. ఈ అంచనా బడ్జెట్ నందు ప్రారంభ నిల్వ రూ.86.69.932 రాబడులు రూ.68.32.20.000 మొత్తం 69.18.89.932, ఖర్చులు 68.26.70.000, అంత్య నిల్వ 92.19.932మిగులు బడ్జెట్ గా చూపించగా సభ్యులందరూ ఆమోదించారు. ఈ బడ్జెట్ సమావేశంలో మండల అధికారులు తహసీల్దార్ మారడాన అరుణ కుమారి మరియు అందరు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు.

# విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలి



**నెల్లిమర్ల, నవంబరు 29, మేజర్ న్యూస్ :** విద్యార్థులను మంచి పౌరులు గా తీర్చిదిద్దాలని రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి వెల్లడించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం శనివారం నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, ప్రొఫెసర్ రవికుమార్ వివిధ అంశాలపై మాట్లాడారు. ముందుగా విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికపుడు తెలుసుకుంటూ వారిని మంచి పౌరులుగా ముందుకు నడిపించాలన్నారు. అలాగే ఒకవేళ ఎవరైనా సరైన బాటలో లేకపోతే వారికి సరైన మార్గంలో అనుసరించడానికి అవసరమైన కౌన్సిలింగ్ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# పుదుచ్చేరిలో ప్రాంతీయ పెట్టుబడిదారుల అవగాహన సెమినార్ (RISA)లో ఆర్థిక అక్షరాస్యత

**- పెట్టుబడిదారుల అవగాహన, పెట్టుబడిదారుల రక్షణలో ఛాంపియన్లుగా నిలిచిన SEBI మరియు NSE**




**విశాఖపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) ఆధ్వర్యంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (NSE) పుదుచ్చేరిలో అవగాహనపై నిర్వహించిన హై-ఇంపాక్ట్ రీజినల్ ఇన్వెస్టర్ సెమినార్ (RISA)ను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సెమినార్ దేశవ్యాప్తంగా ఆర్థిక అక్షరాస్యత, పెట్టుబడిదారుల్లో అవగాహన మరియు పెట్టుబడిదారుల రక్షణను బలోపేతం చేయడం లక్ష్యంగా భాగస్వామ్య చొరవగా ముందుకు వచ్చింది. ఈ సెమినార్‌లో సివిల్ సర్వెంట్లు, ప్రస్తుత మరియు కొత్తగా ప్రవేశిస్తున్న పెట్టుబడిదారులు, విద్యార్థులు, నిపుణులు మరియు సామాజిక వర్గాల ప్రతినిధులు వంటి విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విభిన్న ప్రేక్షకులు పాల్గొన్నారు. సదస్సును ప్రారంభిస్తూ, శ్రీ తుహిన్ కాంత పాండే, ఛైర్మన్, సెబీ కీలకోపన్యాసం చేశారు. "పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు పారదర్శకమైన, బలమైన మరియు న్యాయమైన నియంత్రణ వ్యవస్థను రూపుదిద్దడంలో సెబీ యొక్క అచంచల నిబద్ధతను ఆయన నొక్కిచెప్పారు. పెట్టుబడిదారుల రక్షణ మరియు మార్కెట్ సమగ్రత అత్యంత కీలకమని ఆయన హైలైట్ చేశారు. మొత్తం మార్కెట్ పర్యావరణ వ్యవస్థకు ప్రయోజనం చేకూర్చే పెట్టుబడి సంస్కృతిని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని సెబీ ఛైర్మన్ ప్రతిపాదించారు. అలాగే, యుపిఐ ఐడిల ప్రమాణికతను ధృవీకరించడం మరియు రిజిస్టర్డ్ మధ్యవర్తుల బ్యాంక్ వివరాలను పరిశీలించడం కోసం పెట్టుబడిదారులకు సహాయపడే 'SEBI Check' ఫీచర్‌ను కూడా శ్రీ పాండే ప్రేక్షకులకు వివరించారు." తన ప్రారంభోపన్యాసంలో, శ్రీ ఆశిష్ కుమార్ చౌహాన్, ఎండీ & సీఈవో, NSE ఇలా పేర్కొన్నారు.

# జిల్లా శ్రీశయన సంఘం వారి ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్




**శ్రీకాకుళం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** 1975లో శ్రీకాకుళం జిల్లా శ్రీశయన సంఘం ఏర్పడి నేటికి 50 సంవత్సరాలు గడిచినందున గోల్డెన్ జూబ్లీ వేడుకలను జిల్లా శ్రీశయన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్నారు. శ్రీకాకుళం పట్టణంలోని 80' అడుగుల రోడ్డు జంక్షన్ వద్ద గల ఇందిరా విజ్ఞాన భవన్ లో ఉదయం 9 గంటల నుండి వేడుకలు ప్రారంభమవుతాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , మాజీ మంత్రి గౌతు శివాజీ , రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు , పలాస శాసన సభ్యురాలు శ్రీమతి గౌతు శిరీష , శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరవుతారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి శ్రీశయన సంఘం నాయకులు, రాష్ట్ర శ్రీశయన నాయకులు లోడ అప్పారావు ఇతర జిల్లాలో ఉన్న శ్రీశయన సంఘాల ప్రతినిధులు, జిల్లాలో గల శ్రీశయన సంఘం నాయకులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని శ్రీశయన కుటుంబీకులు అందరూ జయప్రదం చేయవలసిందిగా జిల్లా శ్రీశయన కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# సాయి మందిరం ఆధ్యాత్మిక కేంద్రంగా మారాలి : ఎమ్మెల్యే ఎంజీఆర్



**మెలియాపుట్టి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** సత్యసాయి శత జయంతి వేడుకలలో భాగంగా మెలియాపుట్టి మండలం అంపురంలో సత్యసాయి మందిరాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సందర్శించారు. శనివారం మందిరానికి చేరుకున్న స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ మందిరం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. మందిర అభివృద్ధికి రూ.20 వేలు విరాళంగా అందజేశారు. ఆయనతో పాటు పిఎసిఎస్ అధ్యక్షులు. సలాన మోహనరావు, బైరసింగి దినకర్ఎల్.ఎం. నాయుడు ,తదితరులు ఉన్నారు.

# బి. ఎల్. ఓ లు తో సమావేశం




**నరసన్నపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో నియోజకవర్గ బిఎల్వోల సమావేశం నియోజకవర్గ ఎన్నికల అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , జయ దేవి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. నాలుగు మండలాలకు చెందిన బిఎల్వోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఓటర్ల నమోదు, సర్వే ప్రక్రియపై బిఎల్ఓ లకు స్పెషల్ ఆఫీసర్ జయదేవి దిశా నిర్దేశం చేశారు. ఇంటింటా సర్వే నిర్వహించి, ప్రతి ఓటర్ ను మ్యాపింగ్ చేయాలని, నూతన ఓటర్ల నమోదుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల డిప్యూటీ తాసిల్దార్లు, జలుమూరు, సారవకోట, నరసన్నపేట, పోలాకి, మండలాల బిఎల్వోలు పాల్గొన్నారు.

# రైతులు ఆదాయం పెంచుకొని అభివృద్ధి చెందాలి

**- ఆధునిక వ్యవసాయం లో మెలకువలు నేర్చుకోవాలి**

**- ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉపయోగించుకోవాలి**

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** అందరికీ అన్నం పెట్టే రైతన్నలు ఆదాయం పెంచుకొని అభివృద్ధి చెందాలి అని, ఆధునిక వ్యవసాయంలో మెలకువలు నేర్చుకొని ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలు ఉపయోగించుకోవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. శనివారం మందస మండలం కొండాలోగాం గ్రామం లో "రైతన్న మీకోసం" కార్యక్రమం లో ఎమ్మెల్యే శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రైతును రాజుగా మార్చాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని,రైతన్న మీకోసం కార్యక్రమంలో. రైతులు ఆధునిక వ్యవసాయం మెలకువలు నేర్చుకోవాలని,లాభసాటి వ్యవసాయ పద్ధతిలో రైతులు ముందుకు వెళ్లాలని కోరారు.వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్ వజ్జ బాబూరావు,పలాస వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లా శ్రీనివాసరావు,అగ్రికల్చర్ ఏడి, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు,మండల అధ్యక్షులు భావన దుర్యోధన,దాసరి తాత రావు,తమరియా భాస్కర్,యవ్వారి మోహన్ రావు,కొర్ల విష్ణు,లబ్బురు రుద్రయ్య,శాలిని మాధవరావు,జనసేన నాయకులు కుప్పాయి గోపాలు,సంతోష్ కుమార్ పండా,రట్టి లింగరాజు,ముంజేడు చంద్రశేఖర్,నవీన్ యాదవ్,రెవెన్యూ సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరునికి విశేష పూజలు



**కోటబొమ్మాళి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలోని గుంజలోవ లో గల శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు శనివారం నిర్వహించారు. శనివారం పర్వదినాన స్వామివారికి అలంకరణ, సుప్రభాత సేవ, మంగళ శాసనములు, విశేష అలంకరణ, తిరువారాధన, అష్టోత్తర పూజలు, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. గ్రామం తో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తుల ఆలయ అర్చకులు కుమార్ బాబు అభిషేకాలు జరిపించారు.

# అపురూపం ఆ "దర్శనం"...

**- వెంకన్నను చూసి తరిస్తున్న భక్తులు..**



**నరసన్నపేట, నవంబర్ 29 , మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారు విశేష అలంకరణతో భక్తులకు దర్శనమిస్తున్నారు. మార్గశిర మాసం పురస్కరించుకొని వెంకటేశ్వర స్వామిని శనివారం ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు విశేషాలంకరణ చేశారు. ఈ విశేషాలంకరణలతో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీనివాసుని దర్శనం కోసం క్యూ లైన్ లో వేచి ఉన్నారు. భక్తుల పేరిట విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయికృష్ణమాచార్యులు అందించారు. స్వామివారికి అంగరంగ వైభవముగా మార్గశిర ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. భక్తులు స్వామిని దర్శించి తన్మయిలవుతున్నారు.

# శరవేగంగా జరుగుతున్న ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం



**సరుబుజ్జిలి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం దివంజీపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ శనివారం పరిశీలించారు. సర్వ శిక్షా అభియాన్ ద్వారా రూ. 13 లక్షల నిధులతో పాఠశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నిర్మాణాలను సత్వరమే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానట్లు వెల్లడించారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన భవన నిర్మాణం వలన విద్యార్థులకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణ పనులు తుదిదశకు చేరుకుంటున్నాయి. ఈ పరిశీలనలో మాజీ సర్పంచ్ జోగి చంద్రశేఖర్ ఉన్నారు.

# పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్




**మునగపాక, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాలపై వేకువ జామున ఉదయం నుంచి పారిశుద్ధ్య కార్మికులతో దగ్గరుండి మండల ఇంచార్జ్ ఎంపీడీవో ఎం సోమరాజు, పంచాయతీ కార్యదర్శి రమణ క్లీనింగ్ పనులు చేయించి, పనులను పర్యవేక్షిస్తున్నారు, బుధవారం నాగులపల్లి గ్రామంలో టీచర్స్ కాలనీ, హనుమాన్ జంక్షన్ గణేష్ నగర్పులు వీధులలో,రోడ్లను క్లీన్ చేయించి, బ్లీచింగ్ పౌడర్ తో వీధులను సుభ్ర పరుస్తున్నారు, ప్రజలు కూడా పంచాయతీ కార్మికులకు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అందించాలని,ఇంటిముందు న చెత్త వెయ్యరాదని, మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని, అన్నారు.

# మండల స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎంఈఓ



**రావికమతం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మండల స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలను ఎంఈఓ 2 బ్రహ్మాజీ శనివారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈ పోటీలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులలో పోటీ తత్వం పెంచేందుకు, మానసిక ఉల్లాసానికి విద్యాశాఖ మంత్రి ఆదేశాల మేరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలో ఆసక్తి చూపిన 44 మంది ఉపాధ్యాయులను నాలుగు టీములుగా విభజించమన్నారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మందిని రావికంతో మండల ఉపాధ్యాయ క్రికెట్ టీం గా ఎంపిక చేస్తామని చెప్పారు. వీరు డివిజన్ స్థాయిలో జరిగే పోటీలకు తరలి వెళ్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బివి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు విలువచేసే త్రాగునీటి పైపులు తరలింపు

**రావికమతం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో కన్నంపేట పంచాయతీకి చెందిన నిరుపయోగంగా ఉన్న త్రాగునీటి పైపులను శనివారం బహిరంగంగా తరలించారు.. ఈ పంచాయతీకి త్రాగనీరుకు సరఫరా చేసేందుకు గతంలో జి ఎ ( ఇనుము) పైపులు అమర్చారు . తర్వాత కాలంలో ఈ పైప్ లైన్ కాదని కొత్తగా జలజీవన్ మిషన్ లో ఇంటింటికి కొళాయిలు



పథకం మంజూరు అయింది ప్రస్తుతం ఇది నిర్మాణ దశలో ఉంది.. ఈ కారణంగా గతంలో ఇనుము పైపులతో గ్రామంలో అమర్చిన పైపులైన్ నిరుపయోగంగా ఉంది. వేలాది రూపాయలు విలువచేసే ఈ పైపులను పైపులను యంత్రం సహాయంతో బయటకు తీసి ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకటరమణ ఈ అక్రమ తరలింపు పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పంచాయితీ అధికారులను సంప్రదించగా నిరుపయోగ ఉన్న ఇనుము పైపులను తొలగించేందుకు పంచాయితీ పాలకవర్గం ఆమోదించిందన్నారు.

# నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో మునగపాక వద్దు

## : బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక బొడ్డేడ క్యాంప్ కార్యాలయంలో శని వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ 2013 వ సంవత్సరంలో అనకాపల్లిలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసు ఏర్పాటు చేసి ప్రజలకు రైతులకు మేలు చేశారన్నారు, అప్పట్లో ఆర్డీవో ఆఫీస్ విశాఖపట్నం ఉండేదని, ఏ పనైనా విశాఖపట్నం వయ ప్రయాసల కోరి బయలుదేరే వారమని, అనకాపల్లిలో ఆర్డిఓ ఆఫీస్ ఏర్పాటు చేసి అందులో ఎలమంచి నియోజకవర్గానికి సంబంధించి నాలుగు మండలాలు ప్రజలు పనులు వినియోగించుకునేవారు, ఇప్పుడున్న ప్రభుత్వం ఎలమంచిలి నియోజకవర్గాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ఆఫీస్ లో విలీనం చేయడం ఈ ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు, మన జిల్లాలో నక్కపల్లిలో ఆర్డీవో ఆఫీస్ ఏర్పాటు చేయడమే స్వాగతిస్తున్నామని, కానీ ఎలమంచిలి నియోజకవర్గం నక్కపల్లిలో కలపడం ఈ ప్రాంత ఎమ్మెల్యేలు ఎంపీలు ఇంచార్జ్ మంత్రులు, దూర దృష్టితో ఆలోచించి పునరాలోచన చేయాలని బొడ్డెడ ప్రసాద్ కోరారు, ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండే అనకాపల్లి ఆర్టీవో పరిధిలోనే ఉంచాలని లేనియెడల మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతిఘటన చేస్తామని బొడ్డెడ ప్రసాద్ హెచ్చరించారు.

# పీరమల్ ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్ లో విస్తరణ

## - 028 ఆర్థిక సంవత్సరం నాటికి మొత్తం రూ. 1.5 లక్షల కోట్ల AUM లక్ష్యం



**విశాఖపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్?ఆంధ్రప్రదేశ్?రాష్ట్రంలో ప్రధాన విస్తరణను ప్రకటించింది. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 1.5 లక్షల కోట్ల AUM సాధించడం కంపెనీ లక్ష్యం. కంపెనీ యొక్క గృహ రుణాలు మరియు ఎంఎస్ఎంఈ ఉత్పత్తుల కోసం రాష్ట్రం అత్యంత ముఖ్యమైన మార్కెట్‌గా కొనసాగుతోంది. 38,000 మందికి పైగా కస్టమర్లకు సేవలందిస్తున్న 30 బ్రాంచ్‌లు సహా రాష్ట్రవ్యాప్తంగా వైజాగ్, విజయవాడ, రాజమండ్రి, కర్నూలు వంటి నగరాల్లో విస్తరించిన 27 బ్రాంచ్‌ల నెట్‌వర్క్ ఈ లోన్ పోర్ట్‌ఫోలియోను సమర్థంగా నిర్వహిస్తోంది. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగంలో రుణాల కోసం డిమాండ్ మరింత బలంగా ఉంది. కంపెనీ తన ప్రధాన ప్రచార కార్యక్రమం "హమ్ కాగజ్ సే జ్యాదా నీయత్ దేఖ్తే హై (మేము పేపర్ కంటే ఎక్కువ మంచి ఉద్దేశం చూస్తాము)" తాజా దశను కూడా ఆవిష్కరించింది. భారత్ అంతటా కుటుంబాలు మరియు చిన్న వ్యాపారుల కోరికలు, ఎదగాలనే ఆశయాలను ప్రతిబింబించే మూడు కొత్త ఫిల్మ్‌లు ఇందులో భాగంగా ఉన్నాయి. పీరమల్ ఫైనాన్స్ రిటైల్ AUM ఇప్పటికే రూ. 75,000 కోట్లు దాటింది ౹ ఇది నాలుగు సంవత్సరాల్లో మూడున్నర రెట్లు వృద్ధిని నమోదు చేసింది. 2026 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ. 1,00,000 కోట్లను దాటాలనే లక్ష్యంతో కంపెనీ ముందుకు సాగుతోంది. పండుగ కాలంలో రిటైల్ రుణ పంపిణీలు 45 శాతం పెరిగాయి. సబ్-అర్బన్ మార్కెట్ల నుండి గృహ, వ్యక్తిగత మరియు వ్యాపార రుణాల కోసం పెరిగిన డిమాండ్ వల్ల ఇది సాధ్యమైంది. FY26 ప్రథమార్థంలో కూడా 32 శాతం వృద్ధిని నమోదు చేసింది. డిజిటల్ పరిష్కారాలు మరియు వ్యక్తిగత సేవల సమపాళ్ల సమ్మేళనమైన "హై-టెక్, హై-టచ్" మోడల్ ద్వారా కంపెనీ విస్తరణ కొనసాగుతోంది. జగదీప్ మల్లారెడ్డి, సీఈవో - రిటైల్ లెండింగ్, పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ మాట్లాడుతూ "భారతదేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఎన్‌బీఎఫ్‌సీలలో ఒకటిగా, మా రిటైల్ ఫ్రాంచైజీ విస్తృతంగా బలపడుతోంది. ఆంధ్రప్రదేశ్ వంటి మార్కెట్లలో విస్తృత అవకాశాలు కనిపిస్తున్నాయి. సెమీ-అర్బన్ మరియు కొత్తగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు మా వృద్ధిని నడిపిస్తున్నాయి.

# త్రాగునీరు అందని ప్రాంతాలకు ట్యాంకు ద్వారా నీరును సరఫరా చేయాలి



## : మండల ప్రత్యేక అధికారిణి సుజాత

**రావికమతం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోటలో రక్షిత మంచినీటి పథకం ద్వారా నీరు అందని ప్రాంతాలకు ట్యాంకుల ద్వారా నీరు సరఫరా చేయాలని మండల ప్రత్యేక అధికారి టి సుజాత ఆదేశించారు. శనివారం ఎంపీడీవో మహేష్ తో కలిపి ఆమె గ్రామంలో త్రాగునీటి సరఫరా పై సమీక్షించారు. ఈ గ్రామానికి త్రాగునీరు సరఫరా చేసే రక్షిత మంచినీటి పథకం మరమ్మతుకు గురైన విషయం తెలిసిందేనని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భగవంతరావు తెలిపారు. ఈ కారణంగా బోరు బావి నుంచి నేరుగా నీరు సరఫరా చేస్తున్నామని ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విధానం వలన కలుషితనీరు సరఫరా అవుతుందని, ప్రతిరోజు నీరు సరఫరా కాలేదని అరుంధతి కాలనీవాసులు ప్రత్యేక అధికారి గారి దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన ఆమె రక్షిత మంచినీటి పథకం ద్వారా నీరు చేరని ప్రాంతాలకు ట్యాంకుల ద్వారా నీరు సరఫరా చేయాలని పంచాయతీ కార్యదర్శి రెడ్డికి సూచించారు.

# పూడిమడక మత్స్యకారులకు బోటు ఇంజిన్ల పంపిణీ



**అచ్చుతాపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా శనివారం ఒబిఎమ్ ఇంజన్లను మత్స్యకారులకు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులను ఎన్డీయే ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తుందన్నారు. త్వరలోనే పూడిమడకలో జెట్టి నిర్మాణం పూర్తవ్వనుందన్నారు. అదే విధంగా మత్స్యకారులకు వారి జీవన విధామైన వేటకు సంబంధించిన వస్తువులపై రాయితీలతో ఇస్తున్నామన్నారు. నేడు రాయితీపై ఓబిఎమ్ ఇంజన్లు అందజేయడానికి సమకూర్చిన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు మత్స్యకారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విశాఖ ఎయిర్పోర్ట్లో డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన

## : ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరుపు విజయకుమార్



**అచ్చుతాపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** హైదరాబాదు నుండి ప్రత్యేక విమానంలో విశాఖ ఏర్పాటుకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎయిర్ పోర్ట్ నుండి రోడ్డు మార్గాన షీలా నగర్ మీదగా సముద్రిక ఫంక్షన్ హాల్లో చేరుకొని నావెల్ మ్యూజికల్ కార్యక్రమంలో పాల్గొననున్న పవన్ కళ్యాణ్. విశాఖ ఎయిర్ పోర్ట్ లో పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారు. వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, కొనతాల రామకృష్ణ, పార్టీ నాయకులు కార్యకర్తలు.

## గిరిజనులకు ఇబ్బందులు పెట్టడం సరికాదు

**– వైస్ సర్పంచ్ జగ్గు నాయుడు**

**– పట్ట భూమి కలిగిన గిరిజనుడికి ఎన్ ఓ సి ఎందుకు ఇవ్వటం లేదు?**



**డుంబ్రిగుడ, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** పట్ట భూమి కలిగిన స్థానిక గిరిజనులకి అధికారులు ఇబ్బందులు పెట్టడం సరికాదని స్థానిక వైస్ సర్పంచ్ జగ్గు నాయుడు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక గిరిజనులు వారి వారి సొంత స్థలాలలో పట్ట భూమి కలిగి ఉన్న స్థలాలలో బతుకుతెరువు కోసం దుకాణాలు పెట్టుకుంటే పంచాయతీ అధికారులు నిలుపుదల చేయడం సరికాదని చెప్పారు. వలస వచ్చిన గిరిజన నేతరులు ఇష్టరాజ్యంగా ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసి శాశ్వత గృహాలతో పాటు కిరాణా దుకాణాలు నిర్మాణాలు కళ్ళముందే చేస్తున్నప్పటికీ కూడా వారికి ఎటువంటి నోటీసులు గానీ ఇవ్వకుండా స్థానిక గిరిజనులు సొంత స్థలాలలో పట్ట భూముల్లో దుకాణాలు పెట్టుకుంటే నిలుపుదల చేయడం సరికాదని చెప్పారు. ఒకటి బై 70 చట్టానికి నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని చెప్పారు. అన్ని హక్కులు కలిగి ఉన్న గిరిజనులకు ఇలా ఇబ్బందులు చేయడం ఏమాత్రం సరికాదని దీనిపై పూర్తిగా విచారణ చేపట్టి గిరిజనులకు తగిన న్యాయం జరపాలని ఆయన చెప్పారు.

## బెర్రి బోరర్ పురుగు నివారణ గిరిజనులకు అవగాహన



**డుంబ్రిగుడ, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** కాఫీ పంటను నాశనం చేసేందుకు విస్తరించిన బెరీ బోరర్ వ్యాధి పురుగును వివరించేందుకు గాను స్థానిక మండల కాఫీ శాఖ ఆధ్వర్యంలో గసబ పంచాయతి సిపిఎం సర్పంచ్ అధ్యక్షతన గరిడేల గ్రామంలో గిరిజనులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాఫీ శాఖ ఉద్యానవనాధికారి ఎస్ మత్స్య రాజు మాట్లాడుతూ కాఫీ బెర్రీ బోరర్ వ్యాధిని నివారించడానికి సేకరించిన కాఫీ పళ్ళను పల్పింగ్ చేసి, వేడి నీటిలో 2 నిమిషాలు ముంచాలన్నారు. అనంతరం బయటకు తీసి కాఫీ బెబీ పల్పర్ లో పల్పింగ్ చేసి సిమెంట్ కల్లల్లో ఆరబెట్టి తేమ శాతం 10.5 ఉండేటట్లు చూసుకోవాలన్నారు. జిల్లా యంత్రాంగం నుండి లైసెన్స్ పొందిన కోనుగోలుదారులకు మాత్రమే అమ్ముకోవాలని చెప్పారు. కాఫీ రైతులు ఏ రోజు విక్రయించిన కాఫీ వివరాలు ,కిలో గ్రాముల వివరాలు విడిగా మీ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కాఫీ లైజయన్ వర్కర్లకు తెలపాలన్నారు. కాఫీ రైతులంతా సమిష్టిగా కృషిచేసి బెర్రి బోరర్ పురుగును నివారించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గసబ , గుంటసీమ కించుమండ, కంద్రుమ్ , పోతంగి,కాఫీ లైజాన్ వర్కర్లు శివ, ధనుర్జయ్ , బోడన్న,స్వామి నాయుడు,గోపీనాథ్,స్థానిక వార్డు మెంబర్లు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల ప్రాసెసింగ్ సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**డుంబ్రిగుడ, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలోని కిలోగుడ గ్రామంలో సంజీవని స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ సెంటర్ ని శనివారం జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆరోగ్యానికి మంచివని, చాలా ఉపయోగాలు ఉన్నాయని, చిరుధాన్యాలతో అనేక రకాల ఆహారాలు తయారుచేసి వాటిని ప్రజల్లోకి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు బీపీ, షుగర్ లాంటి వ్యాధులతో బాధపడుతున్నారని, బయట లభ్యమయ్యే ఆహార అలవాట్లకు బానిసలు కాకుండా చిరుధాన్యాలచే తయారు చేస్తున్న వంటకాలు అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పర్యాటకులకు సాధారణ ఆహారం కాకుండా ఏజెన్సీ వంటకాలు రుచి చూపించాలని చెప్పారు. చిరుధాన్యాలచే తయారు చేస్తున్న పలహారశాలను కూడా ప్రారంభించారు. అనంతరం కిలోగూడ గ్రామంలో మంజూరైన హోమ్ స్టేస్ నీ పరిశీలించారు. అక్కడ నుంచి అనంతరం బల్యగూడ గ్రామంలో విడివికే సెంటర్ విస్తరాకుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి లబ్ధిదారులకు, నిర్వకులకు అభివృద్ధి పరంగా తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ వి ఎస్ నంద్, సంజీవని ఎన్జీవో సీఈవో దేవుళ్ళు, వాసన్ ఎన్జీవో సన్యాసిరావు, డిపిఎం ఏపీ సిఎన్ఎఫ్ భాస్కర్ రావు,ఎంపీడీవో ప్రేమ్ సాగర్, తహసిల్దార్ త్రివేణి,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాలు ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే శిరీష



**పలాస, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం మందస మండలం నర్సింగుపురం మరియు జిల్లుండ సచివాలయాలను శనివారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆకస్మిక తనిఖీ చేసారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి సిబ్బందిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రజలుకు అందుబాటులో ఉంటూ,వచ్చిన వినతులను స్వీకరించి,వారి పనులు సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మందస మండల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభను అభినందించిన హెచ్.ఎం ..




**నరసన్నపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం ఉర్లాం ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి గ్రిగ్స్ ఆటల పోటీలలో నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరచడం పట్ల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు విద్యార్థులను అభినందించారు. జూనియర్ బాలురు విభాగంలో బ్యాడ్మింటన్, వాలీబాల్ విభాగాలలో మండల స్థాయి విన్నర్ గా నిలిచారు. సీనియర్ బ్యాడ్మింటన్ బాలికల విభాగంలో విన్నర్ గాను, బ్యాడ్మింటన్ బాలురు విభాగంలో రన్నర్ గాను, వాలీబాల్ బాలికల విభాగంలో రన్నర్ గాను, కబడ్డీ బాలురు విభాగంలో రన్నర్స్ గాను నిలిచారు. శనివారం విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. పాఠశాల పీడీలు ఎంవి రమణ, కే గణపతి రావు పాల్గొన్నారు.

## సేవలో అయ్యప్ప దీక్షాపరులు

**– సేవకులుగా మారి, సేవలందించాలని పిలుపునిచ్చిన ఉర్లం.శివతేజ పట్నాయక్**



**శ్రీకాకుళం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** నగరంలో చలితీవ్రత పెరుగుతున్న దృష్ట్యా, శరీరాన్ని కప్పి ఉంచి, వెచ్చగా ఉంచే వస్త్రాలను, బిపి, షుగర్ మందులను స్థానిక గొంటి వీధి నివాసకులకు, అయ్యప్ప దీక్షాపరులు అందించారు. ఈ సందర్భంగా సమాజ సేవకులు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం.శివతేజ పట్నాయక్, శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ నైట్ షెల్టర్ లో వృద్ధులకు, మండలవీధి ప్రసాద్ గురుస్వామి సన్నిధానం అయ్యప్ప దీక్షాపరులు బి.వినయ్, బిపి, షుగర్ మందులను ఉచితంగా అందించారని, ప్రతి నెల ఇక్కడ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, నగరంలో ప్రముఖ వైద్యులచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, దాతల సహాయంతో మందులను కూడా అందిస్తున్నామని, ఈ రోజు అడిగిన వెంటనే సహాయమందించిన, దీక్షాపరులు బి.వినయ్ కు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. అలాగే నగరంలో పలు ముఖ్య కూడలిలతోపాటు, ఇక్కడ నివాసకులకు రాత్రి వేళలో ఆహార కొరత ఉందని, దాతలు ముందుకు వచ్చి సహాయ, సహకారాలను నేరుగా అందించాలని, వివరాలకు ఉర్లం.శివతేజ (8790944902) చరవాణిని సంప్రదించాలన్నారు. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఆలోచించాలని, సేవకులుగా మారి, పేదలకు సేవలందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో నైట్ షెల్టర్ నివాసకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యం

**– యు టి యఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామూర్తి**





**కొత్తూరు, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణ, తో సహా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ (యు టి యఫ్ )లక్ష్యమని జిల్లా ప్రధానకార్యదర్శి బమ్మిడి శ్రీరామూర్తి అన్నారు. కొత్తూరు మండలం మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల కమిటీ అధ్యక్షులు కె విజయకుమార్ అధ్యక్షతన, శనివారం నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశం పాల్గొన్న ఆయన ఈవిధంగా అన్నారు. అనేక హామీలు ఇచ్చి అధికారం లోనికి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను భోధన కే ఉపయోగించాలని, వారిని బోధనేతర పనులకు ఉపయోగించడం పై వ్యతిరేకస్తున్నామని అన్నారు. ప్రభుత్వం బోధనేతర పనులకు ఉపయోగిస్తే బాయ్ కట్ చేయాలని పిలుపునిచ్చారు. దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వల్ల రాష్ట్రం లో లక్ష మంది ఉపాధ్యాయులు టెట్ పరీక్ష రాయాల్సి ఉందని, దీనిని వ్యతిరేకిస్తూ అనేక రాష్ట్రాలు రివ్యూ పిటిషన్లు వేయగా మనరాష్ట్రంలో రివ్యూ పిటిషన్ వేయడానికి విద్యాశాఖ మీనమేషాలు లెక్కిస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో టెట్ పై చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు దండు ప్రకాశరావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల కు పే రివిజన్ కమిషన్ వేసి, తక్షణమే ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. బకాయలు ఉన్న డి ఎ లు ప్రకటించి, బకాయలు చెల్లించాలని అన్నారు. సమావేశం లో జిల్లా కార్యదర్శి వి మాధవరావు ,వి మధు , కొండలరావు,డి స్వర్ణలత ,టి రవి తదితరులు పాల్గొన్నారు. మండల కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులు యన్ లక్ష్మీనారాయణ, అధ్యక్షులు గా కె విజయకుమార్,సహాధ్యక్షులు గా టి రవి, డి స్వర్ణలత, ప్రధాన కార్యదర్శి గా మధుసూదనరావు, కోశాధికారిగా వీరభద్రయ్య, మండల కార్యదర్సులుగా కృష్ణారావు, ధనుంజయరావు ,సంగమేసు, ఉమా మహేశ్వరరావు ,లలిత కుమారి, భుజంగరావు,ఎన్నికయ్యారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ఎన్ టీ ఏ లక్ష్యం

అనకాపల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: రాష్ట్రం, జిల్లాలో అపస్తృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నోబెల్ టీచర్ అసోసియేషన్ విశేష కృషి చేస్తోందని ఆ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుంపాల వెంకటరమణ, నక్క శ్రీను బాబు, రాష్ట్ర కార్యదర్శి పెనుమత్స కృష్ణంరాజు పేర్కొన్నారు. అనకాపల్లి పట్టణం, మండల పరిధిలోని పలు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను శనివారం సంఘ ప్రతినిధులతో కలిసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం అవసరం మేరకు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా, అనుబంధంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రతీ నెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి జీతాలు చెల్లించడానికి, పింఛన్లు అందజేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వం కాగితాలపై ప్రకటించిన కరువు భత్యాన్ని ఈ ప్రభుత్వం నగదు రూపంలో చెల్లించిందన్నారు. అలాగే ఇటీవల ప్రభుత్వం ఒక బకాయి కరువు భత్యాన్ని ప్రకటించి వెంటనే అందజేసిందన్నారు. ఉపాధ్యాయుల బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లించడానికి ప్రయత్నిస్తోందన్నారు. గత ప్రభుత్వంలో కనీసం సమస్యలు చెప్పుకునే అవకాశం కూడా ఉండేది కాదన్నారు. నేడు నేరుగా ముఖ్యమంత్రి వద్దకే వెళ్లి సమస్యలు చెప్పుకునే అవకాశం అన్ని సంఘాల ప్రతినిధులు, వర్గాలకు వచ్చిందన్నారు. ఇటీవల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ శత శాతం పారదర్శకంగా జరిగిందన్నారు. డీఎస్సీని ప్రకటించి, పక్కా ప్రణాళికలతో రికార్డ్ స్థాయిలో నియామకాలు చేపట్టారన్నారు. దీంతో అన్ని పాఠశాలలో అవసరం మేరకు ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. అలాగే గత కొన్ని ఏళ్లుగా నిలిపి వేసిన పాఠశాలల నిర్వహణకు నిధులను విడుదల చేశారన్నారు. పి ఆర్ సి కమిటీ నియమించి,



ముందస్తు కరువు భత్యాన్ని ప్రకటించే విధంగా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ విశేష కృషి చేస్తోందన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనుల ఒత్తిడి తగ్గించి, బోధనకు ఎక్కువ సమయం కేటాయించే విధంగా ఆదేశాల కోసం కృషి చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులపై అధికారుల ఒత్తిడి లేకుండా చూస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డాక్టర్ వేపాడ చిరంజీవి రావు కూడా అన్ని విధాలుగా సహకరించి, పరిష్కరించడానికి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని, ఏకపక్షంగా వ్యవహరించే అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చేలా వ్యవహరిస్తున్న కొందరు అధికారుల పనితీరును ప్రశ్నిస్తున్నామన్నారు. బాధ్యతాయుతమైన హోదాల్లో ఉన్న అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలనుకుంటేనే ఈ జిల్లాలో కొనసాగాలన్నారు. లేని పక్షంలో మీ మాతృ శాఖలోని మీ ఒరిజినల్ పోస్ట్ లోనే విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏవి సూకేష్, రాష్ట్ర ప్రతినిధులు ఉమామహేశ్వరరావు, కృష్ణ మోహన్, ఉమామహేశ్వరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్‌దారులు తప్పనిసరిగా జీవన ప్రమాణ ధృవపత్రం సమర్పించాలి

**– 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 మధ్య సమర్పించాలి**

**: జిల్లా ఖజానా అధికారి వి. ఎల్. సుభాషిణి**

అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్‌దారులు తమ జీవన ప్రమాణ ధృవపత్రాలు (లైఫ్ సర్టిఫికెట్)ను 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు తప్పనిసరిగా సమర్పించవలసి ఉంటుందని జిల్లా ఖజానా అధికారి వి. ఎల్. సుభాషిణి తెలిపారు. నవంబర్%-%25 మరియు డిసెంబర్%-%25 నెలల్లో ఇప్పటికే సమర్పించిన ధృవపత్రాలు ఈ సంవత్సరానికి పరిగణించబడవని,



అందువల్ల పెన్షన్‌దారులు కొత్త సంవత్సరానికి సంబంధించిన తాజా ధృవపత్రాలను నిర్దిష్ట గడువులోపే సమర్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జీవన ప్రమాణ ధృవపత్రాన్ని జిల్లా ఖజానా కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయాలు, మీసేవా కేంద్రాలు, పోస్టాఫీసులు, బ్యాంకులు లేదా జీవన ప్రమాణ యాప్ ద్వారా కూడా సమర్పించవచ్చని సుభాషిణి పేర్కొన్నారు. ధృవీకరణ ప్రక్రియలో ఆధార్ కార్డు, పెన్షన్ ఐడి లేదా పి పిఓ సంఖ్య, ఓటిపి కోసం మొబైల్ నెంబర్ మరియు బ్యాంక్ పాస్‌బుక్ దగ్గర ఉండాలని ఆమె తెలిపారు. పెన్షన్‌దారుల సౌకర్యం కోసం అన్ని కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు కూడా తెలిపారు.

# పాయకరావుపేటలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కార్యక్రమం

**– ఏఐసిసి అబ్జర్వర్ సుశాంత్ మిశ్రా**




పాయకరావుపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం శనివారం జరిగింది. పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయ కర్త మారుతి నారాయణ చక్రవర్తి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐసిసి అబ్జర్వర్ సుశాంత్ మిశ్రా ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ మేరకు అధ్యక్షుల నియామకం పట్ల పార్టీ నాయకులు,కార్యకర్తల నుంచి వ్యక్తిగత అభిప్రాయాలను సేకరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుశాంత్ మిశ్రా మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర,న్యాయ్ యాత్ర సమయంలో పలువురు మేధావులు, ఎన్జీవోలు,ప్రజా ప్రతినిధులు ఇచ్చిన సూచనల ఆధారంగా దేశవ్యాప్తంగా సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.దేశంలోని ప్రతి జిల్లాకూ ఏఐసీసీ,పీసీసీ అబ్జర్వర్లను పంపించి జిల్లా అధ్యక్షులు ఎంపికను ప్రజాస్వామ్య రీతిలో నిర్వహిస్తున్నారని వెల్లడించారు.మిశ్రా మాట్లాడుతూ, "ప్రతి జిల్లాలో పార్టీ అధ్యక్షుల ఎంపిక నిష్పాక్షికంగా జరుగుతుందని మీరు ఎవరినైనా జిల్లా అధ్యక్ష పదవికి సూచించాలనుకున్నా, ఎవరైనా పోటీ చేయాలనుకున్నా నిర్భయంగా మీ అభిప్రాయాలను చెప్పండని తెలిపారు.అసెంబ్లీ కోఆర్డినేటర్ల నియామకంలో, మండల స్థాయి నాయకుల ఎంపికలో ఇదే విధానాన్ని కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడా సురేష్, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి బోడా వెంకట్, పార్టీ సీనియర్ నాయకులు ఎంకేఎం శేఖర్ (బుజ్జి) కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కర్రి హేమంత్, నక్కపల్లి మండల అధ్యక్షులు ప్రగడ చక్రధర్, మండల అధ్యక్షులు మోర్త సింహాచలం,ఎన్ఎస్ వి సత్యనారాయణ,నడింపల్లి సూకరాజు,చిట్టిమూరి సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల వి ఆర్ ఓ ల నూతన కార్యవర్గం ఎన్నిక



దేవరాపల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం మండల నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం జరిగింది. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద పూర్వపు అధ్యక్షులు డి. కాసప్ప అధ్యక్షతన జరిగిన మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. మండల అధ్యక్షులుగా ఎస్. వెంకన్న దొర (దొరబాబు), ఉపాధ్యక్షులుగా పి. జామయ్య, ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా ఈ. అప్పారావు, కోశాధికారిగా బి. ఎరకయ్య, కార్యవర్గ సభ్యులుగా డి. కాసప్ప, పి. మధు, ఎం. ఈశ్వరరావు, బి. రత్నకుమారి, యు. రమణమ్మ కె. ఏడుకొండలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఎన్నికకు కావడం పట్ల మండల రెవెన్యూ అధికారులు (వి ఆర్ ఓ )లు హర్షం వ్యక్తం చేస్తూ కొత్త కార్యవర్గ సభ్యులను అభినందించారు.

# లారీ ఢీకున్న ప్రమాదంలో మహిళ మృతి

**-యువకునికి తీవ్ర గాయాలు**

సరుబుజ్జిలి, నవంబర్ 28, మేజర్‌న్యూస్: ఆమదాలవలస ఫ్లైఓవర్ బ్రిడ్జి మార్కెట్ కమిటీ చెక్ పాయింట్ సమీపంలో శుక్రవారం బైక్ ను, లారీ ఢీకొన్న ప్రమాదంలో మహిళ మృతి చెందగా మరో యువకునికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి. బూర్జ మండలం కొల్లివలస గ్రామానికి చెందిన నున్న గొప్పల మణికంఠ తన ద్విచక్ర (స్కూటీ) వాహనంతో తన తల్లి అయినటువంటి భానుమతితో కలిసి శ్రీకాకుళం వైపు వెళ్తుండగా పాలకొండ వైపు నుండి కొబ్బరికాయ లోడుతో వెళ్తున్న లారీ ఢీకొన దంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో భానుమతి అక్కడికక్కడే మృత్యువాత పడగా, మణికంఠకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. ప్రమాద విషయాన్ని తెలుసుకుని స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుని 108 వాహనం సహాయంతో శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రి పోస్టుమార్టం తరలించారు.

# కార్మికులు సొమ్మును కాజేసిన కాంట్రాక్టర్లు పై చర్యలు తీసుకోవాలి

**– జిల్లా ప్రధాన కార్యదర్శి కోన**

అనకాపల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ & ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ కోరారు. శనివారం సూపరింటెండెంట్ కృష్ణను కలిసి సమస్యలు పై వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులు, పీఎఫ్, ఈఎస్ఐ, జీతాలు డబ్బులు కాజేసిన పాత శానిటేషన్ కాంట్రాక్టర్లు టీవీటీ కంపెని వారిపై ఏందుకు అధికారులు చర్యలు తీసుకోలేదు అని ప్రశ్నించారు. అధికారులు కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోని వారి లిస్ట్ బ్యాక్ లిస్ట్ లో పెట్టాలని, అలాగే ప్రస్తుతం కాంట్రాక్టర్లు కార్మికులు కనీసవేతనం అమలు చేయాలనీ లేకుంటే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఆసుపత్రి సూపరింటిండెంట్ కృష్ణ మాట్లాడుతూ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బంగారి రవికుమార్, కార్మికులు వద్దాది పోలరావు, సూకరాజు, వద్దాది అప్పలరాజు, ఈశ్వరరావు, వినోద్, రామకృష్ణ, వెంకట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# నేడే విద్యుత్ సరఫరా కు అంతరాయం

కొత్తూరు, నవంబర్ 29, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం రోడ్డు రెల్లి వీధి, పారాపురం, కుంచాలపేట,ఒంద్రుజోల, మెట్టూరు, గూనభద్ర, నీలకంఠ పురం, ఉప్పరపేట,ఇరపాడు, గొట్టిపల్లి ,ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.ఈ లైన్లో విద్యుత్ లైన్లు మరమ్మత్తులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు.



## బ్యాట్ తో పరుగులు ఝులిపించిన ఉపాధ్యాయులు



**పోలాకి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం రాజారాంపురం గ్రామంలో మండల స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు శనివారం ఎంఈఓ లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు క్రికెట్ పోటీలలో పాల్గొన్నారు. పాఠాలు బోధిస్తూ విద్యార్థులను ప్రేరేపించే ఉపాధ్యాయులు క్రీడాక్షేత్రంలో బ్యాట్ ఝులిపించి పరుగులు తీశారు. బౌలింగ్ తో ప్రత్యర్థి టీం పై విరుచుకుపడ్డారు. ఆద్యాంతము క్రికెట్ క్రీడలో ఉపాధ్యాయులు తమదైన శైలిలో ముందుకు సాగారు. ప్రభుత్వ ఆదేశాలతో ఉపాధ్యాయుల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ లు శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే శిరీష



**పలాస, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పలాస మండలం పెదంచల, వీర రామచంద్ర పురం గ్రామాలకు చెందిన నవీన్ మరియు సాయి కుటుంబాల్ని శనివారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. అలాగే గాయాలపాలై పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబాల్ని కలిసి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా తాము తోడుంటామని భరోసా ఇచ్చారు.

## మండలం ఏర్పాటు లో మెట్టూరు కు మొండి చెయ్యి

### - నెరవేని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ

**కొత్తూరు, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన లో భాగంగా పాతపట్నం నియోజకవర్గం పరిది మెట్టూరు కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు కు ప్రభుత్వం మొండిచెయ్యి చూపింది. అదేవిధంగా పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం పరిది లో గల భామిని మండలాన్ని శ్రీకాకుళం జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ ఎన్నికలు ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్తూరు వచ్చిన సందర్భంగా భామినీ మండల ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరలేదు. మెట్టూరు కేంద్రం గా నూతన మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ పంధొమ్మిది పంచాయతీ తీర్మాణాలు చేసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ తో పాటు రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల సబ్ కమిటీ శ్రీకాకుళం జిల్లా పర్యటన కు వస్తున్న సందర్భంగా కమిటీ కి కలసి వినతి పత్రం అందజేయాలని కలెక్టర్ సూచన మేరకు కమిటీ కలసి వినతిపత్రం అందజేసినా నూతన మండలం ఏర్పాటు కు ప్రభుత్వం మొండిచెయ్యి చూపింది. పార్టీలకు అతీతంగా గా ప్రజా ప్రతినిధులు ముక్తకంతంతో శ్రీకాకుళం లో భామిని విలీనం చేయాలని కోరినా కూటమి ఎమ్మెల్యే కాలడ్డినట్లు విశ్వాసనీయ సమాచారం. తెలుగుదేశం దేశంకి ఆవిర్భావం నుండి భామిని మండలం ఆయువు పట్టు. అయితే భామిని మండలం శ్రీకాకుళం జిల్లా లో విలీనమైతే తమకు నష్టం వాటిల్లుతుందని అధికార ప్రతిపక్ష పార్టీ నేతలు అడ్డుకొన్నట్లు తెలిసింది. ఇక పోతే మెట్టూరు విషయానికొస్తే కొత్తూరు మండలం విడదీసి మెట్టూరు మండలం ఏర్పాటు కొంతమంది నేతలు వ్యతిరేకించినట్లు అత్యంత విశ్వాస నీయ సమాచారం. మండలం ఏర్పాటు విషయం లో పాతపట్నం ఎమ్మెల్యే సిఫార్స్ లెటర్ ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదనికి పంపిస్తామని జిల్లా స్థాయి అధికార్లు, మండల సాధన కమిటీకి చెప్పినట్లు తెలిసింది. నూతన మండలం ఏర్పాటు కు పాతపట్నం ఎమ్మెల్యే సుముఖంగా లేరని సమాచారం. ఏది ఏమైనా మెట్టూరు ప్రాంతాల గ్రామాల ప్రజలకు నూతన మండలం ఏర్పాటు ఎండ మావిగా మిగిలిపోయింది.

## విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేత



**నరసన్నపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దూకలపాడు ఎంపీయుపీ స్కూల్ నందు శనివారము ఒక్కో విద్యార్థికి 5 నోట్ పుస్తకాలు, ప్లాంక్ , కంపాస్ బాక్స్ పెన్నులను ఉపాధ్యాయులు టి. కామేష్, వారి కుటుంబ సభ్యులు, బత్తుల స్నేహ (డిజిటల్ అసిస్టెంట్.) వారి కుటుంబ సభ్యులు విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణయ్య , ఉపాధ్యాయులు పి. అప్పలనాయుడు,డి. కల్పన, దాతల కుటుంబ సభ్యులు స్నేహ పాల్గొని విద్యార్థులకు బాగా చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడమైనది.

## బి.టి. రోడ్డు పనులు ప్రారంభం

### - వల్లభరాయుడు పేట నుండి దొడ్ల రామచంద్ర పురం వయా దేవాడ

**నందిగాం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** నిత్యం పైనా పేర్కొన్న గ్రామాల ప్రజలు రహదారి ప్రయాణంలో నరకం అనుభవించే వారు. ఆ కల నెరవేరే రోజు వచ్చింది. ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నందిగాం మండలం వల్లభరాయుడుపేట నుండి దొడ్ల రామచంద్రాపురం వయా దేవాడ మీదుగా నూతన బి.టి రహదారి రోడ్లు నిర్మాణం కొరకు రహదారులు శాఖ నుండి మంజూరు అయ్యాయి. ఈ రోడ్డు పనులు రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ మరియు గుత్తేదారులు మరియు స్థానిక నాయకుల చేతుల మీదుగా పనులు ప్రారంభమయ్యాయి .ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుంది అని తెలియగానే పరిసర ప్రాంత గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## ఇల్లు, ఇళ్ల స్థలాలు దరఖాస్తు కోసం గడువును పొడిగించాలి

**బుచ్చయ్యపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ఇల్లు, ఇళ్ల స్థలాలు దరఖాస్తు కోసం గడువును పొడిగించాలని వడ్డాది పట్టణ టిడిపి అధ్యక్షులు దొండా నరేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆన్లైన్ సర్వర్ సమస్యలు, సచివాలయం సిబ్బంది సెలవులు కారణంగా వడ్డాది గ్రామ పంచాయతీలో దరఖాస్తులు సమర్పించడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. హౌసింగ్ యాప్ సర్వర్ డౌన్ కారణంగా దరఖాస్తులు అప్లోడ్ ఆలస్యం అవుతుందన్నారు. ఇప్పటికీ అనేక దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి అన్నారు. చివరి గడువు 30 వ తేదీ ఆదివారం సెలవు రోజు కావడంతో మరింత ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ పెద్దలు స్పందించి ఇళ్ల స్థలాలకు, ఇళ్ల స్కీములు మంజూరుకు దరఖాస్తు గడువును పొడిగించాలని ప్రభుత్వ పెద్దలకు నరేష్ విజ్ఞప్తి చేశారు.



## కేపీ అగ్రహారంలో భారీ అడుగుల కొండ చిలువ

**బుచ్చయ్యపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** కే.పీ అగ్రహారం గ్రామంలో తురిబిల్లి వారి పశువుల పాకలు దగ్గర శనివారం రాత్రి భారీ కొండ చిలువ ప్రత్యక్షమైంది. రైతులు పొలం పనులు ఊహించుకొని వస్తుండగా గట్టు పై కొండ చిలువ ను చూసి భయాందోళన చెందారు. ఈ విషయం తెలుసుకున్న సమీప రైతులు అక్కడకు చేరుకొని కొండ చిలువ ను కర్రలతో హతమార్చారు.



## నరేంద్రపురంలో కబ్జా గురైన భూమిని సర్వే చేయించి ప్రభుత్వ భూమిలో బోర్డులు ఏర్పాటు చేసిన

### : తాసిల్దార్ సత్యనారాయణ

### - ఎవరైనా ప్రభుత్వ భూమి పెత్తనం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం తాసిల్దార్



**అచ్చుతాపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం సరిహద్దులు గ్రామం నరేంద్రపురం ఈ గ్రామంలో నిన్న ఇక్కడ కనిపిస్తున్న ప్రభుత్వ భూమి కొంతమంది రైతులు ముసుగులో ఉన్న కొంతమంది నాయకులను నిలబెట్టి ఫోటోలు తీసి ఈ భూమి తమకు చెందిన భూమి అని కొంతమంది పేర్లు పెట్టడం కూడా జరిగింది ముఖ్యంగా మల్లవరం నరేంద్రపురం జనసేన అధ్యక్షులు నిర్మొహమాటంగా లేకుండా ఆభూమి ఆ రైతులదే అని చెప్పడం జరిగింది కానీ ఈరోజు తాసిల్దార్ సత్యనారాయణ గారు అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించి సర్వే చేయించి అది పక్కా ప్రభుత్వ భూమి దీని ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించి బోర్డు పెట్టడం జరిగింది నిజంగా నరేంద్రపురం గ్రామంలో మరెన్నో ప్రభుత్వ భూములు ఉన్నాయి ఎందుకంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతు కూలీలు వారి వారి పనుల్లో కుటుంబ పోసన కోసం తమ పనుల్లో ఉండటం నాయకులను అడిగేవారు లేరన్నట్టుగా ఈ విధంగా ప్రభుత్వములను ఆక్రమించుకుంటూ పోతున్నారు ప్రభుత్వం ఇలాంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను

## అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తాం

### - ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు



**బుచ్చయ్యపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలం వడ్డాది గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు కోసం సంబంధించిన అధికారులతో శనివారం ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 వ తేదీ లోపు సంబంధిత డాక్యుమెంట్ల తో సచివాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. వచ్చిన అన్ని దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, అవసరమైతే ఇంటింటి సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల ఆధారంగా ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు భూ సమీకరణ చేస్తుందన్నారు. ఆన్లైన్ జాబితాలో పేర్లు ఉన్న వాళ్ళకే ఇళ్ల స్థలాల మంజూరు చేస్తారని గుర్తు చేశారు. అదనపు సమయం కేటాయించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. దరఖాస్తులు సమర్పణలో అశ్రద్ధ వద్దన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ సమావేశం లో ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు తో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి సూరప్పారావు, స్టేట్ గ్రంథాలయ పరిషత్ మెంబర్ సిరిగిరి శెట్టి శ్రీరామ్మూర్తి, స్థానిక కూటమి నేతలు దొండా సన్యాసిరావు, దొండా గిరిబాబు, కుబిరెడ్డి వెంకటరావు, సింగంపల్లి రమేష్, పేరమ్మ, మాజీ సర్పంచ్ తామరాన దాసు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌వన్నీ అసత్య ఆరోపణలే

**- ఆధారాలతో సహా మాజీ ఎమ్మెల్యే బండారం బయటపెట్టిన శెట్టిపాలెం సర్పంచ్ అల్లు నాయుడు**



**నర్సీపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిని, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని శెట్టిపాలెం సర్పంచ్ అల్లు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే గణేష్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని, స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలనే సదుద్దేశంతో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు ఎంఎస్‌ఎంఈ పార్కు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దీనికోసం అధికారులు భూ సేకరణ చేపట్టినప్పుడు, రైతులందరూ స్పీకర్ గారిపై నమ్మకంతో స్వచ్ఛందంగా తమ భూములను ఇవ్వడానికి ముందుకు వచ్చారని అల్లు నాయుడు స్పష్టం చేశారు. సుమారు ఐదు నెలలుగా ఈ ప్రక్రియ జరుగుతుంటే, రెండు నెలల క్రితం లిస్టులు కూడా ప్రచురించారని, అప్పుడు మాట్లాడని గణేష్ ఇప్పుడు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. భూ సేకరణకు సంబంధించిన గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయని, అక్కడ సర్వే సక్రమంగా జరిగిందని స్వయంగా జడ్పీటీసీ భర్త, వైసీపీ నాయకులే మాట్లాడిన వీడియోలను ఈ సందర్భంగా అల్లు నాయుడు మీడియాకు చూపించారు. రైతులు సంతోషంగా భూములు ఇస్తుంటే, గణేష్ మాత్రం లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ రైతుల కోసం కాకుండా తన బినామీల కోసమే మాట్లాడుతున్నారని అల్లు నాయుడు సంచలన ఆరోపణలు చేశారు. భూ సేకరణ పరిధిలో గణేష్‌కు సంబంధించిన బినామీల పేరున సుమారు 38 ఎకరాల భూమి ఉందని, వారికోసమే ఆయన ఈ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా పలువురు బినామీల పేర్లు, వారి సర్వే నెంబర్లతో సహా వివరాలను ఆయన మీడియా ముందు బయటపెట్టారు. గతంలో సర్వే నంబర్ 73లో, మెడికల్ కాలేజీ పక్కన భూముల విషయంలో గణేష్ చేసిన సెటిల్మెంట్లు, అవినీతి ప్రజలకు తెలుసన్నారు. ప్రజలు ఛీకొట్టినా గణేష్‌కు బుద్ధి రాలేదని, ఇంకోసారి స్పీకర్ గారిపై గానీ, అభివృద్ధి పనులపై గానీ నిరాధార ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మాకవరపాలెం మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు, సర్పంచ్ నందకిషోర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిస్ట్ కాలేజీలో క్రిమినల్ చట్టాల మార్పుపై అవగాహన సదస్సు



**పరవాడ, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** స్థానిక సీఐ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో మంత్రిపాలెం ప్రాంతంలోని నిస్ట్ కాలేజ్ విద్యార్థులకు క్రిమినల్ చట్టాల మార్పులు (BNS, BNSS, BSA), సైబర్ నేరాలు, మరియు మాదకద్రవ్యాల (Drugs) ప్రమాదాలు గురించి అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులకు: కొత్త క్రిమినల్ చట్టాల ముఖ్య అంశాలు, సైబర్ నేరాల పద్ధతులు, వాటి నుండి రక్షించుకునే మార్గాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక–మానసిక–సామాజిక దుష్ప్రభావాలు, యువతలో డ్రగ్స్ వ్యసనం నివారణ చర్యలు, అత్యవసర సేవల నంబర్లు 100, 112, 1930 విషయాలను వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు సుమారు 120 మంది పాల్గొని అవగాహన పొందారు.

# ఆపదమిత్ర వాలంటీర్లను అభినదించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** యువ ఆపద మిత్ర స్కీమ్ లో భాగంగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్ డి ఎం ఏ ) ఆధ్వర్యంలో ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లో ఒడిస్సా రాష్ట విపత్తుల నిర్వహణ సంస్థ (ఓ డి డి ఎం ఎస్ ఏ ) ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టి ఓ టి ) ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని అక్టోబర్ 10 నుండి నవంబర్ 07 వతేదీ వరకు జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమనికి అనకాపల్లి జిల్లా నుండి 10 ఆపదమిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసి జిల్లాకు విచ్చేసిన అనంతరం శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శిక్షణ సమయంలో నేర్చుకున్న సహాయక చర్యలు, రక్షణ కార్యకలాపాలు (రిలీఫ్ & రెస్క్యూ ఆపరేషన్స్) అత్యవసర సన్నద్ధత మరియు ప్రాథమిక జీవరక్షణ పద్ధతుల గురించి వారు కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు వివరించారూ. ఆపదమిత్ర వాలంటీర్ల కృషిని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, జిల్లా స్థాయిలో విపత్తు నివారణ మరియు స్పందన చర్యల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. సమాజాధారిత విపత్తు నిర్వహణలో ఆపదమిత్ర వాలంటీర్ల సేవలు అమూల్యమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ కార్యాలయం సమన్వయ విభాగం పర్యవేక్షకులు ఎస్ వి ఎస్ వాసు నాయుడు, సీనియర్ సహాయకులు రెహమ్ తుల్లా, తదితరులు పాల్గొన్నారు .

## ముసిడిపల్లిలో పౌరహక్కుల దినోత్సవం



**దేవరాపల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలోని ముసిడిపల్లి ఎస్సీ కాలనీలో శనివారం పౌర హక్కుల దినోత్సవం విఆర్వో ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కె.వి రమణ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను అక్కడ సమస్యలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎస్సీ కాలనీలో ఉన్న సమస్యలను ఒక్కొక్కరుగా వివరించారు. కాలనీలో డ్రైనేజీ సమస్య మెరుగుపరచాలని, ఎప్పుడో కట్టిన కాలనీ ఇల్లు వర్షానికి కారిపోతున్నాయని ఇంటిలో ఉండడానికి ఇబ్బంది పడుతున్నామని, కొత్త ఇళ్లు శాంక్షన్ చేయాలని, అలాగే డి ఫారం భూములు సమస్యలు ఉన్నాయని ఆ సమస్యను పరిష్కరించాలని, ఎస్సీ కాలనీలో ఉన్న నిరుద్యోగ పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, సబ్సిడీ లోన్లు ఇవ్వాలని వారు కోరారు. దీనిపై స్పందించిన డివిఎంసి మెంబర్ కెవి రమణ విషయాలన్నింటినీ మినిట్స్ బుక్స్ లో రాయించి, వచ్చే విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ జిల్లా మీటింగ్ లో కలెక్టర్ తో చర్చించి సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముసిడిపల్లి ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బార్ సోషల్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవ్యవాధి సాంబశివరావు జన్మదిన వేడుకలు



**నర్సీపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** సీనియర్ న్యాయ వాది పూళ్ళ సాంబశివరావు 94 వ జన్మదిన వేడుకలు నర్సీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్యారములో శనివారం ఘనంగా కోర్టు సముదాయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచేసిన సీనియర్ సివిల్ జడ్జి షియాజ్ ఖాన్ మాట్లాడుతూ ఈ వయసు లో కూడా వృతి పరంగా చురుకుతనం తో ఎందురో జూనియర్ న్యాయవాదులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ఆయన రాసిన వివిధ న్యాయ అంశాలు పై వ్యాసం లు సీనియర్,జూనియర్ న్యాయవాదులకు ఉపయోగ పడే విధంగా బార్ అసోసియేషన్ కృషి చేయాలని సూచన చేసారు. రిటైర్డు జడ్జి, సీనియర్ న్యాయవాది మారేడమండ రామ శేషగిరి రావు మాటాడుతూ సాంబశివరావు గురించి ఆయన సేవలు జూనియర లకు మార్గదర్శకత్వం గురించి ప్రసంగించారు. ఇప్పటి న్యాయవాద తరం నకు ఆయన న్యాయవాద వృత్తి జీవితంలో ప్రత్యేకతలను వివరిచారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెట్టా ప్రభాకర్ మాట్లాడుతూ సాంబ శివరావు సివిల్, రెవెన్యూ , పదవి కాల చట్టాలు లో నిష్ణాతుడు గా పేరు గావించరాన్నారు. రెండు పర్యాయాలు అదనపు ప్రభుత్వ న్యాయ వాది గా ఉన్నారన్నారు. న్యాయ మూర్తి లు, కోర్టు సిబ్బంది సీనియర్, జూనియర్ న్యాయవాదులు సాంబ శివ రావు గారిని శ్రీమతి కామేశ్వరమ్మ గారిని సత్కరించారు ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి భరణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, రోహిత్, సెక్రటరీ అనిమిరెడ్డి శివ కృష్ణ సీనియర్ న్యాయ వాదులు పొక్కునూరి నాగేశ్వర రావు, గొలుసు శంకర రావు, ఐ వి బి రామచందు, గంగాధర ప్రభు, కె.ఆర్.వి సత్యనారాయణ పాల్గొన్నారు.

## రీసర్వేలో మా భూమి వేరొకరికి పట్టా..!

**- తహశీల్దార్ కు ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబ సభ్యులు**



**దేవరాపల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ప్రస్తుత సమాజంలో భూ సమస్యలతో సొంత కుటుంబీకుల మధ్య కలహాలు చెలరేగి, భూమి కోసం స్వార్థ స్వభావాలకు పోయి సొంత అన్నదమ్ములన్న విషయాన్ని మరిచిపోతున్నారు. ఇది ఎక్కడో జరగలేదు దేవరాపల్లి మండలంలోని తిమిరాం రెవెన్యూలో మల్లా ఈశ్వరరావు నా సొంత జిరాయితీ భూమిని, నా అనుమతి లేకుండా రీ సర్వేలో వేరొకరి పేరున పట్టా చేశారని శనివారం తహశీల్దార్ పి. లక్ష్మీదేవికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదారుడు ఈశ్వరరావు మాట్లాడుతూ నాకు వంశపర్యపర్యంగా పంపక దస్తావేజుల నుంచి వచ్చినటువంటి నా సాగు అనుభవం కలిగిన భూమిని నా సోదరుడైనటువంటి మల్లా శంకరరావుకు రీ సర్వేలో రెవిన్యూ అధికారులు పట్టా చేశారన్నారు. ఈ విషయంపై పలుమార్లు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగిన మాకు న్యాయం జరగటం లేదంటూ ఆ కుటుంబ సభ్యులు మల్లా అశోక్, లక్ష్మీ, రమణమ్మ, తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇల్లులు రీ సర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలి



**నక్కపల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** తమ్మయ్యపేట గ్రామంలో ఇల్లు రీ సర్వే చేసి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు, శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ గ్రామంలో ఇల్లు లు పరిశీలించారు, సర్వే చేసిన అధికారులు అశాస్త్రీయ పద్దతిలో సర్వే చేసి ఇల్లులు పరిహారం తక్కువగా చెల్లించారని అన్నారు. అధికారులు సిబ్బంది రీ సర్వే చేసి నష్టపరిహారం పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.నాగేశ్వరరావు, కె. చిన్నబ్బాయి, కె. సుబ్బారావు, కె. సత్యనారాయణ, కె. లక్ష్మి, ఎం. సూరిబాబు, వై. అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# మల్కాపురం పోలీసు స్టేషన్లో సీపీ ఆకస్మిక తనిఖీలు



**మల్కాపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** విశాఖ కమిషనరేట్ పరిధి లో ఉన్న పోలీసు స్టేషన్లు సీపీ డా.శంఖబ్రత బాగ్చి ఆకస్మిక తనిఖీలు గుబులు పుట్టిస్తున్నాయి. వరుసగా ఇటీవల కాలంలో అనేక పోలీసు స్టేషన్లు సందర్శించి స్టేషన్ అధికారులకు,సిబ్బంది కి పలు సూచనలు చేశారు.అనేక సందర్భాల్లో అధికారుల పనితీరు,వివిధ కేసుల ఫైల్స్,స్టేషన్లో చుట్టూ పరిశుభ్రత పై అరా తీసేవారు. తాజాగా శనివారం సాయంత్రం మల్కాపురం పోలీసు స్టేషన్ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్లో పెండింగ్ కేసుల ఫైళ్లను నిశితంగా పరిశీలించి,అన్ని రిజిస్టర్లు అప్డేటెడ్ గా ఉన్నవీ, లేనిదీ క్షుణ్ణంగా



పరిశీలించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలు స్టేషన్ నందు పరిష్కరిస్తున్న తీరు తెలుసు కున్నారు, స్టేషన్ పరిసరాలు మొత్తం పరిశీలించిన సీపీ స్టేషన్ ఆవరణ మొత్తం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ ఆదేశించారు.అన్ని అప్డేట్ గా ఉండడంతో సీఐ గోలాగని అప్పారావు పనితీరు ను అభినందించారు!

# ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ కు ఏఎస్సై లు గా పదోన్నత..

## సీపీ చేతుల మీద గా ఘనంగా సత్కారం





**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ కమిషనరేట్ లో పని చేస్తున్న పోలీసు సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ వారి కి తోడు నీడ గా కుటుంబ సభ్యుల వ్యవహరిస్తూన్న నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి. పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజేయు కార్యక్రమం నిర్వహిస్తున్న సిబ్బంది మదిలో కొలువై తీరారు.శనివారం నగర పోలీసు కమిషనరేట్ కు చెందిన ఇద్దర అధికారుల కు పదోన్నతులు పొందారు. ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ళకు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి అందజేయడం జరిగినది.సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రాధాన్యం ఎల్లప్పుడూ ఇచ్చే సిపి పోలీసు శాఖ నందు పదోన్నతి పొందిన సదరు సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో పాటుగా నగర పోలీసు సమావేశమందిరం (టెంపుల్ ఆఫ్ లెర్నింగ్) కు ఆహ్వానించి ,నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను ఇతర ఉన్నతాధికారులతో కలిసి స్వయముగా అందజేశారు.సీపీ చేతుల మీద వారికి సింగిల్ స్టార్ పెట్టడంతో.. ఆ ఇద్దరు సిబ్బంది కి చెప్పలేని ఆనందం వ్యక్తం చేసినట్లు పదోన్నతులు పొందిన అధికారులు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు మా సర్వీస్ లో చూడలేదని అన్నారు.ఇంత గొప్ప సత్కారం కు సిపి ప్రత్యేక సెల్యూట్ చేశారు..

# విలువలతో కూడా రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారు

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** విలువలతో కూడిన రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని ప్రముఖ విద్యావేత్త, మాజీ ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భారత రాజ్యాంగంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం తయారీకి అంబేద్కర్ అవిరళ కృషి చేశారని అన్నారు. రాజ్యాంగ రచనకు సంబంధించిన మూలాలు 1919లో అంబేద్కర్ ఆరంభిచారని చెప్పారు. వైవిధ్యమైన భాషలు, మతాలు ఉన్న భారతావని ఏకం చేసింది రాజ్యాంగమేనని అన్నారు. భద్రత, భరోసా, న్యాయం లభిస్తాయనే నమ్మకాన్ని, ధీమాను రాజ్యాంగం ప్రజలకు అందించిందని చెప్పారు. భారత దేశ రాజ్యాంగం ఎంతో వైవిధ్యమైనదని చెప్పారు. ప్రపంచంలోని అనేక దేశాలు కులాలు, మతాలు, ప్రాంతాల ఆధారంగా నిర్మాణం జరిగాయని, భారతదేశం మాత్రం దీనికి విభిన్నంగా నిర్మాణం జరిగిందని దీనికి మూలం రాజ్యాంగం చెప్పారు. మతం ఆధారంగా దేశాన్ని నిర్మించాలని నాటి నాయ కత్వం అనుకోలేదని అన్నారు. ప్రపంచ లోని అనేక దేశాలు ఇతర దేశాల వాసన తమపై పడకుండా ఉండాలని భావించాయని, భారత్ ఎన్నడూ అలా భావించలేదని చెప్పారు. ఈ దేశంలో నివసించే ప్రతి ఒక్కరికి హక్కులు, సమాన అవకాశాలు అందించే విధంగా రాజ్యాంగాన్ని నిర్మించిన విధానం వివరించారు. సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించుకునే సామర్థ్యం యువత కలిగి ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని సంరక్షించుకునే బాధ్యతను కూడా యువత తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని తానే రచించానని అంబేద్కర్ ఏనాడు చెప్పలేదని అదే ఆయన వ్యక్తిత్వం యొక్క



గొప్పదనం అని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ప్రతిపాదించిన వ్యక్తి మన తెలుగువారైన ఎన్.జి. రంగా అని, ఈ విధంగా అంబేద్కర్ చైర్మన్ కావడానికి మన తెలుగు వ్యక్తి దోహదం అయ్యారని తెలిపారు. డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ ఉండాలని గాంధీజీ సైతం సూచించిన సందర్భాన్ని ఉదహరిస్తూ తన ప్రసంగాన్ని అందించారు. న్యాయ వ్యవస్థ ఎలా ఉండాలో నిర్దేశించిన రాజ్యాంగం మనదని, దేశ భవిష్యత్తును నిర్దేశించే ఒక బలమైన డాక్యుమెంట్ గా భారత రాజ్యాంగం నిలుస్తుందని చెప్పారు. భారతీయుల చేత, భారతీయుల కోసం రచించబడిన గ్రందం గా రాజ్యాంగమని చెప్పవచ్చునని అన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగంలో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభాతృత్వం దేశంలో ఏ విధంగా సాకారం చేశారు అనే అంశాలను సోదాహరణంగా వివరించారు. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి అతిధి పరకాల ప్రభాకర్ ను సత్కరించారు.

## ఆల్టర్ నేటివ్ మెడిసిన్ లో

# అమెరికా డాక్టరేట్ పొందిన డాక్టర్ సునీత

**అక్కయ్య పాలెం, నవంబర్ 29, మేజర్ న్యూస్:** మానవాళికి అత్యంత సురక్షితమైన ఆల్టర్ నేటివ్ మెడిసిన్లో డాక్టర్ సునీత సారికి నార్త్ అమెరికా లోని అత్యంత ప్రతిష్టాత్మకమైన మెడిసినా ఆల్టర్నేటివా అజ్టెకా యూనివర్సిటీ నుంచి అత్యున్నత డాక్టరేట్ పట్టా పొందారు. మానవులను వేధిస్తున్న ప్రమాదకరమైన బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధిపై ఆల్టర్ నేటివ్ మెడిసిన్ తో తాను చేసిన పరిశోధనలకు గాను ఈ డాక్టరేట్ ను తనకు ప్రధానం చేశారన్నారు. ఆమె శనివారం మీడియాతో మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మానవాళికి వస్తున్న అతి ప్రమాదకరమైన వ్యాధులకు వాడుతున్న పలు ఆధునిక ఔషధాల వల్ల ఆయా వ్యాధులు తగ్గుతున్నప్పటికీ, తరువాత మరికొన్ని ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. వీటిని సమర్ధ వంతంగా నిరోధించేందుకు ఆక్యుపంచర్, ఆక్యుప్రెజర్, హిజామా తదితర 52 రకాల సురక్షితమైన ఆల్టర్ నేటివ్ థెరపీస్ ను తాను నిర్వహిస్తా నన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ వైద్య సదస్సులో తాను పాల్గొని పలు పరిశోధనా పత్రాలను సమర్పించా నన్నారు. సన్ఫో గ్లోబల్ ఫెడరేషన్ వారు సన్ఫో సపోర్టివ్ ఫెలో షిప్ ను తనకు ఇచ్చి గౌరవించా రన్నారు. ట్రెడిషనల్ మెడిసిన్ లో డాక్టర్ అఫ్ ఫిలాసఫీ పొందానన్నారు. సన్ఫో ఇంటర్నేషనల్ లైఫ్ ఫెలో షిప్ అవార్డ్ -2025 వచ్చిందన్నారు. ఆంధ్రా తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఐదుగురు పాల్గొనగా వారిలో మన రాష్ట్రంలోని విశాఖ పట్నం నుంచి నేను మాత్రమే పాల్గొన్నా నన్నారు. ది ఓపెన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఫర్ కాంప్లిమెంటరీ మెడిసిన్స్ విభాగంలో కూడా పలు అవార్డులు రావడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు.



## పెందుర్తి పోలీసుల అదుపులో

# గంజాయి ముద్దాయి..!

## రెక్కీ చేసి పట్టుకున్న పోలీసులు



**పెందుర్తి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని నరవ హై స్కూల్ జంక్షన్ వద్ద,నరవ గ్రామానికి చెందిన స్వర్ణపూడి సంపత్ సాయి శ్రీరామ్ మణికంఠ మారుతి (31 సంవత్సరాలు), బీటెక్ వరకు చదువుకొని , గంజాయి సేవించడం అలవాటుపడి, ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయి కొనుగోలు చేసి పెందుర్తి పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడనే విశ్వసనీయ సమాచారంతో పెందుర్తి సీఐ సతీష్ కుమార్ ఆదేశాలతో పెందుర్తి ఎస్సై దేముడు నాయుడు తన బృందంతో కలిసి మాటువేసి, నరవ హై స్కూల్ జంక్షన్ వద్ద నిందితుడిని 1 1/2 కేజి గంజాయి తరలిస్తున్న సమయంలో పట్టుకుని అరెస్టు చేశారు.అనంతరం నిందితుడిని కోర్టుకు హాజరు పరచగా, నిందితుడు పై 14 రోజులు రిమాండ్ విధించింది. అనంతరం నిందితుడిని సెంట్రల్ జైలు కు తరలించి జైలు అధికారులకి అప్పగించారు.పెందుర్తి పోలీసులు నేర నిరోధక చర్యలలో భాగంగా అక్రమంగా డ్రగ్స్/గంజాయి రవాణా, విక్రయం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సతీష్ హెచ్చరించారు.

# గీతం వేధికగా "లాసా" 13వ అంతర్జాతీయ సమావేశాలు

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా డిసెంబర్ 19 నుంచి 20వ తేదీ వరకు లేబొరేటరీ ఎనిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) 13వ అంతర్జాతీయ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు లాసా జాతీయ అధ్యక్షుడు, సిఎస్ఐఆర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయపాల్‌సింగ్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన తెలియజేశారు. లాసా ఉపాధ్యక్షుడు డాక్టర్ జె.మహేష్‌కుమార్, కార్యదర్శి డాక్టర్ ఆర్.కె.శక్తి దేవన్, సమావేశాల కమిటి ఛైర్మన్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి.సుహసిన్, కన్వీనల్‌లు డాక్టర్ నేమాని హరిశంకర్, డాక్టర్ నితిన్ యాదవ్ సమక్షంలో అంతర్జాతీయ సమావేశాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔషధ పరిశోధనలలో భాగంగా శాస్త్రవేత్తలు జంతువులపై జరిపే పరిశోధనలకు సంబంధించి దేశంలో లేబొరేటరీ ఎనిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) క్రియాశీల పాత్రపోషిస్తోందని, ప్రస్తుతం దేశంలో దాదాపు 1300 మంది శాస్త్రవేత్తలు లాసాలో జీవిత సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లాసా వార్షిక సదస్సులను, సమావేశాలను నిర్వహిస్తోందని, ఇందులో వివిధ దేశాల నుంచి శాస్త్రవేత్తలు పాల్గొని నూతనంగా వస్తున్న శాస్త్ర, సాంకేతిక అంశాల పై చర్చలు జరుపుతారని పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 19%-%20 తేదీలలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ తో సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సమావేశాలకు దేశ విదేశాల నుంచి ముఖ్యంగా అమెరికా, యుకె, సింగపూర్, ఇటలీ, థాయ్‌లాండ్ తదితర దేశాల నుంచి జంతు శాస్త్రవేత్తలు, ఔషధరంగ నిపుణులు, వెటర్నరీ సైన్స్ పరిశోధకలు మరియు దేశంలోని కేంద్ర పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు మొత్తం 600 మందికి పైగా ప్రతినిధులు, 100 వలంటీర్లు పాల్గొనున్నారని వారు తెలిపారు. ఈ ఏడాది జరిగే అంతర్జాతీయ సదస్సు యొక్క థీమ్ "డ్రగ్ డిస్కవరీ మరియు ట్రాన్స్‌లేషనల్ రీసెర్చిలో జంతు అద్యయనాల నుండి ఫర్ క్లీనికల్



అంతర్దృష్టులు అని తెలిపారు. ఈ సమావేశాల ద్వారా ఔషధ పరిశోధనలలో ఉపయోగించే జంతువుల ఆరోగ్యం, సంక్షేమం, నైతికత మరియు నియంత్రణ అంశాలు వంటి ముఖ్య విషయాలను ప్రయోగాత్మక లాబొరేటరీ ఎనిమల్ సైన్స్‌లో తాజా మరియు ఆధునిక అభివృద్దులను చర్చించనున్నారు. అదేవిధంగా ముందస్తుగా డిసెంబర్ 18న మూడు కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లు నిర్వహిస్తామన్నారు. ప్రీక్లినికల్, రెగ్యులేటరీ మరియు ట్రాన్స్‌లేషనల్ రీసెర్చి రంగాలలో పని చేస్తున్న లాసా సభ్యులు, ప్రముఖ నిపుణులు, పరిశోధకులకు తమ ఆవిష్కరణాత్మక అన్వేషించేందుకు మరియు డ్రగ్ డిస్కవరీ, డెవలప్‌మెంట్ కీలకమైన, అర్ధవంతమైన చర్చలు జరపడానికి, పరిశోధిక విద్యార్ధులు, పి.జి.విద్యార్ధులు పాల్గొని సందేహలను నివృత్తి చేసుకోవడానికి ఈ సమావేశాలు వేధికగా ఉపయోగపడతాయన్నారు. జంతువుల రవాణాలో ఇబ్బందులు తొలగించాలి : ఔషధ ప్రయోగాలకు ఉపయోగించే జంతువుల రవాణాలో ముఖ్యంగా విమానాల ద్వారా జంతువులను రవాణా చేయడంలో కొత్త నిబంధనలు అవరోధంగా ఉన్నాయని, రహదారి మార్గం పై ఆధారం పడటంతో ప్రయోగశాలలకు చేరేలోగా జంతువులు మరణిస్తున్నాయని ప్రభుత్వం చొరవ చూపి గతంలో మాదిరి విమానాల ద్వారా జంతువుల రవాణాను పునరుద్ధరించాలని లాసా జాతీయ అధ్యక్షుడు, సిఎస్ఐఆర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయపాల్‌సింగ్ విజ్ఞప్తి చేశారు.

# కొరాపుట్-సింగపూర్ రోడ్డు రెట్టింపు ప్రాజెక్టులో భాగంగా టన్నెల్ నంబర్ 35 పనులు పూర్తి




**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొరాపుట్-సింగపూర్ రోడ్డు రెట్టింపు ప్రాజెక్టులో భాగంగా టన్నెల్ నంబర్ 35 పనులు పూర్తయ్యాయి. వాల్టేర్ డివిజన్ పరిధిలోని ఎస్ కె పి ఐ నుంచి కె టీ జి ఏ స్టేషన్ల మధ్య ఉన్న ఈ టన్నెల్ 630 మీటర్ల పొడవు ఉంది. టన్నెల్ నిర్మాణం వంద శాతం అలైన్‌మెంట్ మ్యాచింగ్‌తో పూర్తయింది. ఈ టన్నెల్‌ను 5 డిగ్రీల కర్వ్‌తో హార్స్‌షూ ఆకారంలో నిర్మించారు. ఈ నిర్మాణం విశాఖపట్నంలోని చీఫ్ ఇంజనీర్, కన్స్ట్రక్షన్-II పరిధిలోకి వస్తుంది. ఈ ముఖ్యమైన విజయాన్ని వీక్షించడానికి వాల్టేర్ డివిజన్‌కు చెందిన ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు. ఈ విజయం కొరాపుట్-సింగపూర్ రోడ్డు సెక్షన్‌లో రైల్ కనెక్టివిటీని పెంచడంలో మరియు సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కీలకమైన దశగా నిలిచింది. టన్నెల్ నంబర్ 35 పూర్తి చేయడం ద్వారా తూర్పు కోస్ట్ రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధిని ఖచ్చితత్వం నాణ్యతతో ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషికి నిదర్శనం. ట్రాక్ రెట్టింపు పూర్తయిన తర్వాత ఈ ప్రాజెక్టు రైల్ కనెక్టివిటీని ప్రాంతీయ అభివృద్ధిని పెంచుతుందన్నారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కార్మిక సంస్కరణలపై కార్యశాల



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోషల్ వర్క్ విభాగం విద్యార్థుల కోసం రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించినట్లు సోషల్ వర్క్ విభాగాధిపతి, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ ఆచార్య ఎస్. హరనాథ్ తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మిక చట్టాల విషయ నిపుణుడు డాక్టర్ జె. ప్రసాద్ 'కార్మిక సంస్కరణల'పై ఏయూ ఎం.ఎస్.డబ్ల్యూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా, డాక్టర్ జె. ప్రసాద్ ఎం. ఎస్. డబ్ల్యూ విద్యార్థులకు రెండు విజ్ఞానదాయకమైన వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. సమకాలీన కార్మిక మరియు పారిశ్రామిక అంశాలపై విద్యార్థులకు ఉన్న అమితాసక్తిని ఇది ప్రతిబింబించింది. సభను ఉద్దేశించి డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ నూతన లేబర్ కోడ్లపై ప్రభుత్వ నోటిఫికేషనన్ను స్వాగతిస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల కార్మికులపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. కార్మిక చట్టాల హేతుబద్ధీకరణ పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి మరియు పారిశ్రామికీకరణకు కొత్త ఊపునివ్వడానికి ఒక ప్రధాన ముందడుగు అని ఆయన నొక్కిచెప్పారు. ఈ సరళీకృత చట్టపరమైన విధానం మరింత సమతుల్యమైన, పారదర్శకమైన మరియు వృద్ధి, ఆధారిత పారిశ్రామిక వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా యజమానులకు ఉద్యోగులకు ఇద్దరికీ ప్రయోజనం చేకూరుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఈ చట్టాల అమలులో ఉన్న ఆచరణాత్మక సవాళ్లు, కార్మికులలో అవగాహన లోపం కొత్త చట్టపరమైన విధానాన్ని సమర్ధవంతంగా అమలు చేయడంలో సంస్థలు, అధికారుల బాధ్యతపై డాక్టర్ ప్రసాద్ పలు కీలక ఆలోచనలను పంచుకున్నారు. నాలుగు లేబర్ కోడ్ల ముఖ్యమైన ప్రయోజనాలను వివరిస్తూ29 కేంద్ర కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా ఏకీకృతం చేయడం ద్వారా వేతనాలు, ఉద్యోగి మరియు కార్మికుడు వంటి కీలక పదాలకు ఏకరీతి నిర్వచనాలు లభిస్తాయని, తద్వారా పరిపాలనా భారం తగ్గి, నిబంధనల పాటించటం సులభతరం అవుతుందని ఆయన అన్నారు. అసంఘటిత రంగంతో సహా అన్ని రంగాలకు వర్తించేలా 'జాతీయ కనీస వేతనం ప్రవేశపెట్టడం వల్ల తక్కువ వేతనం పొందే కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ప్రాంతీయ వేతన వ్యత్యాసాలు తగ్గుతాయని చెప్పారు. మొట్టమొదటిసారిగా గిగ్ ప్లాట్ఫామ్ కార్మికులను సామాజిక భద్రతా వలయంలోకి తీసుకువచ్చారన్నారు. దీని కోసం అగ్రిగేటర్లు తమ టర్నోవర్లో కొంత భాగాన్ని ప్రత్యేక సంక్షేమ నిధికి జమ చేయాల్సి ఉంటుంది. 'వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్' ఒ ఎస్ హెచ్ కోడ్ ద్వారా వార్షిక ఆరోగ్య తనిఖీలు తప్పనిసరి చేయడం, తగిన భద్రతా చర్యలతో మహిళలు రాత్రి షిఫ్టుల్లో పనిచేయడానికి అనుమతించడం సమాన పనికి సమాన వేతనాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. లే-ఆఫ్ పరిమితిని 299 మంది కార్మికులకు పెంచడం ద్వారా యజమానులకు పెరిగిన వెసులుబాటు, అలాగే నిర్ణీత కాల పరిమితి ఉద్యోగులకు ఒక సంవత్సరం తర్వాత పూర్తి చట్టబద్ధమైన ప్రయోజనాలను కల్పించడం, అనధికారిక నియామకాలను తగ్గించడానికి రాతపూర్వక నియామక పత్రాలను తప్పనిసరి చేయడం వంటి సానుకూల అంశాలను కూడా చర్చించారు. అదే సమయంలో డాక్టర్ ప్రసాద్ కొత్త కోడ్లకు సంబంధించిన పలు సందేహాలను కూడా వివరించారు. రిట్రెంట్మెంట్ ఉద్యోగాల కోత పరిమితిని 300 మంది కార్మికులకు పెంచడం వల్ల, ముఖ్యంగా మధ్య తరహా పరిశ్రమలలో ఉద్యోగ భద్రత తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ ప్రకారం సమ్మెలకు 60 రోజుల నోటీసు ఇవ్వాలనే నిబంధన రాజీ చర్చల సమయంలో ఆంక్షలు కార్మికుల శక్తిని బలహీనపరచవచ్చని, యూనియన్ గుర్తింపు కోసం 51 శాతం ప్రాతినిధ్యం అవసరం కావడం చిన్న యూనియన్లను దెబ్బతీస్తుందని అన్నారు. సార్వత్రిక కవరేజీకి ప్రయత్నాలు జరిగినప్పటికీ, సంక్లిష్టమైన నిర్వచనాలు మరియు వివిధ రాష్ట్రాల నిబంధనల వల్ల అనధికారిక వలస కార్మికులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కొత్త 'ఇన్స్పెక్టర్-కం-ఫెసిలిటేటర్' పాత్ర అమలు సలహా బాధ్యతల మధ్య వైరుధ్యాలను సృష్టించవచ్చని, అలాగే విస్తరించిన సామాజిక భద్రతా విరాళాలు, అధిక గ్రాట్యుటీ అర్హత వంటివి చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు నిర్వహణ ఖర్చులను పెంచవచ్చని తెలిపారు. ఈ నాలుగు లేబర్ కోడ్ 2020-2021 మధ్య ఆమోదించబడి, 2025 నవంబర్ 21న దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చినప్పటికీ, వాటి అమలు తీరు అసమానంగా ఉందని డాక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. అనేక రాష్ట్రాలు ఇంకా నిబంధనలను రూపొందిస్తుండగా, మధ్యప్రదేశ్ గుజరాత్ వంటి కొన్ని రాష్ట్రాలు విధానంలోని కొన్ని అంశాలను ప్రయోగాత్మకంగా అమలు చేయడం ప్రారంభించాయన్నారు. మరోవైపు కార్మిక సంఘాలు ఈ సంస్కరణలను "శ్రామిక వర్గాలపై యుద్ధం"గా అభివర్ణిస్తూ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నాయని, సవరణలు చేయకపోతే మరింత ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే 45 రోజుల సమయం ఇచ్చినందున, ఇంకా ముసాయిదా నిబంధనలను సమర్పించని రాష్ట్రాల నుండి మనం కొన్ని మంచి మార్పులను చూడవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎస్. హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలు నగర ప్రజలపై ఉండాలి

## - నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన 4 వ జోన్ లో ఉన్న శ్రీశ్రీశ్రీ క న క మ హా ల క్ష్మి అమ్మవారిని నగర మేయర్ దంపతులు కుటుంబ



సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మార్గశిర మాసంలో అమ్మవారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగి ఆయురారోగ్యాలు చేకూరుతాయని తెలిపారు. నేడు అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు. ఆలయ అధికారులు మేయర్ దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు.

# పర్యాటక ప్రాంతంలో ప్రవేశాలకు ఇంటిగ్రేటెడ్ కార్డ్



**విశాఖపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:**వీఎంఆర్డీఏకు చెందిన పలు పర్యాటక ప్రాంతాలను సందర్శకులకు మరింత చేరువ చేసేందుకు కొత్తగా ఇంటిగ్రేటెడ్ కార్డ్ ను ప్రవేశపెడుతున్నట్టు చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ పేర్కొన్నారు. శనివారం ఉదయం వీఎంఆర్డీఏ సమావేశమందిరంలో శ్రీ ప్రణవ్ గోపాల్ గారి అధ్యక్షతన జరిగిన అథారిటీ సమావేశంలో వీరిద్దరూ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ శ్రీ హరేందిర ప్రసాద్ జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్ ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వితేజ్, తదితరులు వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

# ఇందిరా విహార్ ఆడిటోరియంలో ముగిసిన విరాట్ 2025




**మధురవాడ, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** శనివారం మధురవాడ లో శ్రీనివాస ఇన్స్టిట్యూట్ అఫ్ మానేజ్మెంట్ (సిమ్స్) ఎన్ వి పి లా కళాశాల మరియు సీఎంటి బిజినెస్ స్కూల్ సంయుక్తం గా నిర్వహిస్తున్న విరాట్–2025 రెండోవ రోజు ముగింపు కార్యక్రమం నేషనల్ మానేజ్మెంట్ అండ్ లా ఈవెంట్స్ కార్యక్రమం ఇందిరా విహార్ ఆడిటోరియం లో ఘనంగా ముగించారు. మధురవాడ లో శ్రీనివాస ఇన్స్టిట్యూట్ అఫ్ మానేజ్మెంట్ (సిమ్స్) ఎన్ వి పి లా కళాశాల మరియు సీఎంటి బిజినెస్ స్కూల్ సంయుక్తం గా నిర్వహిస్తున్న ఆళ్వార్ దాస్ ఎడ్యుకేషనల్ క్యాంపస్ వారి గ్రాండ్ "విరాట్ 2025 – డిగ్రీ, ఐటీ, మేనేజ్మెంట్.. లా ఫెస్ట్"ను శనివారం విద్యార్థులు, అధ్యాపకులు, ప్రముఖులు మరియు ఆహ్వానించబడిన అతిథులతో విజయవంతంగా ఈవెంట్స్ యొక్క ముగింపు కార్యక్రమం ఇందిరా విహార్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం అధికారిక పరిచయంతో ప్రారంభించారు. అనంతరం ప్రముఖులు డాక్టర్ అర్చన – సీఎంటి డైరెక్టర్, డాక్టర్ అలక్ చంద్రుడు – ఎన్ వి పి ప్రిన్సిపాల్, డాక్టర్ ప్రశాంత్,సిమ్స్ డైరెక్టర్, డాక్టర్ లారెన్స్, సిమ్స్ ప్రిన్సిపాల్, దీపిక దాస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, వేదికపైకి ఆసీనులు అయ్యారు. ఈ వేడుకలో గౌరవ అతిథి: ప్రొఫెసర్ ఎం విజయ భాస్కర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపిక దాస్ పాల్గొని హృదయపూర్వక మరియు స్ఫూర్తిదాయకమైన ముగింపు ప్రసంగం ఇచ్చారు. ప్రతి ఒక్కరూ సమగ్ర అభివృద్ధి మరియు విద్యా నైపుణ్యం పట్ల సంస్థ యొక్క నిబద్ధతను, ఇటువంటి ఫస్ట్ జరిగేటప్పుడు విద్యార్థులు పాల్గొని వారిలోని ఆలోచనలను వేరే విద్యార్థులతో పంచుకోవడం వలన మంచి ఆలోచనలు వస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరు ప్రముఖులు, నిర్వాహకులు, భాగస్వాములు మరియు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలుపుతూ రుచా మిశ్రీకోట్కర్ ధన్యవాదాలతో ముగింపు ఉపన్యాసంతో ముగించారు. క్రికెట్ విన్నెర్స్ ప్రిజం కళాశాల బాడ్మింటన్ (గర్ల్స్ ) విన్నర్ ఎన్ వి పి లా కళాశాల వాలీ బాల్ (మెన్ ) విన్నర్ ఏ వి ఎన్ కళాశాల టేబుల్ టెన్నిస్ (డౌబెల్స్ ) విన్నెర్స్ ఎన్ వి పి లా కళాశాల రెండు రోజుల విరాట్ 2025 ఫెస్టో విస్తృత శ్రేణి విద్యా, సాంస్కృతిక మరియు నిర్వహణ గెలిచినా వారికి, పాల్గొన్న విభాగాలలోని విద్యార్థుల నుండి చురుకైన భాగస్వామ్యం చూపిన వారికి బహుమతులు అందచేశారు.




## బాందేవపురం పిఏసిఎస్ చైర్మన్ గా కృష్ణమూర్తి రాజు ప్రమాణ స్వీకారం

**పద్మనాభం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలోని బాందేవపురం పి ఎ సి ఎస్ చైర్మన్ గా సాగి కృష్ణమూర్తిరాజు శనివారం సొసైటీ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ తో పాటు పి ఏ సి ఎస్ త్రి మెన్ కమిటీ సభ్యులుగా రెడ్డి శ్రీను,బుగత శ్రీనివాసరావు లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సాగి కృష్ణమూర్తిరాజు మాట్లాడుతూ తన పై నమ్మకముతో, ఎంతో విశ్వాసంతో తనను ఈ పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కి కృతజ్ఞతనీయుడునని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సొసైటీ సభ్యులకు పూర్తి సమయం అందుబాటులో ఉంటానని, ప్రస్తుతం సుమారు మూడు కోట్ల 50 లక్షల ఆర్థిక లావాదేవీలతో నడుస్తున్న బాందేవపురం పిఏసిఎస్ ను తన పదవీకాలంలో 10 కోట్ల వ్యవసాయ,వ్యాపార లావాదేవీలకు చేరువుగా ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించి మండలంలోనే అతిపెద్ద సొసైటీగా తీర్చిదిద్దుతానని చైర్మన్ తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కాళ్ళ నగేష్ కుమార్, మండల జనసేన పార్టీ నాయకుడు నల్లి బంగారునాయుడు( ఎం బి ఎన్), బాందేవపురం,పద్మనాభం పిఏసిఎస్ కార్యదర్శులు వి నరేష్ కుమార్(ఇంచార్జ్), కనకల కోటేశ్వరరావు,బాందేవపురం పంచాయతీ మాజీ సర్పంచ్ లు సింక సూరీడు, గంగిరెడ్ల వెంకటరమణ, మద్ది పంచాయితీ టిడిపి నాయకుడు మొకర సన్నిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసం గా టేబుల్ టెన్నిస్ ఇంటర్ కాలేజియేట్ కమ్ టీమ్ సెలక్షన్ ట్రైల్స్

**ఆనందపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** జేఎన్టీయూ–జీవీ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ ఇంటర్ కొలిజేట్ కమ్ టీమ్ సెలక్షన్ ట్రైల్స్ ఎన్ఎస్ఆర్ ఐ టి కళాశాల వేదిక గా డిపార్ట్మెంట్ ఆఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 29 న అట్టహాసం గా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ కార్యక్రమానికి హాజరైన డా. పి. సుబ్బరాజు, సి.ఎమ్.ఓ, డా. ఆర్. కృష్ణంనాయుడు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్, అతిధులు మరియు సెలెక్షన్స్ కీ జడ్జిలు గా డా. జి. సి హెచ్.ఎస్.ఎన్. రాజు, యూనివర్సిటీ అబ్సర్వర్, డా. బి. అరుణ్ కుమార్, సెలక్షన్ కమిటీ మెంబెర్, కే. వి. మురళి మోహన్ పాత్రో,సెలక్షన్ కమిటీ మెంబెర్ మొదలగువారు హాజరు అయినారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, ఇటువంటి స్పోర్ట్స్ ఫెస్టివల్స్ ని నిర్వహించెటం ద్వారా విద్యార్థులలో ఉన్న టాలెంట్ ని గుర్తించే అవకాశం దొరుకుతుందని, ఇలాంటి స్పోర్ట్స్ ఫెస్టివల్స్ ని కండక్ట్ చేయటానికి ముందుకు వచ్చిన కాలేజీ ఫీజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఢిల్లేశ్వర రావు, ఇతర ఫీజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ టీమ్ ని అభినందించటం జాతిగింది. ఉపాధ్యాయులందరితో యోగా చేయించటం జరిగింది. ఈ సందర్భం గా కళాశాల సెక్రటరీ, డా. ఎన్. ప్రసాదరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శంభు ప్రసాద్, సిఎమ్ఓ డాక్టర్ పి.ఎస్. రాజు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. ఆర్. కృష్ణం నాయుడు ఫీజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఢిల్లేశ్వర రావు, ఇతర ఫీజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ టీమ్ ని అభినందించటం జరిగింది. ఈ స్పోర్ట్స్ ఫెస్టివల్ లో గెలుపొందిన మరియు పార్టిసిపేట్ చేసిన ప్రతిఒక్కరికి కార్యక్రమానికి విచ్చేసిన అతిధుల చే బహుమతి ప్రదానం చేయటం జరిగింది ఈ కార్యక్రమానికి వివిధ విభాగాధిపతులు , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## చిల్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**పద్మనాభం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం విద్యార్థులుకు చేస్తున్న అన్యాయలను వివరిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం భీమిలి నియోజకవర్గం కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను పిలుపు మేరకు జీవీఎంసీ 2వ వార్డు రాయపాలెం లో వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కర్ రెడ్డి,సీరపు శ్రీరాములు ,తోనంగి ఏళ్లజి, ఎరుసు అప్పారావు,ఆధ్వర్యంలో సంతకాల సేకరణ మొదలుపెట్టారు .ఇంటి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం విద్యార్థులు కు చేస్తున్న అన్యాయలను వివరిస్తూ సంతకాల సేకరణ చేయించారు. ఈ కార్యక్రమంలో అక్కరమాని మంగరాజు జీరు వెంకటరెడ్డి, బింగి హరి కిరణ్ రెడ్డి,చెట్ల ఎల్లయ్య రెడ్డి, పీతల వెంకట అప్పారావు,సీరపు నర్సింగ రావు,సరగడ శివాంజనేయ రెడ్డి,నీలాపు సురేష్,చెట్ల కొత్తయ్య రెడ్డి,సరగడ నాగి రెడ్డి,చిల్ల సూరిబాబు, పూతి అప్పల రెడ్డి, సరగడ నరసింహారెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఫుడ్ ఫెస్టివల్




**పద్మనాభం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** పద్మనాభం కస్తుర్బాగాంధీ బాలిక విద్యాలయ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం విద్యాంశాలతో పాటుగా విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ప్రోత్సహించడానికి నైపుణ్య విద్య అనే కోర్సును కేజీబీవీ పద్మనాభం గత సంవత్సరం ప్రారంభించబడి అది కొనసాగుతుంది. ఇందులో భాగంగా పిల్లలకి జామ్ తయారీ విధానం కేక్ తయారీ విధానం మరియు ప్రాసెస్ చేయబడిన వివిధ రకాల ఆహార పదార్థాల తయారీ గురించి పిల్లలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగా శనివారం కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేయబడిన ఫుడ్ ఫెస్టివల్లో ఎండీఎం ఇన్చార్ పొట్నూరు మురళీమోహన్, ఎం ఈఓ బాబూలాల్డి, సిఇవి సెక్రెటరీ శ్రీకృష్ణ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని పాఠశాల ప్రిన్సిపల్ కే గ్రేస్ లిల్లీ తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొట్నూరు మురళీమోహన్ పిల్లలు ఏర్పాటు చేసిన హెల్తీ వెజిటబుల్ తో తయారు చేసిన స్నాక్స్ మరియు హెల్దీ పానీయాలు, చిరుధాన్యాలతో తయారుచేసిన తినుబండారాలతో ప్రదర్శింపబడిన స్టాల్స్ ను చూసి వాటి రుచి చూసి పిల్లలను ఆహార పదార్థాల యొక్క ఆవశ్యకతను గురించి అడిగి తెలుసుకు న్నారు తదుపరి ఈ ప్రదర్శనకు విచ్చేసిన తల్లిదండ్రుల సమావేశంలో వారిని ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అవలంబించడం వలన ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించవచ్చని తెలియజేశారు ముఖ్యంగా మనమందరం ఐదు పదార్థాలు అయినా ఉప్పు పంచదార నూనె ఎర్ర మాంసం, పాలిష్డ్ రైస్ లను తీసుకోకుండా ఉంటే మన జీవితం ఆరోగ్యకరమైన ఆయు ప్రమాణం పెరుగుతుందని సలహా ఇచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి అలవాట్లను నేర్పించాలని తెలియజేశారు. తదుపరి ఎంఈఓ బాబూలాల్ మరియు కృష్ణ కుమార్ పిల్లలతో ఇటువంటి అవగాహన కల్పించడం ద్వారా పేరెంట్స్ కు మరియు సమాజం అంతటికీ సందేశం చేరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తెలియజేశారు.

## సీతయ్యపేట జడ్పీ హై లో ల్యాబ్ ను ప్రారంభించిన విద్యాశాఖాధికారి పలివెల గీత

**బుచ్చయ్యపేట, నవంబర్ 29, మేజర్ న్యూస్:** మండలంలో సీతయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పీఎం శ్రీ కార్యక్రమము లో భాగంగా పి.ఎ.యల్ ల్యాబ్ ను మండల విద్యాశాఖాధికారి పలివెల గీత శనివారం ప్రారంభించారు. దీని ద్వారా విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను మెరుగు పిలుచుకుంటారు. ఈ ల్యాబ్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంతరం పాఠశాల మైదానంలో ఎం.ఈ.ఓ–2 బుద్ద కాశీ విశ్వేశ్వర రావు బ్యాటింగ్ చేస్తూ ఎం.ఈ.ఓ–1 పలివెల గీత బౌలింగ్ చేస్తూ మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ప్రారంభించారు. అలాగే మధ్యాహ్నం మహిళా ఉపాధ్యాయులకు త్రో బాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్.ఎం సురేష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆసక్తికరంగా ఉపాధ్యాయ క్రీడల ఎంపికలు



**కోటబొమ్మాళి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల స్థాయి ఉపాధ్యాయ క్రీడల ఎంపిక పోటీలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆసక్తికరంగా శనివారం జరిగాయి. పురుషులకు క్రికెట్ జట్టు ఎంపిక కార్యక్రమం ఎంపీడీవో కే ఫణీంద్ర కుమార్ ప్రారంభించారు. కెప్టెన్ గా ఎంఈఓ 2 డి.గోవిందరావు, వైస్ కెప్టెన్ గా హరిశ్చంద్ర పురం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం నూక లక్ష్మణరావు, జట్టు సభ్యులుగా కే. దుర్గాప్రసాద్, జి. శ్రీనివాసరావు, జి. అమాస, ఎం. బుచ్చిరాజు, కే. రవి కాంత్ రెడ్డి, బి. ఆదినారాయణ, లీలా మోహన్, డిల్లేశ్వరరావు, రాజేష్, హేమ సుందర్, రామారావు, మురళీధర్, ఎం వి ఎస్ ఎన్ మూర్తి, శ్రీనివాసరావు, విజయ్ కుమార్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆరంగి అప్పన్న, ఎమ్.ఎస్.ఓ. సిహెచ్ వాసుదేవరావు, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ ఎంపికలు జరగాల్సి ఉండగా ఎవరు హాజరు కాకపోవడంతో ఆదివారం నాటికి వాయిదా వేశారు ఈ ఎంపికలు జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతాయని ఎంఈఓ తెలిపారు.

## ఉపాధ్యాయ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంఈఓ లు...



**నరసన్నపేట, నవంబర్ 29 , మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను జూనియర్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించారు. ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళ ఉపాధ్యాయులకు త్రో బాల్, పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతా రావు, పేడాడ దాలినాయుడు ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. మానసిక ఒత్తిడిని దూరం చేసే క్రీడలు ఉపాధ్యాయులకు కూడా నిర్వహించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే బగ్గు..



**సారవకోట, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ప్రపంచానికి ఆహారాన్ని అందించే రైతును రాజును చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం నాడు సారవకోట మండలం,గొర్రిబంద పంచాయతీ, బురజవాడ గ్రామంలో నిర్వహించిన "రైతన్న... మీకోసం" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయం, మెలకువలు నేర్చుకోవాలని, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు ,ఎంపీపీ, తహశీల్దార్ ఎంపీడీవో ,ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పలాస మండల క్రీడా పోటీ ఎంపికలు



**పలాస, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** పలాస మండల స్థాయి క్రీడా ఎంపికలు జరిగాయి. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం రెండవ రోజు జరిగిన మండల స్థాయి క్రీడా పోటీల్లో ముఖ్య అతిథిగా పలాస మండల విద్యాశాఖ అధికారి 2 బి.సత్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రవికుమార్ అధ్యక్షత వహించారు. శనివారం జరిగిన బాలికల కబడ్డీ పోటీల్లో సీనియర్ విభాగం రంగోయి,ఎం జె పి పలాస,జూనియర్ విభాగంలో బొడ్డపాడు, ఎం జె పి పలాస,బాలురు విభాగంలో వాలీబాల్ లో ఎస్ఎఫ్ఎస్ కాశీబుగ్గ, జిహెచ్ఎస్ పలాస,జూనియర్ విభాగంలో జిహెచ్ఎస్ పలాస,శ్రీ గురుకుల కాశీబుగ్గ గెలిచి డిసెంబర్లో జరిగే గ్రిగ్స్ పోటీలకు ఎంపికైయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి.తవిటయ్య తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా సిహెచ్ పద్మలోచన,ఎస్ చంద్రశేఖర్,సిహెచ్ రామ్ జీ,బి.శంకర్రావు, ఆర్.శ్రీనివాస రావు, వై.కె. హరినాథ్, టి.గణేష్, బి.రవికాంత్, టి.గీత, రాజేశ్వరి,బి.తిరుమల రావు వ్యవహరించారు.

## నరసింహ స్వామిని దర్శించుకొన్న ఎన్జీవో నేతలు



**కొత్తూరు, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా యన్ జి ఓ స్ సంఘ నాయకులు కొత్తూరు సమీపంలో గల స్వయంభూ లక్ష్మీనరసింహ స్వామి ని దర్శించు కొనిప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు బాలకృష్ణ శర్మ ఆలయ సాంప్రదాయం తో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజ లు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం, తదితర నాయకులను ఆలయ కమిటీ నేత గోగుల ప్రసాద నాయుడు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా సన్మానించారు.

## కొత్తూరు ఏపీ ఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు గా అల్లు..ఇప్పిలి





**కొత్తూరు, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** కొత్తూరు ఏపీ యన్ జి ఓ పూర్వపు తాలూకా యూనిట్ అధ్యక్షులు గా అల్లు తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి గా ఇప్పిలి జానకి రామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం,కార్యదర్శి చల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యన్ జి ఓ ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు అధికారులుగా కె జయరావు, ఐసిడియస్ రాధాకృష్ణ వ్యవహారించారు. కొత్తూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు గా అల్లు తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి గా ఇప్పిలి జానకిరామయ్య,కోశాధికారిగా లోకేష్, అసోసెట్ ప్రసిడెంట్ గా యం మహేంద్ర కుమార్, వైస్ ప్రసిడెంట్ లు గా నవీన్ ,జగన్నాధం, చంటిబాబు, సంయుక్త కార్యదర్సులు గా కృష్ణారావు , నరేష్ , రవికిశోర్ ,మహిళా జాయింట్ సెక్రటరీ గా రమ్య , ఇ సి మెంబర్లుగా రాజగోపాల రావు ,సోమేశ్వరరావు , చామంతి లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడేటప్పుడు, తమ బాధ్యతలను కూడ మరచి పోకూడదని, విధులు సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఉద్యోగులు ఎప్పుడు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సేవలు సక్రమంగా అందించాలని అన్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, హక్కుల కోసం పోరాడేటప్పుడు కొత్తూరు యూనిట్ సంఘటితంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు రాజకుమార్, ఎ యస్ ఓ బాలరాజు, డెప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ,రెవిన్యూ జిల్లా జాయింట్ సెక్రటరీ గిరీష్ కుమార్ పట్నాయిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సేవలు మరింత సులభతరం

### వాట్సాప్ గవర్నన్స్ కు ఎమ్మెల్యే గౌతు శిరీష శ్రీకారం



**పలాస, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం మరింత సులభతరం చేసేందుకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతివారం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ కు హాజరుకాలేని వారికి తీయని వార్త అందించారు. అందుకు గాను వాట్సాప్ గవర్నన్స్ అనే యాప్ ను తీసుకువచ్చారు. ఏ సమస్య ఉన్నా వాట్సాప్ లో సమాచారం అందిస్తే పరిష్కారం చూపనున్నారు. గౌతు శిరీష ఎమ్మెల్యే పలాస పేరిట ఉన్న 97524 85999 నంబర్ కు సమస్యలు పంపించవచ్చని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేశారు. ప్రజలు అర్జీలు ఇచ్చేందుకు కార్యాలయానికి రాలేని పరిస్థితులున్న నేపథ్యంలో వారికి ఈ వాట్సాప్ గవర్నన్స్ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## పోలీసు సిబ్బందికి యాంటీ-గ్లేర్ కళ్లద్దాలు పంపిణీ



**శ్రీకాకుళం, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** పోలీసు సిబ్బంది కంటి ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖ చేపట్టిన సంక్షేమ చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కంప్యూటర్ కానిస్టేబుళ్లు, ఐటీ కోర్ సిబ్బంది, డీసీఆర్బీ సిబ్బంది మరియు పోలీసు కార్యాలయ సిబ్బందికి సుమారు 100 పైగా యాంటీ-గ్లేర్ అద్దాలను జిల్లా ఎస్పీ అందజేశారు. విధి నిర్వహణలో కంప్యూటర్లు, సీసీటీవీ మానిటర్లు, టెక్నికల్ పరికరాలు, డేటా ఎంట్రీ పనులు, కార్యాలయ ఉత్తరప్రత్యుత్తరాలు,మరియు స్క్రీన్‌లను ఎక్కువసేపు ఉపయోగించే సిబ్బందిలో కంటి ఒత్తిడి, నీరసం,తలనొప్పి, దృష్టి మందగింపు వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఈ నేపథ్యంలో పై సమస్యలు తగ్గించడంలో సహాయపడే యాంటీ%-%గ్లేర్ అద్దాలు సిబ్బంది కళ్లను రక్షించడంతో పాటు, దృష్టి స్పష్టతను మెరుగుపరచి, సుదీర్ఘంగా పనిచేసే సామర్థ్యాన్ని పెంచుతాయని తెలిపారు. పోలీసు సంక్షేమమే అత్యంత ప్రాధాన్యతనిచ్చే అంశమని, సిబ్బంది శారీరక%-%మానసిక ఆరోగ్యం మెరుగుపడితే పోలీసు సేవల నాణ్యత గణనీయంగా పెరుగుతుందని ఎస్పీ చెప్పారు. స్టేషన్ మరియు కార్యాలయ పనితీరు సజావుగా కొనసాగేందుకు, సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియగా ఉంటాయన్నారు. భవిష్యత్తులో కూడా సిబ్బంది అవసరాలను గుర్తించి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి. రమణ, సి.హెచ్.ఏవో గోపినాథ్, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ..



**నరసన్నపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థుల భోజన సమయంలో ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థుల ప్రగతికి ఉత్తమ బోధన అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రతలో అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు.